ninadam.in
# నినాదం
తెలుగు దినపత్రిక
శనివారం, ఆగష్టు 16, 2025
సంపుటి - 21 | సంచిక 332 | పేజీలు -12 + 8 | వెల - 7
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## సంక్షేమానికి కేరాఫ్
# కాంగ్రెస్ పాలన



**ఆలోచనలో స్పష్టత... అమలులో పారదర్శకత**

- అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం
- 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
- తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సిఎం రేవంత్

2

## పారదర్శకతతోనే అభివృద్ధి

- హైదరాబాద్ అభివృద్ధిలో ఎందరిదో పాత్ర
- పెట్టుబడుల కోసం తిరుగుతూ.. సొంతవారిని వదులుకుంటామా?
- క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సిఎం





## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

- మరో వందమందికి తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు



**శ్రీనగర్, (నినాదం):** జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో ››వివరాలు 6లో

## సమగ్ర అభివృద్ధికి ... ప్రజా ప్రభుత్వం...
# కట్టుబడి వుంది

- ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది
- ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం
- ఆరోగ్య శ్రీ కాంగ్రెస్ బ్రాండ్ స్కీం మసక బారిన పథకానికి పూర్వవైభవం తెచ్చాం
- దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి



**కరీంనగర్, ఆగస్టు 15(నినాదం):** గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర ఐటి.భారీ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 79 స్వతంత్ర దినోత్సవ వేడుకల లో జాతీయ పతకాన్ని ఆవిష్కరణ చెసి మాట్లాడుతూ, అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శతృవులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచిన మనం.. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో దేశ అంతర్గత శతృవులైన పేదరికం, అసమానతలు, అస్పృశ్యత, అంటరాని తనంపై పోరాటానికి నాంది పలికాం.



వివరాలు 9లో..

## రెండేళ్ల పాలనలో
# అప్పులు..పన్నులు
### రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు



**సిద్దిపేట,(నినాదం):** మాజీ సిఎం కెసిఆర్ ప్రజలపై పన్నుల భారం దించితే.. సిఎం రేవంత్ రెడ్డి పెంచుతున్నారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. రెండేళ్ల రేవంత్ పాలనలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం మోపారని అన్నారు. ››వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్‌తో
# పాక్‌ను దెబ్బతీసాం

6లో..



- రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం
- మిషన్ సుదర్శన్ చక్రను ప్రకటన
- యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి... ప్రసంగించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, (నినాదం):** రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న

## శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

- ఉద్యమ నిర్మాణం ఆషామాషీ వ్యవహారం కాదు
- ప్రజా యోధుడు పుస్తకావిష్కరణలో కెటిఆర్



2

**హైదరాబాద్, (నినాదం):** శూన్యం నుంచి సునామీని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెం ట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు.

## పంద్రాగస్ట్ రోజునా అవే అబద్దాలు



5

- ప్రజలను మభ్యపెట్టడం బాబుకు తెలిసిన విద్య
- వైఎస్సార్‌సిపై అనవసర విమర్శలు
- సూపర్ సిక్స్..సూపర్ హిట్ అంటూ పొగడ్తలు
- చంద్రబాబు తీరుపై మండిపడ్డ అంబటిరాంబాబు

## రాహుల్‌కు కనీస
# అవగాహన లేదు

- ఓట్ల చోరీ జరిగితే బిజెపి సీట్లు ఎందుకు తగ్గుతాయి
- ఇండియా కూటమి సీట్లు ఎలా పెరిగాయి
- తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు



2


# రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం

- గత ప్రభుత్వం ఎపి బ్రాండ్‌ను నాశనం చేసింది
- పదిలక్షల కోట్ల అప్పులతో ఎపిని దివాళా తీయించింది
- రూ.10 వేల కోట్లతో తల్లికి వందనం' తీసుకొచ్చాం.
- 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- గిరిజన గూడాలకు వేయికోట్లతో రోడ్ల అభివృద్ధి
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సిఎం చంద్రబాబు

*2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్ర ప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలు తనకు అవకాశం కల్పించారని చంద్రబాబు తెలిపారు. అనుభవం, ప్రజల సహకారంతో కష్టపడి దేశంలో టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపామన్నారు. 019లో వచ్చిన ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు-రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. 2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చరిత్రాత్మక తీర్పునిచ్చారు. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు.*



5

# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

**హైదరాబాద్, (నినాదం):** :సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వకీరంచారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్య్ర కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్య్ర పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్య్ర సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ–పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండించే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు– రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టు–బడి సాయం అందించాం. పండిరచిన పంటను కొనుగోలు చేస్తూ మేం ఉన్నామన్న భరోసా ఇస్తున్నాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు– చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల మాకున్న చిత్తశుద్ధి. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం. అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు– వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీ–డీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను శాసన సభలో ఆమోదించుకున్నాం. 50 రోజుల పాటు– సమగ్ర కులగణనను యజ్ఞంలా చేపట్టాం. దీని ఆధారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించాం. రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన ఈ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని కేంద్రానికి పంపాం. మనం పంపిన బిల్లులపై సత్వరం నిర్ణయం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మరోసారి డిమాండ్ చేస్తున్నాం. ప్రతి ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించాం. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం. మహిళా ఉన్నతి–తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీ–శ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మీ పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు– ఆదా అయ్యింది. ఇటీ–వలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు– సమకూర్చింది. యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. ఆ కుట్రను మేం ఛేదించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు.

# పారదర్శకతతోనే అభివృద్ధి

హైదరాబాద్: ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు– ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశ వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని అన్నారు. నేను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తాను. ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన నాకు లేదు. గత ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చింది. మేం పాత రుణాలను తక్కువ వడ్డీ రేట్లకు రీషెడ్యూల్ చేయించాం. మెట్రో రైలు విస్తరణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. మహారాష్ట్రలో 40 విమానాశ్రయాలుంటే.. మనకు ఒక్కటే ఉంది. గత ప్రభుత్వం కొత్త విమానాశ్రయాల గురించి పట్టించుకోలేదు. మేం కేంద్రాన్ని ఎన్నోసార్లు సంప్రదించి రెండు విమానాశ్రయాలు సాధించాం. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు.

విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము.. ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టు–బడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది అని సీఎం హామీ ఇచ్చారు. ప్రతీ వ్యక్తిని సంతోష పెట్టకపోవచ్చు. నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న వాణ్ణి, ఉన్నంతలో సర్దుకుపోయే తత్వం నాది. నేను ఓపెన్ మైండ్‌తో ఉన్నా. నాకు 10 ఆప్షన్స్.. మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా దాని వెనక ఎవరో ఒకరు బెనిఫిట్ అవుతారు. ఫోర్త్ సిటీ– అంటే.. కొందరు ఫోర్ బ్రదర్స్ అంటున్నారు. మీరే కదా నా ఫోర్ బ్రదర్స్. మెట్రో విస్తరణ చేయకపోవడం వల్ల పదేళ్లు వెనక పడ్డం. ఢిల్లీ పోతున్నారు అని లెక్కలు వేస్తున్నారు. అనుమతులు ఇచ్చే వారు ఢిల్లీలోనే కదా ఉన్నది. సీఎంకి ఢిల్లీలో బంగ్లా ఎందుకు ఇచ్చారు. ఫార్మ్ హౌస్ లాగ వాడటానికి ఇవ్వలేదు' అని అన్నారు. కాళేశ్వరం కోసం 11.50కి వడ్డీకి అప్పులు తెచ్చారు. మనం తెస్తమా..?. కాళేశ్వరంపై తెచ్చిన అప్పులో 29 వేల కోట్ల అప్పు కట్టిన ఇప్పటి వరకు. డెట్ రిస్ట్రాక్షన్ ఇవ్వండి అని అడిగా. ప్రధాని మోదీతో మాట్లాడి 7.5 ఇంట్రెస్ట్ కి తగ్గించా. అది నా కమిట్‌మెంట్. జపాన్లో ఏ కంపెనీతో మాట్లాడినా పోర్ట్ కనెక్టివిటీ– అడుగుతున్నారు. 45 కిమీ మేర రింగ్ రోడ్డు ఉంది, 11 రేడియల్ రోడ్డులు ప్లాన్ చేస్తున్నాం. హైడ్రా ఎందుకు తెచ్చాం. చెరువులు మనమే మూసేస్తిమి. నీళ్ళు ఇంట్లకు రాకుంటే ఎటు– పోతాయి. యుద్ధం వచ్చినప్పుడు సైనికులే కాదు.. అక్కడక్కడ సామాన్యులు కూడా చనిపోతారు' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## రాహుల్‌కు కనీస అవగాహన లేదు

**హైదరాబాద్, (నినాదం):**ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు– వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు– మాత్రమే ఎందుకు వస్తాయన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు– గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యూనిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు. గుజరాతీలు, మార్వాడీలు సంపద దోచుకునేందుకు రాలేదన్నారు. వారు వ్యాపారాలు చేసుకుని రాష్ట్ర సంపదను పెంచేందుకు వస్తున్నారని వివరించారు. దమ్ముంటే నగరంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల గురించి మాట్లాడాలంటూ రాజకీయ పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. వాళ్ళ వల్లే బాంబు పేలుళ్లు జరుగు తున్నాయని ఆరోపించారు. మైనారిటీ–లు.. అన్ని వృత్తులలోని బీసీల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీలు ఎవరి ఉత్పత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక కుట్ర అని ఆయన అన్నారు. హిందూ సమాజం జాగృతం అవుతుందని.. ఆ క్రమంలో రోహింగ్యాలు గో బ్యాక్ అని తాము అంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

## శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు.2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. పదవి రాకపోతే తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుంటారు, పదవి రాగానే ఆ జెండాను పక్కన పెడతారన్న అపనమ్మకం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్, టీ–డీపీ, బీజేపీలను తట్టుకొని పార్టీ పెట్టి, రాజకీయ లక్ష్యాలను సాధించాలంటే ఎంత కష్టమో, గమ్యం తెలియని ప్రయాణం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. 2001 నుంచి 2014 వరకు ఆయన పడ్డ కష్టం ముందు ఇప్పుడు మనం ఎదుర్కొంటు–న్న కష్టం ఏమాత్రం కాదు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు. మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తున్న తాను తిరిగి తెలంగాణ గడ్డ మీదనే కాలు పెడతానని చెప్పాలంటే దానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. 'నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండి' అని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారు అని కేటీ–ఆర్ గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీ–లతో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ– అమలు చేయని నేటి రాజకీయ నాయకుల మధ్య అలాంటి మాటను ఊహించలేం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చెప్పే గుండె ధైర్యం కేసీఆర్‌కు మాత్రమే ఉంది. తెలంగాణ వచ్చాక ఒక అకుంఠిత దీక్షతో రాష్ట్రాన్ని పునర్నిర్మించారు. పల్లెల్లో ఏమేమి ఉండాలో ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు భారతదేశంలో కేసీఆర్ అని గుర్తు చేశారు.



## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు

**సారంగాపూర్ :**జగిత్యాల జిల్లా సారంగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఊరేగింపుగా ర్యాలీ చేసి పాఠశాలలో మార్చ్ నిర్వహించారు. (మండల విద్యాధికారి) ప్రధానోపాధ్యాయులు కిషోర్ సార్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ప్రసంగిస్తూ సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, సతీష్, విఠలేష్, శ్రీనివాస్, గోపి ముందుండి అన్ని కార్యక్రమాలు నడిపిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.ఇటీవల పీహెచ్.డి పూర్తి చేసి డాక్టరేట్ పొందిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ గారిని అభినందించి ఆంగ్ల ఉపాధ్యాయులు జంగం సత్య, తెలుగు ఉపాధ్యాయులు తుడుం మోహన్ త్వరలో డాక్టరేట్ పొందబోతున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలతో, సాంస్కృతిక నృత్యాలతో అందర్నీ అలరించారు. ఈ వేడుకల్లో

## జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు అవార్డుల పంట

### ఉత్తమ కమిషనర్ గా ఎన్ వసంత



**జవహర్ నగర్ ఆగస్టు 15 (నినాదం ):** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు అవార్డుల పంట దక్కింది. శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ ఎన్. వసంతకు ఉత్తమ మున్సిపల్ కమిషనర్ అవార్డును అందుకున్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం శానిటేషన్ విభాగం కామాటిక విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్ కు, స్వీపర్ గా విధులు నిర్వహిస్తున్న రేణుకకు ఉత్తమ ఉద్యోగి అవార్డులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఈ అవార్డులు మాకు మరింత బాధ్యతను పెంచాయని ప్రజాసేవలో ఎప్పుడు మమేకమై ఉంటామని తెలిపారు సేవ చేయాలనే సంకల్పంతోనే విధులు నిర్వహిస్తున్నామని ప్రభుత్వ ఉద్యోగులుగా అవి మా బాధ్యత అని తెలిపారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు ఈ విధమైన అరుదైన గౌరవం దక్కడం ఆనందదాయకమైన తెలిపారు. కార్పొరేషన్ లోని ప్రజలకు మరింత సేవలు చేసే అదృష్టం దక్కిందని ఈ అవార్డులు మరింత బాధ్యతను పెంచాయని తెలిపారు.



## రెండేళ్ల పాలనలో అప్పులు..పన్నులు

సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో హరీశ్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజల పై పన్నుల భారం పై హరీష్ రావు మండిపడ్డారు. ప్రజలపై పన్నులు వేయడం లేదని శాసనసభలో చెబుతున్నారని, అసలే ఆర్థిక మాంద్యం.. వరసగా రెండో నెల డిప్లేషన్ లో ఉందని తెలియజేశారు. తెలంగాణలో వరసగా ఇది రెండో సారి అని విమర్శించారు. పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని, రోజుకో పన్ను వేస్తూ ప్రజలకు షాక్ ఇస్తుందని మండిపడ్డారు. రెండు నెలల నుంచి ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ లో రెండు వేల కోట్ల భారం పడిరదని, గతంలో 100 సర్వీస్ టాక్స్ ను 200 లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెహికిల్ సర్వీస్ టాక్స్ 400 నుంచి వన్ పర్సంటేజ్ కు పెంచారని, రోడ్ టాక్స్, మోటార్ సైకిల్ టాక్స్‌ను నాలుగైదు వేలకు పెంచారని అన్నారు. రెండు నెలల నుంచి పెనాల్టీల రూపంలో రెండు వేల కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు. గతంలో 7100 కోట్లు– టాక్స్ వసూలు అయితే.. ఈ ఏడాది 6900 కోట్లు– మాత్రమే వచ్చిందని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, బడ్జెట్ 8000 కోట్లు– అంచనా వేశారని, ఇదేలా సాధ్యం అని హరీశ్ రావు ప్రశ్నించారు. అసెంబ్లీ లో సుద్దపూస మాటలు మాట్లాడారని, వాస్తవంలో అన్ని పన్నుల పెంపు విధించారని చురకలంటించారు. పదేళ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ట్రాన్స్పోర్ట్ లో టాక్స్ లు రద్దు చేశామని, పేదలకు సాయం చేశామని గుర్తు చేశారు. పేదలపై ఈ పన్నుల భారాన్ని ఈ ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తాము పన్నులు తొలగిస్తే.. తమరు పన్నులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా మార్పు అని నిలదీశారు. ఆర్ అండ్ బి, పిఆర్ లో అన్యూటి మోడల్ లో రోడ్లు వేయాలని కుట్రలు చేస్తున్నారని, ప్రజలపై దొడ్డి దారిన భారం వేసి ఆ అప్పులు కడుతున్నాని, దీన్ని ఉపసంహరించుకోవాలని హరీశ్ రావు హెచ్చరించారు. పండగలు వస్తే పాపం.. పండగకు ముందు వారం, పండగ తరువాత వారం ఆర్టీసీ ఛార్జీలు డబుల్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పంచడం బందు చేసి, పెంచడం షూరు చేసిందని, మద్యం ధరలు రెండు సార్లు పెంచారని చెప్పారు. ప్రతి గ్రామానికి మద్యం షాపులు తెరుస్తున్నారని, భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు కూడా రేపో మాపో పెంచుతారని జోస్యం చెప్పారు. పేద ప్రజల రక్తమాంసాలు పీలుస్తారా అని ఢల్లీకి డబ్బుల సంచులు మోయడం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. తమ ఆర్ఆర్ టాక్స్ వల్ల రాష్ట్రంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ తగ్గిందని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.



## హర్ గర్ తిరంగా యాత్ర

**చేవెళ్ల ఆగస్టు 15( నినాదం):** స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేయడం వలన స్వాతంత్రం సిద్ధించిందని మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు అనంత్ రెడ్డి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యం లో హర్ గర్ తిరంగా యాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కేఎస్ రత్నం స్థానిక నాయకులతో కలిసి హర్గర్ తిరంగా యాత్రలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ, వారి ఆశయాల కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గీత ప్రాముఖ్యతను భవిష్యత్ తరాలకు వివరించాలి : వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** దేశానికే గర్వకారణమైన జనగణమన జాతీయ గీత ప్రాముఖ్యతను భవిష్యత్ తరాలకు వివరించడంతో పాటు నేటి తరంలో దేశభక్తిని పెంపొందించాలని వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కూకట్పల్లి, వివేకానంద నగర్, అల్విన్ కాలనీ, హైదర్ నగర్, మియాపూర్, చందానగర్, హఫీజ్ పెట్, మాదాపూర్, కొండాపూర్ డివిజన్ పరిధిలోని అనేక చోట్ల మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ స్థానిక డివిజన్ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా తీర్చిదిద్దిందని చెప్పుకొచ్చారు. గాంధీ, నెహ్రూల కలయిక ఈ దేశానికి ఎంతో మేలు చేసిందన్నారు. ఈ శుభదినాన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహనీయుడిని స్మరించుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను తీర్చినా అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయ్యిందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం) :**
79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మల్లాపూర్ మండలం కొత్త దాంరాజ్ పల్లి కేరళ హై స్కూల్ లో శుక్రవారం వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వాడవాడలా మువ్వన్నెల జెండాలను ఎగరవేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో గల త్రివర్ణ పతాకాన్నీ కేరళ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అనిల్ సింగ్ ఎగరవేశారు. పాఠశాలలో విద్యార్థులు పాటలు పాడుతూ నృత్య ప్రదర్శన అలరించారు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురారు సికె షీనా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోకల్ హెడ్ ఆఫీస్‌లో..

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 15 (నినాదం):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోఠి లోని తమ లోకల్ హెడ్ ఆఫీస్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఈ సందర్భంగా మన ఉమ్మడి వారసత్వం , విలువలను చాటిచెప్పే సృజనాత్మక, ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా దేశభక్తి, జాతీయ ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా వేడుకలు నిర్వహించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లోకల్ హెడ్ ఆఫీస్, కోఠి, హైదరాబాద్‌లో జరిగిన వేడుకల్లో హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్. రాధాకృష్ణన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఉన్న వారందరూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఎస్. రాధాకృష్ణన్ తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాన్ని భారతదేశం కొరత నుంచి స్వావలంబన వైపు సాగిన అద్భుత ప్రయాణాన్ని వివరిస్తూ ప్రారంభించారు. తాను చిన్నప్పుడు రేషన్ కోసం క్యూలో నిలబడటం, పీడీఎస్‌కు విదేశీ సాయం, గోధుమల దిగుమతిపై ఆధారపడటం వంటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు దేశం ఆహార ధాన్యాలను ఎగుమతి చేస్తూ, ఆర్థికంగా నిలదొక్కుకుందని ఆయన అన్నారు. దేశ నిర్మాణంలో పౌర సంస్థల కీలక పాత్రకు ప్రాధాన్యత వివరించారు. వాటిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అత్యంత ప్రభావవంతమైనదని పేర్కొన్నారు. పరిశ్రమ, సేవలు, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో ఎస్.బి.ఐ. భారతదేశ అభివృద్ధిలో మూలస్తంభంగా నిలిచిందని తెలిపారు. అతిపెద్ద వాణిజ్య బ్యాంకుగా, అత్యంత లాభదాయకమైన సంస్థగా, ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ బ్రాండ్లలో ఒకటిగా ఎస్.బి.ఐ. నిలిచిందని ఆయన సగర్వంగా చెప్పారు. తెలంగాణలో ఎస్.బి.ఐ.కి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ఈ ఏడాది ప్రతి జిల్లాలో మార్కెట్ వాటాను 1% పెంచాలనే ధైర్యమైన లక్ష్యాన్ని ఆయన ప్రకటించారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి సీజీఎం, జీఎం, బీజీఎం, ఏజీఎం, ఉద్యోగుల సంఘాలతో సహా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇది ఎస్.బి.ఐ. సమ్మిళిత బ్యాంకింగ్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుందని చెప్పారు. ఈశాన్య రాష్ట్రాల్లోని లాజిస్టికల్ సవాళ్లను, తెలంగాణలోని అవకాశాలను పోల్చి చూస్తూ రాధాకృష్ణన్ తన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. ఇక్కడ లభించే అవకాశాలను అందరూ గుర్తించి, బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు. పహల్గామ్ ఉగ్రదాడి సంఘటనను రాధాకృష్ణన్ గుర్తుచేసుకుంటూ, తోటి పౌరులకు - సహోద్యోగులు, కస్టమర్లతో సహా - రక్షణ, మద్దతు ఇవ్వాల్సిన కర్తవ్యాన్ని గుర్తు చేశారు. సెల్యూట్ తిరిగి ఇవ్వడం, కిందిస్థాయి ఉద్యోగులను గౌరవించడం వంటి రోజువారీ కార్యకలాపాల్లో గుర్తింపు, గౌరవం, దయ చూపడం ఎంత ముఖ్యమో ఆయన ప్రాధాన్యత వివరించారు. చివరగా, ఎస్.బి.ఐ.ని కేవలం అతిపెద్ద బ్యాంకుగా కాకుండా, కరుణ, నాయకత్వం, సామూహిక సంకల్పంతో తెలంగాణలో ఉత్తమ బ్యాంకుగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. తోటి పౌరులపై మనం చూపించే ప్రేమతో కస్టమర్లు, సహోద్యోగులకు సేవలు అందించాలని కోరారు.

ఈ వేడుకల్లో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు చురుగ్గా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఉద్యోగులు దేశభక్తి గీతాలు ఆలపించారు, సాంప్రదాయ నృత్యాలు చేశారు. క్రీడలు, నృత్యం, విద్య, ఇతర రంగాల్లో రాణించిన ఉద్యోగులు, వారి పిల్లలను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎస్.బి.ఐ. లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ శెన్‌బాగ దేవి, జనరల్ మేనేజర్ (ఎన్. డబ్ల్యు-1) రవికుమార్ వర్మ, జనరల్ మేనేజర్ (ఎన్.డబ్ల్యు-2) సతీష్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్లు, ఇతర సీనియర్ మేనేజ్‌మెంట్ అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబాలు హాజరయ్యారు.








## రాశీ రిఫ్రాక్టరీస్ లిమిటెడ్

RASI REFRACTORIES

రిజిస్టర్డ్ ఆఫీస్ & కార్పొరేట్ ఆఫీస్: ఇం.నెం. 15-145/9, కోదండరాం నగర్, శారదా టాకీస్ దగ్గర, సరూర్‌నగర్, హైదరాబాద్-500060, ఇ-మెయిల్: marketing@raasi.in, CIN: L26920TG1981PLC003339

30 జూన్, 2025తో ముగిసిన త్రైమాసికపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సారాంశము (రూ. లక్షలలో)

| క్ర.సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సరపు ముగింపు |
|---|---|---|---|---|---|
| | | 30-06-2025 | 31-03-2025 | 30-06-2024 | 31-03-2025 |
| | | ఆడిట్‌కానివి | ఆడిట్‌అయినవి | ఆడిట్‌కానివి | ఆడిట్‌అయినవి |
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము (నికరం) | 1,084.21 | 1,246.49 | 1,052.97 | 3,672.88 |
| 2 | ప్రస్తుత కాలమునకు నికర లాభము (మినహాయించబడిన /అసాధారణ ఐటమ్స్, పన్ను పూర్వము) | 27.60 | 220.95 | (51.19) | 3.94 |
| 3 | ప్రస్తుత కాలమునకు నికర లాభము పన్నుకు పూర్వము, (మినహాయించబడిన/అసాధారణ ఐటమ్స్ తరువాత) | 27.60 | 221.50 | (51.19) | 3.39 |
| 4 | ప్రస్తుత కాలమునకు నికర లాభము పన్ను తరువాత (మినహాయించబడిన/అసాధారణ ఐటమ్స్ తరువాత) | 27.60 | 227.02 | (51.19) | 8.91 |
| 5 | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (కలిగియున్నది ప్రస్తుత కాలమునకు పన్ను తరువాత మరియు ఇతర సమగ్ర ఆదాయం పన్ను తరువాత) | 27.60 | 227.02 | (51.19) | 8.91 |
| 6 | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం | 47.13 | 47.13 | 47.13 | 47.13 |
| 7 | ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (EPS) (బేసిక్ & డైల్యూటెడ్ ) | 0.59 | 4.82 | (1.09) | 0.19 |

గమనికలు:

సెబి (లిస్టింగ్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద 30 జూన్, 2025తో ముగిసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాలతో పైన తెలిపిన వివరణాత్మక నమూనా యొక్క సారాంశమును స్టాక్‌ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. 30 జూన్, 2025తో ముగిసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా (www.bseindia.com) వద్ద కూడా లభించును.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
రాశీ రిఫ్రాక్టరీస్ లిమిటెడ్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14.08.2025

వెంకన్న కొండ
మేనేజింగ్ డైరెక్టర్ (DIN 05119181)


# సొంత నిధులతో రహదారి మరమ్మతులు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**త్వరలో రూ.80 లక్షలతో పూర్తిస్థాయి మరమ్మతులు**

**రహదారి విస్తరణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు**






**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 15 (నినాదం):** పటాన్ చెరు మండల పరిధిలోని ఓ ఆర్ ఆర్ జంక్షన్ నుండి ఇంద్రేశం మీదుగా బేగంపేట వరకు గల రహదారిని 30 లక్షల రూపాయల సొంత నిధులతో మరమ్మతులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఇంద్రేశం పరిధిలో చేపడుతున్న రహదారి మరమ్మతు పనులను ఆర్అండ్‌బి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇంద్రేశం, బచ్చుగూడ, పోచారం, రామేశ్వరంబండ, పెద్దకంజర్ల, ఐనోలు, చిన్న కంజర్ల గ్రామాల పరిధిలో గృహనిర్మాణ రంగం శరవేగంగా అభివృద్ధి చెందడం మూలంగా పెద్ద ఎత్తున ట్రాఫిక్ పెరిగిందని తెలిపారు. నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారి గుండా ప్రయాణాలు సాగిస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రహదారి విస్తరణ కోసం 22 కోట్ల రూపాయలు మంజూరు కాగా సాంకేతిక కారణాల మూలంగా నిధులు రద్దు అయ్యాయని తెలిపారు. తిరిగి రహదారి విస్తరణ కోసం ప్రస్తుత ప్రభుత్వానికి పూర్తిస్థాయి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. తాత్కాలిక మరమ్మతుల కోసం రెండు నెలల క్రితం 20 లక్షల రూపాయల సొంత నిధులతో గుంతలు పూడ్చడంతో పాటు ప్యాచ్ వర్క్ చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాల మూలంగా రహదారి అస్తవ్యస్తంగా తయారైందని పేర్కొన్నారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవద్దన్న సంకల్పంతో తిరిగి 30 లక్షల రూపాయల సొంత నిధులతో ఇంద్రేశం నుండి ఐనోలు మీదుగా బేగంపేట వరకు రహదారి మరమ్మతుల పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

పూర్తి స్థాయి మరమ్మతుల కోసం ప్రభుత్వం 80 లక్షల రూపాయలు మంజూరు చేసిందని, త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. మరమ్మత్తులు పూర్తయ్యే వరకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఈ రవీందర్, ఏఈ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ అంతిరెడ్డి, బండి శంకర్, ట్రాఫిక్ ఎస్ఐ సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 5252వ జన్మాష్టమి సందర్భంగా..

# 5252 నైవేద్యాలు

**ఘనంగా నిర్వహించబోతున్న ఇస్కాన్ తెల్లాపూర్**

**హైదరాబాద్, (నినాదం):** ఇస్కాన్ సిడిఈసి తెల్లాపూర్ వారు శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలను ఆగస్టు 16న తెల్లాపూర్‌లోని విస్తారమైన ఫార్మ్‌హౌస్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. వేదికను బృందావనాన్ని తలపించేలా వివిధ లీలా స్థలులతో అలంకరిస్తారు. శ్రీకృష్ణుడి 5252వ అవతార దినోత్సవం సందర్భంగా 5252 నైవేద్యాలు సమర్పించబడతాయి. భక్తులు సాత్విక నైవేద్యాలు తయారు చేసి తీసుకువచ్చి సమర్పించవచ్చు. ప్రతిగా మహా ప్రసాదం అందజేయబడుతుంది. మధ్యాహ్నం 2 గంటలకు పిల్లల పోటీలు ( పాట, నృత్యం, కలరింగ్, ఫ్యాన్సీ డ్రెస్, శ్లోక పఠనంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం 5:30కు సాంస్కృతిక ప్రదర్శనలు, రాత్రి 8 గంటలకు కథా-కీర్తన, రాత్రి 9 గంటలకు మహాభిషేకం జరుగుతుంది. రాత్రి 10 గంటలకు ప్రత్యేక దర్శనం, రాత్రి 12 గంటలకు అందరికీ మహా ప్రసాదం అందజేయబడుతుంది. ప్రవేశం ఉచితం. వర్షం వల్ల అంతరాయం లేకుండా వాలెట్ పార్కింగ్, పలు టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు. నమోదు మరియు వివరాల కోసం 7093116108 నంబరుకు ఫోన్ చేయండి, iskconcdec@gmail.comకు మెయిల్ చేయగలరు.



# ఉత్తమ మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్ రెడ్డి

**హుజూర్‌నగర్, ఆగస్టు 15 (నినాదం):** హుజూర్‌నగర్ పురపాలక సంఘ అధికారికి ఉత్తమ మున్సిపల్ అధికారిగా హుజూర్ నగర్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి ఎన్నికై భారత స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఉత్తమ అధికారుల అవార్డుల వేడుకలో భాగంగా భారీ నీటిపారుదల శాఖ,సివిల్ సప్లై శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంశా పత్రాన్ని పొందారు మున్సిపాలిటీ ముఖ్య విధులను బాధ్యతగా నిర్వహించి హుజూర్ నగర్ మున్సిపాలిటీ ప్రజలకు శ్రీనివాస రెడ్డి అందించిన సేవలకు గాను ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఉత్తమ మున్సిపల్ అధికారిగా పురస్కారాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచుతున్నట్లు తెలిపారు. హుజూర్ నగర్ మున్సిపల్ ఉద్యోగులు కమీషనర్ శ్రీనివాస రెడ్డికి అభినందనలు తెలియజేశారు. మున్సిపల్ పరిధిలోని వివిధ పార్టీల నేతలు,జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.




# ఘనంగా టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 15 (నినాదం):** తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద టిటియుసి రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ నాయకులు కలిసి కేక్ కట్ చేసి శోభన్ రెడ్డి గారికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విదేశీ పర్యటనలో ఉన్న శోభన్ రెడ్డి గారు వర్చువల్ వీడియో కాల్ ద్వారా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ నాయకులు శోభన్ రెడ్డి గారికి నిండునూరేళ్లు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ, వారి నాయకత్వంలో భాగమై సేవలు అందించడం గర్వకారణమని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా ఆరోగ్య సేవలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, ప్రతి పేద కుటుంబానికి మెరుగైన వైద్య సదుపాయాలు అందించడానికి కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. శోభన్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, మరింత ఉన్నత స్థానాల్లోనూ ప్రజాసేవలో కొనసాగాలని కోరుకున్నారు. శోభన్ రెడ్డి తనకు అందిన ప్రేమ, ఆశీస్సులకు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.




# నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**పాలేరు రిజర్వాయర్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు15 (నినాదం):** పాలేరు రిజర్వాయర్‌లో నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు పాలేరు రిజర్వాయర్ ను శుక్రవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. రిజర్వాయర్ లో ఉన్న నీటి నిల్వ, ఇన్ ఫ్లో ఎంత, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత, వంటి వివరాలను నీటిపారుదల శాఖ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టులో నీటి నిల్వ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు ఎగువ నుంచి వస్తున్న వరద ఆధారంగా ఎప్పటికప్పుడు దిగువకు నీరు విడుదల చేయాలని భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ , పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఇరిగేషన్ ఎస్.ఈ. ఎం. వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలు మరువలేం

**వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరీధర్**

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 15 (నినాదం):** దేశం కోసం ప్రాణాలు నేర్పించిన మహనీయుల త్యాగాలు మరువలేమని జిల్లా ఎస్పీ రావులగిరి అన్నారు శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. బ్రిటీష్ పాలన నుండి మనకు స్వాతంత్ర్యం లభించి నేటితో 78 ఏళ్లు పూర్తి చేసుకుందని, ఈ సుదీర్ఘ ప్రయాణంలో దేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించిందని అన్నారు. ఈ శుభ సందర్భంలో మన స్వాతంత్ర్య సమరయోధుల గొప్ప త్యాగాలను మనం తప్పకుండా గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యత, నిబద్ధతతో పనిచేయాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని, ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మన స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అనే గొప్ప సిద్ధాంతానికి ప్రతీక అని, వివిధ భాషలు, జాతులు, మతాలు, సంస్కృతులు ఉన్నప్పటికీ భారతీయులందరం ఒకే తాటిపై నడుస్తున్నామని ఆయన గుర్తు చేశారు. భారతీయులుగా జన్మించినందుకు మనమందరం గర్వపడాలని, ప్రతి ఒక్కరూ తమ విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీసు అధికారులకు, సిబ్బందికి, పోలీసు కార్యాలయం సిబ్బందికి చదరంగం, క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏవో సునందన, వనపర్తి సిఐ కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, సిసిఎస్ సిఐ రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్ ఇతర పోలీసు ఉన్నతాధికారులు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



# స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికే ఆదర్శం





**చీఫ్ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి**


**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 15 (నినాదం):** మహాత్మా గాంధీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి ప్రాంగణంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబసభ్యులను శాలువాలతో సత్కరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాలపై ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్రం సాధించిన అనంతరం దేశ ఉజ్వల భవిష్యత్తు పునర్నిర్మాణానికి పంచవర్ష ప్రణాళికలు రూపొందించి దేశ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అనేక వినూత్న పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, తద్వారా భారతదేశం బలమైన దేశంగా అభివృద్ధి చెందిందని చెప్పారు. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, ఇదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందిని, ఇందుకు రూ.13 వేల కోట్ల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని గుర్తు చేశారు. ఈ ఏడాది జులై 14 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించామని, జిల్లాలో కొత్తగా 17,490 రేషన్ కార్డులను జారీ చేయడం జరిగిందని, ప్రస్తుతం ఉన్న కార్డులో కొత్తగా 29,858 మందిని చేర్చడం జరిగిందన్నారు. గత ఏడాది ఆగస్టు 15న రైతు రుణమాఫీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు రూ.20.616 కోట్లు రుణమాఫీ చేసిందని చెప్పారు. జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 60,545 మంది రైతులకు రూ.480 కోట్ల 91 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు 12 వేల పెట్టుబడి సాయం ప్రకటించామన్నారు. జిల్లాలో 7178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 4.99 కోట్ల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, సన్నరకం బియ్యానికి కింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, దీనికోసం రూ.16.691 కోట్ల సబ్సిడీ నిధులు విద్యుత్ సంస్థలకు చెల్లిస్తున్నామని చెప్పారు. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, పనులను శరవేగంగా నడుస్తున్నాయని, దీనికి రూ.22.500 కోట్లు వెచ్చిస్తున్నామని, ఒక ఏడాదిలోనే నాలుగు లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయబోతున్నామని చెప్పారు. రాష్ట్రంలోనే గ్రౌండింగ్ లో వనపర్తి జిల్లా పదవ స్థానంలో ఉండేటట్లు కృషి చేసిన అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. ఆరోగ్యశ్రీ పెంపుతో ప్రజలకు భరోసా కల్పించేందుకు రూ.5లక్షల నుండి రూ.10లక్షలకు పెంచామని, జిల్లాలో ఏప్రిల్ 2024 నుండి నేటి వరకు 14,484 మంది లబ్ధిదారులకు రూ.36 కోట్ల 59 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించామని, ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.67. 90 కోట్లు ఆదా అయిందని, ఇటీవలే రూ.2500 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం విజయాలలో మరో మైలురాయని చెప్పారు. వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 84,934 మందికి గాను రెండు లక్షల ముప్పై నాలుగు వేల 879 సిలిండర్లను పంపిణీ చేసి రూ.6.56 కోట్లు లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధికి పెద్దపీట వేస్తున్నామని, ఈ ప్రభుత్వంలో 20 నెలల్లో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన వివరించారు. జిల్లాలో మెరుగైన శాంతిభద్రతల కల్పనలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని మండలాల్లో సీసీటీవీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేసి నేరాలను నియంత్రించడం జరుగుతున్నదని, షీ టీం భరోసా కేంద్రాల ద్వారా మహిళా రక్షణకు భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. గత విద్యా సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు కిమ్యానాయక్, యాదయ్య, అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి, డిఎస్పీలు, జిల్లా అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీనివాస్ గౌడ్, ప్రమోదిని, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ



**వైరా, ఆగస్టు 15 (నినాదం):** వైరా నియోజకవర్గ కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయం నుంచి పెద్దయెత్తున తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించిన యూత్ యువజన కాంగ్రెస్ వైరా నియోజకవర్గ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, షేక్ జాన్ పాషా (గన్ను) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తనయుడు మాలోత్ విఘ్నేష్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాలోత్ రాందాస్ నాయక్ తనయుడు మాలోత్ విఘ్నేష్ నాయక్ మాట్లాడుతూ. భారత దేశ పౌరులందరికీ 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిలి హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పల్లపు కొండలు,తోటకూర వీరబాబు,మున్నా యాదవ్,కలిపాక సాయి, దొంతెబోయిన సన్నీ యాదవ్, రావూరి అజయ్ పల్ల పురాజు, కొల్లి రమేష్, ఓర్చు గోపి, హరీష్,దినేష్,యూసఫ్ ఖాన్, వెంకట సాయి, లక్కీ, స్టాలిన్, ఫణి, చిన్ని, రామకృష్ణ, దుర్గ, త్రివేష్, శ్రీను, ఉదయ్ పాల్గొన్నారు.

# వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అల్వాల్, ఆగస్టు 15 (నినాదం):** 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ శుక్రవారం 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు ప్రదేశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ"ఎందరో త్యాగధనులు, మహానుభావులు చేసిన పోరాట ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందన్నారు. ఈ కార్యక్రమాలలో అల్వాల్ మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, లయోలా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. బి. బాబు,కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరుశురాం రెడ్డి, జీకే హనుమంతరావు, జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, అమీనుద్దీన్, కరంచంద్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, చిందం శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, శివ గౌడ్, సాయి గౌడ్, శరణగిరి, మోసిన్, యాదగిరి గౌడ్, శోభ, వాసు, అరుణ్, లియో, లియోనార్డ్, తదితరులు, స్థానిక ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం








## జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు

**నారాయణ పాఠశాలలో..**

**నిజామాబాద్ ప్రతినిధి,ఆగస్టు 15 (నినాదం) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరం లోని సుభాష్ నగర్‌లోని నారాయణ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నారాయణ స్కూల్ ఏజీఎం సూర్యవంశీ శివాజీ జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య ప్రాముఖ్యత గురించి స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ చందన పిల్లలకు స్వాతంత్ర్య దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు.

**నిర్మల హృదయ పాఠశాలలో..**

**నిజామాబాద్ ప్రతినిధి,ఆగస్టు 15 (నినాదం) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నగరంలోని సుభాష్ నగర్ నిర్మల హృదయ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన జాతీయ జండాను గైనకాలజిస్టు డా.అరుణా, నిర్మల హృదయ పాఠశాల కరస్పాండెంట్ డా.యు.నిర్మలలు ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు డా.అరుణా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పరేడ్ గ్రౌండ్‌లో..**

**నిజామాబాద్ ప్రతినిధి,ఆగస్టు 15 (నినాదం) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేళ నిజామాబాద్ లో అద్భుత ఘట్టం ఆవిష్కృతం అయ్యింది. రాష్ట్రంలోనే తొలిసారిగా మానసిక దివ్యాంగులు స్వాతంత్ర్య దినోవ్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యక్రమంలో ప్రదర్శన ఇచ్చారు. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 75 మంది మానసిక వికలాంగులు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అద్భుతంగా నృత్యం చేసి ప్రతిభ కనబరిచారు. జై హొ.. జై హొ అంటూ సాగిన పాటపై మానసిక దివ్యాంగులు చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది. తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మానసిక దివ్యాంగుల ప్రదర్శన తిలకించారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీసు కమిషనర్ సాయి చైతన్యలు సైతం ప్రదర్శనను చూసి మానసిక వికలాంగులను అభినందించారు. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ చేతుల మీదుగా ప్రదర్శనకు గానూ సిద్ధయ్య జ్యోతిలు ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకున్నారు. వాస్తవానికి వారు అందరిలాంటి వారు కాదని, మానసిక వికలాంగులు సమాజంలో చిన్న చూపునకు వివక్షకు గురవుతున్న వారని అయినా స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో అనేక నైపుణ్యాలు పొందుతూ రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా స్నేహ సొసైటీ ద్వారా వారి నృత్య కళా నైపుణ్యం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించడం గొప్ప విషయమని అన్నారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఈ అవకాశం ఇప్పించి అరుదైన గౌరవం సొంతం చేసుకున్నారుని, కలెక్టర్ ప్రత్యేక చొరవతో మానసిక దివ్యాంగులు ప్రతిభను చూపించినందుకు స్నేహ సొసైటీ తరపున సిద్ధయ్య, జ్యోతిలు ఆనందం వ్యక్తం చేశారు.

**రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..**

**నిజామాబాద్ ప్రతినిధి,ఆగస్టు 15 (నినాదం) :**



79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహాసంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి కొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రభుత్వ వైద్య కళాశాలలో..**

**నిజామాబాద్ ప్రతినిధి,ఆగస్టు 15 (నినాదం) :**



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపల్ డా.ఎన్. కృష్ణ మోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో అదనపు డిఎంఇ డాక్టర్ శ్రీనివాస్, సూపరిండెంట్ వైస్ ప్రిన్సిపాల్ నాగమోహన్ రావు, వైద్యులు జలగం తిరుపతి రావు, కిషోర్ కుమార్, ఎడి మధుసూధన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ పెద్దోళ్ల నాగరాజు. గంగాధర్, గాయత్రి, జ్యోతి, సాయిబాబా, అకాష్, రంజిత్, ఫయాజ్, యుజి, పిజి విద్యార్థులు, ప్రభుత్వ వైద్య కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

**మంత్రి కార్యాలయంలో..**



**ఖమ్మం, ఆగస్టు 15(నినాదం):** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణలో డాక్టర్ తుమ్మల యుగేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలకొండ రాధా కిషోర్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

**జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..**



**ఖమ్మం, ఆగస్టు 15(నినాదం):** బిఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, రూరల్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, రఘునాథపాలెం మండల పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, లకావత్ గిరిబాబు, కార్పొరేటర్ లు పగడాల శ్రీవిద్య, శీలంశెట్టి రామా వీరభద్రం, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, దోకుపర్తి సుబ్బారావు, బిచ్చాల తిరుమలరావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, దరిపల్లి వీరబాబు, మందడపు శంకర్రావు, సయ్యద్ బురాన్, షేక్ నాగుల్ మీరా, రాజేష్ మహిళ నాయకురాలు కొల్లు పద్మ, భారతి, వుబ్బలపల్లి నిరోషా, యువజన నాయకులు బలుసు మురళీకృష్ణ, నాయకులు చిత్తారు సింహాద్రి, హెచ్ ప్రసాద్, శంషుద్దీన్, మహమ్మద్ రసూల్, సద్దాం షేక్, చీకటి రాంబాబు, నెమలికొండ కిషోర్, మోసిన్, షారుక్, షకీన, వలి, మాధవి, సుజాత మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

**కామేపల్లి మండలంలో..**




**ఖమ్మం, ఆగస్టు 15(నినాదం):** కామేపల్లి మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పలుచోట్ల జరిగిన వేడుకలలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు తమ ధన, మాన ప్రాణాలను లెక్క చేయకుండా స్వాతంత్ర్య పోరాటం లో అమరవీరుల య్యారని, వారందరి త్యాగ ఫలితం గా ఈ రోజు స్వేచ్ఛ అనుభవిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ పాటిబండ్ల ప్రసాద్ మేకల మల్లికార్జునరావు, భూక్య నాగేంద్రబాబు చల్ల మల్లయ్య, రాయల నాగ శంకర్ పందుల రామ్మూర్తి మోదుగు ఆనందరావు పాటిబండ్ల రమేష్, గుండ్ల ఏసోబు, ఆర్.ఎం.పి సాంబశివరావు, శీలం పుల్లయ్య, నాగండ్ల జగ్గయ్య, గుగులోత్ రవి, పలిమల రాజేష్,గుండ్ల కృష్ణ బత్తుల వీరభద్రం, నీరుడు ఏడుకొండలు, హై స్కూలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామాల్లో..**



**ఖమ్మం, ఆగస్టు 15(నినాదం):** ప్రతి గ్రామంలో జాతీయ జెండా రెపరెపలాడింది. శుక్రవారం 79 జాతీయ స్వతంత్ర వేడుకలు పురస్కరి ంచుకొని ఆయా ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండాను అధికారులు ఎగరవేశారు. ఈ సందర్భంగా రఘునాథపాలెం ఎంపీడీవో కార్యాల యం ఆవరణలో జాతీయ జెండాను ఎంపీడీవో అశోక్ ఆవిష్కరించారు.

**మున్నూరు కాపు సంఘ కార్యాలయంలో..**



**ఖమ్మం, ఆగస్టు 15(నినాదం):** మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ లో కాపు సోదరులు పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ట్రస్ట్ బోర్డు చైర్మన్ మేకల బిక్షమయ్య, ట్రస్ట్ బోర్డు కార్యదర్శి కనిశెట్టి నరసయ్య, మున్నూరు కాపు రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, మూలగుండ్ల శ్రీహరి, కేదాసు నరసయ్య 50వ డివిజన్ అధ్యక్షులు చీర్ల కోటేశ్వరరావు, కార్యదర్శి గొట్టం శ్రీనివాస్ రావు,గుండపునేని నరసింహారావు, ఎర్రబోలు బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ కార్యాలయంలో..**



**ఖమ్మం, ఆగస్టు 15(నినాదం):** ఖమ్మం నగరం: ఖమ్మం జిల్లా టిడిపి కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, వేడుకల్లో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, జెండాను ఆవిష్కరి ంచారు. స్వాతంత్ర్య సమర యోధులకు నివాళులు అర్పించారు, అనంతరం కార్యాలయంలో ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు, అనంతరం జిల్లా నేతలు వనమా వాసు గారు,కేతినేని హరీష్, కొండబాల కర్ణాకర్, మందడపు సుధాకర్ , మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీని ముందుకు తీసుకువెళ్ళాలని, ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు ఆంధ్రాలో భేషుగ్గా పాలిస్తున్నారని, తెలంగాణలో కూడా తెలుగుదేశంపార్టీ బలోపేతం చేసే దిశగా అందరు శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెంపాటి అప్పారావు, రాజ రాజేశ్వరి, మందపల్లి రజిని, మందవెంకట నారా యణ, గడిపూడి వెంకటేశ్వర్లు, పెనుగొండ ఉపేందర్, కూచిపూడి జై, మందపల్లి కోటేశ్వరరావు, నాగండ్ల లక్ష్మణ్, అశ్వినీ కుమార్, నల్లమోతు సత్యనారాయణ, మల్లెంపాటి లహరిన్ చింతనిప్పు నాగేశ్వరావు, బోయిన వెంకన్న, పద్మనాభుల నారాయణ్ రావు, కర్నాటి అశ్విని కుమార్, కామినేని శ్రీనివాసరావు, రాయల కోటేశ్వరరావు, తల్లపునేని జయరాం, కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగినది. ఖమ్మం నగర డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

**బిజెపి కార్యాలయంలో..**



**ఖమ్మం, ఆగస్టు 15(నినాదం):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట్యాల విద్యాసాగర్, నున్న రవికుమార్, దొంగల సత్యనారాయణ, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, తొడుపునూరి రవీందర్, పమ్మీ అనిత తదితరులు పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో..**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 15 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం కాలంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేశ్వర్ రెడ్డి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అదనపు కలెక్టర్లు అమరేందర్ దేవ సహాయం జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మణుగూరులో..**



**మణుగూరు ఆగస్టు 15 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో 79వ గణతంత్ర వేడుకలు ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలు తాసిల్దార్ ఎంపీడీవో స్థానిక డిఎస్పీ కార్యాలయము మున్సిపాలిటీ కార్యాలయం స్థానిక పోలీస్ స్టేషన్, రేణుక చౌదరి మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరేశారు. అలాగే స్థానిక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పీ రవీంద్రరెడ్డి సిఐ నాగబాబు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**రేణుక చౌదరి కార్యాలయంలో..**



**మణుగూరు ఆగస్టు 15 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యురాలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 79 వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యాలయంలో ఇంచార్జ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ముందు జాతీయ జెండాను గురుజాల గోపి ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో అక్షర మహిళా మండలి మహిళలు పూణేం సరోజ ఎండి షబానా బొడ్డు సౌజన్య కోరి శ్యామల రెడ్డి బోయిన రేణుక దేరంగుల సుజాత నాంపల్లి రమణ కన్నాపురం వసంత సౌజన్య పార్వతి శైలజ పాల్గొనగా ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి నూరుద్దీన్ షరీఫ్ మధు చారి మోహన్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

**గుండాలలో..**



**గుండాల, ఆగస్టు 15(నినాదం):** మండల కేంద్రంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు తహసీల్దార్ ఎంపీడీఓ పోలీస్ స్టేషన్ ప్రభుత్వ కార్యాలయాలు,జెడ్ పి హెచ్ ఎస్, ఎం పి పి ఎస్ పాఠశాలలు,టి టి డబ్ల్యు ఆర్ జె ఎస్, కస్తూరి భా గాంధీ బాలికల పాఠశాల కళాశాలలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకలలో పలువురు వక్తలు మన దేశం ఎలా స్వాతంత్ర్యం పొందిందో ప్రసంగించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు సిబ్బంది ఉపాధ్యాయులు పత్రిక విలేకరులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఆర్మూర్ నారాయణ పాఠశాలలో..**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 15 (నినాదం) :** ఆర్మూర్ పట్టణంలో నారాయణ పాఠశాలలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రజనికుమారి జాతీయ జండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఫ్యాన్సీ డ్రెస్ లతో పాఠశాల కు హాజరయ్యారని, అలాగే విద్యార్థుల ఉపన్యాసాలు, నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జి ఎం గోపాల్ రెడ్డి, డి జీ ఎం రమణరెడ్డి, ఏ జీ ఎం శివాజీలు పాల్గొని విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల గురించి, భారత దేశ గొప్ప తనాన్ని గురించి వివరించారు. ఈ వేడుకలలో పాఠశాల జెడ్ సి ఓ రాకేష్, అజీమా, కల్పనా, చిన్నరాజు, ఏ ఓ నవీన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**ఐద్వా ఆధ్వర్యంలో..**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 15 (నినాదం) :** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నాగారం గోశాల, దొడ్డి కొమరయ్య నగర్ లో ఐద్వా ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందామని స్వాతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. కానీ మోడీ పాలనలో స్వదేశీ కంటే విదేశీ పెట్టుబడిదారులకే ప్రాధాన్యతనిస్తూ మన దేశంలో ఉన్న కొంతమంది కుబేరులకు తొత్తుగా పనిచేస్తూ విదేశీలకు ఆహ్వానం పలుకుతూ ప్రైవేటీకరణలు చేస్తున్నాడని ఆరోపించారు. మన దేశాన్ని మన దేశ భవిష్యత్తుని కాపాడుకోవాలంటే అందరూ పోరాటాలకు సిద్ధం కావలసిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, యశోద, మంగళ్ బాయ్, లక్ష్మిబాయి, సురేఖ, రజియా, భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

**టీఎన్జీవో ఆధ్వర్యంలో..**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 15 (నినాదం) :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, టీఎన్జీవో జిల్లా కార్యాలయం ఆవరణలో ఎంప్లాయిస్ జెఏసి జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మచ్చుకూరి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు సునీత, శివకుమార్, జిల్లా జాయింట్ సెక్రటరీలు జాఫర్ హుస్సేన్, ఇందిర, అర్బన్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్, విజయలక్ష్మి, గీతారెడ్డి, మంగమ్మ, సునీల్, ఐసిడిఎస్ ఫోరం అధ్యక్షురాలు విజయలక్ష్మి, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

### ప్రజల సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా..

## ప్రభుత్వ పాలన

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం



**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 15:(నినాదం):** ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని, స్వాతంత్ర్యం తరువాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానతలు, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామని అన్నారు. అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమర వీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. దేశ భక్తి గేయాలపై ఖమ్మంలోని కృష్ణ ప్రసాద్ మెమోరియల్ హై స్కూల్, హార్వెస్ట్ స్కూల్, న్యూ విజన్ హై స్కూల్, కెజీబీవీ చింతకాని, టేకులపల్లికి చెందిన టీజీఎస్.డబ్ల్యూఆర్ ఎస్ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థిని, విద్యార్థులు చేసిన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు డిప్యూటీ సి.ఎం., జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాదరావు, డి.ఆర్.ఓ. ఏ. పద్మ శ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### స్వాతంత్ర భారత్ నుండి సమృద్ధి భారత్‌గా అభివృద్ధి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 15 (నినాదం) :** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ జాతీయ త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా నేడు మనం స్వేచ్ఛ వాయువును పీల్చుకుంటున్నామన్నారు. గుండె నిండా దేశభక్తి కలిగిన ఛత్రపతి శివాజీ మహారాజ్ లాంటి యువత దేశానికి కావాలన్నారు,విద్యార్థి దశనుండే పిల్లల్లో దేశభక్తి, మహనీయుల స్ఫూర్తిని నింపాలన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తు కేంద్ర ప్రభుత్వ పథకాలను అట్టడుగు స్థాయి ప్రజలకు చేరవేస్తూ కూడు,గూడు, గుడ్డ అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు,మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

### భారీగా తరలివచ్చిన గిరిజన సంఘ నేతలు



**మణుగూరు ఆగస్టు 15 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బి టి పి ఎస్ ఫ్యాక్టరీ గేటు వద్ద ఏర్పాటుచేసిన ఆదివాసి గిరిజన సంఘం ఆరాధ్య దైవంగా భావించే కొమరం భీమ్ విగ్రహాన్ని శుక్రవారం శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క లాంచనంగా ప్రారంభించారు. విగ్రహావిష్కరణను పురస్కరించుకొని పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివాసి గిరిజనులు పెద్ద ఎత్తులో తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదివాసి గిరిజన సంఘం జాతీయ అధ్యక్షుడు సంఘ లింగయ్య దొర పాల్గొన్నారు. విగ్రహం ఆవిష్కరణ అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఆదివాసులను అగ్రస్థానంలో నిలిపేందుకు కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ రాహుల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి గిరిజన బిడ్డనైన నాకు మంత్రి పదవిని ఇవ్వటం చాలా ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ములుగు నుంచే పాదయాత్ర ప్రారంభించి మేడారం సమ్మక్క సారక్క గద్దెల వరకు కొనసాగిందని ఆమె అన్నారు. ఆ సందర్భంలోనే సీఎం రేవంత్ రెడ్డి మేడారం జాతర్ని ప్రాంగణాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక రూపకల్పన చేసి అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు విడుదల చేసిన పట్టా భూముల కు రెండు పంటలకు నీరు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆమె పేర్కొన్నారు. భద్రాచలం లాగానే 7 ఏటూరినాగారం ఊట్నూరు ఐటిడిఏకు ఎస్టిఎఫ్ ద్వారా 17 వేల కోటి రూపాయలు బడ్జెట్ ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఆమె అన్నారు. జీవో నెంబర్ 3 ద్వారా గిరిజనులకు పోడు భూములు అటవీ హక్కు చట్టాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె అన్నారు. పోడు భూము సాగులో ఉన్న ఆదివాసి గిరిజనులను కాపాడుకుంటూ తద్వారా అడవులను కూడా రక్షించుకుంటూ ఆదివాసి గిరిజనులు పోరాటం చేసేందుకు ఒక ప్రణాళికను సిద్ధం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. అలాగే పినపాక నియోజకవర్గానికి తలమానికంగా ఉన్న పులుసుబంత ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో గ్రీన్ సిగ్నల్ ఇస్తుందని ఆమె పేర్కొన్నారు. అలాగే ఇల్లందు నియోజకవర్గానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని తరలించే విషయంపై సీఎం రేవంత్ రెడ్డి తో సంభాషిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఎక్కడైతే అన్యం జరుగుతుందో అక్కడ ఆదివాసులు ఉంటారని ఆదివాసులు ఉన్న దగ్గర కొమరం భీమ్ విగ్రహం ప్రతిష్ట ఇంచటం జరుగుతుందని ఆమె అన్నారు. ఇన్ డైరెక్ట్ గా బి టి పి ఎస్ లో నష్టపోయిన గిరిజనుల కోసం రాష్ట్ర ప్రభుత్వ తరపున సీఎం దృష్టికి తీసుకుని వెళ్లి న్యాయం చేస్తామని ఆమె పేర్కొన్నారు. అట్లాగని గిరిజనేతనులపై ఎటువంటి పోరాటం చేయడానికి గిరిజనులు సిద్ధంగా లేరని నష్టపోయిన వారికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వ న్యాయం చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి గిరిజన బిడ్డలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆమె పేర్కొంటుంది. తెలంగాణ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాలైన ఇంద్రవెల్లి విప్లవ పోరాటాలు పాల్గొన్నది ఆదివాసి లేనని అన్నారు. ఆదివాసులు ఎవరికీ శత్రువులు కారని ఆమె స్పష్టం చేశారు. దళిత బడుగు వర్గాలు ఆదివాసీలు పైజరిగిన అన్యాయంపై రాష్ట్ర సీఎం దృష్టికి తీసుకొని వెళ్తామని పేర్కొన్నారు. గిరిజనులకు మరింత న్యాయం జరిగే విధంగా ప్రతి ఐటీడీఏకు 1000 ఇండ్లు కేటాయించి గిరిజనులకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు ఆమె పేర్కొన్నారు. ప్రతి జాతరకు మేడారం కి 30 నుంచి 40 కోట్లు మంజూరు చేసే వారిని రేపు ఫిబ్రవరిలో జరగబోయే జాతరకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున 150 కోట్లు కేటాయించడం జరిగిందని తద్వారా జాతర వైభవం గిరిజన జాతి సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఈసారి జాతరనే ప్రత్యేక పద్ధతిలో నిర్మిస్తామని పేర్కొన్నారు. మేడారం అటవీ ప్రాంతంలో శృతి వనం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళికను సిద్ధం చేసినట్లు అక్కడే అద్భుత కట్టడాలు పార్కులు ఏర్పాటు చేస్తూ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, మాజీ ఎమ్మెల్యే మాజీ జెడ్పీ చైర్మన్ చంద్ర లింగయ్య దొర తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు ఆదివాసి గిరిజనులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం

**విజయవాడ, ఆగస్టు 15(నినాదం):** గత వైకాపా ప్రభుత్వం ఏపీ బ్రాండ్‌ను నాశనం చేసింది. వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీంతో రాష్ట్రం 30 ఏళ్ల వెనక్కి పోయింది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం చేశారు. ఆ ఐదేళ్ల ఎక్కడా అభివృద్ధి జరగలేదని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు. తవ్వేకొద్దీ గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు, అక్రమాలు, అవకతవకలు వెలుగుచూస్తున్నాయి. పోలవరం నిలిచిపోయింది. అమరావతి ఆగిపోయింది. పెట్టుబడులు తరలిపోయాయని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ... తొలి సంతకం నుంచి సూపర్‌సిక్స్ వైపు అడుగు వేశాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నాం. నేను ఈరోజు సవినయంగా, సగర్వంగా చెబుతున్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి కొదవ లేదు.. అభివృద్ధికి అడ్డు లేదు.. సుపరిపాలనకు పోటీలేదు. ఇది రికార్డు.. ఇదే ఆల్‌-టైమ్ రికార్డు అని మరోసారి చెబుతున్నా. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి రూ.50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించాం. ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేసి సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థం ఇచ్చాం. పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు 'తల్లికి వందనం' తీసుకొచ్చాం. రూ.10 వేల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశాం. దీని ద్వారా 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు అందించాం. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటివరకు 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చాం. ఆడబిడ్డలకు 'స్త్రీశక్తి' పేరుతో ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రవేశపెడుతున్నాం. మెగా డీఎస్సీ నియామకాలను ఈ నెలాఖరుకు పూర్తిచేస్తాం. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన ల్యాండ్ -టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీ-న్లు తిరిగి తెరిచాం. 204 అన్న క్యాంటీ-న్లలో 5.16 కోట్ల మందికి రూ.5కే కడుపు నింపుతున్నాం. ఆలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస



వేతనం రూ.25 వేలకు పెంచాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు- అందించాం. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం. అడవిబిడ్డల బాటలో' ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టాం. మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానిస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తున్నాం. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని నిర్ణయించాం. గోదావరి వృథా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లించాలి. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వినియోగిస్తాం. బనకచర్లతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకూ నష్టం వాటిల్లదు. దీనికి ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. ప్రకాశం జిల్లాను కరువు నుంచి బయటపడేసే వెలిగొండకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. వచ్చే ఏడాది జులై నాటికి సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నాం అన్నారు. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించాం. రాష్ట్రానికి మళ్లీ పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నాం. ఇప్పటివరకు 9 స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించాం. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులను ఆమోదించాం. వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. ఉచిత ఇసుక విధానం అమలు చేస్తూ భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 700 పౌర సేవలు అందిస్తున్నాం. ప్రధాని మోదీ నాయకత్వంలో త్వరలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తాం. మనది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ అని చంద్రబాబు తెలిపారు. ఇక, 2024లో ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారు.. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు... సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం.. 5 సంతకాలతో ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజునే ప్రజా సేవలో ఉన్నాం.. సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చాం అన్నారు సీఎం చంద్రబాబు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను గత ప్రభుత్వం 24 శాతానికి తగ్గిస్తే మేం తిరిగి 34 శాతానికి పెంచడానికి కృషి చేస్తున్నాం. బీసీల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు, బీసీల ఇళ్లపై 3 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు-కు రూ.98,000 సబ్సిడీ ఇస్తున్నాం. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణులకు కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లో చోటు- కల్పించాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. మేనిఫెస్టోలో చెప్పినట్లు- కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయాన్ని ఇస్తున్నాం.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1,29,178 మందికి 259 కోట్లు- అందించాం.. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్ కి నెలకు 200 యూనిట్లు-, పవర్‌లూమ్స్ 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. చేనేత ఉత్పత్తులకు జీఎస్టీ 5 శాతం రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నాం. నేతన్న భరోసా కింద చేనేత కుటు-ంబానికి రూ.25 వేలు సాయం అందిస్తాం. వర్గీకరణకు మైనింగ్ లీజుల్లో 10 శాతం కేటాయిస్తాం. కురుబలు, యాదవులకు సబ్సిడీలో గొర్రెలు, మేకలు, పశువులు అందించి ఉపాధి కల్పిస్తాం. ఆర్థికంగా వెనుకబడిన ఎంబీసీలకు, అన్ని వర్గాల బీసీలకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేసి ఆర్థికంగా పైకి తెస్తాం. ఎస్సీల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాం అన్నారు చంద్రబాబు..

## మహిళలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం

**డిప్యూటీ సీఎం పవన్**

**విజయవాడ, ఆగస్టు 15(నినాదం):** ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి శ్రీకారం చుట్టిన సందర్భంగా విజయవాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం, స్వేచ్ఛ లభిస్తాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 8,450 బస్సులు సిద్ధం చేసినట్లు- చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామన్నారు. అన్ని రకాల అవరోధాలను అధిగమించి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందన్నారు. బలమైన ఆకాంక్ష, దీక్ష ఉన్న వ్యక్తి సీఎం చంద్రబాబు.. మన రాష్ట్ర ఆడపడుచులకు ప్రత్యేక ధన్యవాదాలు.. కూటమి ప్రభుత్వం నేటి నుంచి మహిళలకు, బాలికలకు, ట్రాన్స్ జెండర్ల కోసం ఈ పథకం అమలు చేస్తోంది.. కనీసం రూ. 2000 కోట్లు ఏడాదికి ఖర్చు చేసి ఈ పథకం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 8, 458 బస్సులు ఉచిత ప్రయాణానికి అందుబాటులో ఉంటాయి.. నిర్భయ ఐడీ చూపించి 5 రకాల బస్సుల్లో స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్నామని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. ప్రతీ బస్సులోనూ సీసీ కెమెరాలు, బాడీ వార్న్ కెమెరాలు కూడా ఏర్పాటు- చేశామని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు. ఉండవల్లి నుంచి వస్తుంటే మహిళలతో మాట్లాడుతుంటే రూ. 1500 నుంచి 2 వేల రూపాయల వరకూ పొదుపు అవుతుందని చెప్తున్నారు.. పథకాలు ముందుకు తీసుకెళ్లడానికి మాపై ప్రజలు పెట్టిన భరోసా కారణం.. ఆ భరోసానే ఇవాళ ఉచిత బస్సు ప్రయాణం తెచ్చింది.. వైజాగ్ స్టీల్ ప్లాంట్, అమరావతికి నిధులు రావడానికి మార్గనిర్దేశకత్వం చేసిన మోదీ, చంద్రబాబుకు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని డిప్యూటీ- సీఎం పవన్ పేర్కొన్నారు.


## మహిళలతోనే ఏదైనా సాధ్యం

**మహిళా సాధికారితకు బాబుపెద్దపీట.. చెల్లితో రాఖీ కట్టించుకోలేని జగన్ విమర్శలా**

**స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవంలో లోకేశ్**

**విజయవాడ, ఆగస్టు 15(నినాదం):**అద్భుతాలన్నీ మహిళలతోనే సాధ్యమవుతాయని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. మహిళలకు సాధికారత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడేదని కొనియాడారు. ఆవకాయ పెట్టాలన్నా.. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా.. అది మహిళలతోనే సాధ్యమవుతుందని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. మహిళల పేరిట ఇళ్ల పట్టాలు, సంక్షేమ పథకాలు అమలు చేసింది సీఎం చంద్రబాబేనని చెప్పారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసిందీ సీఎం చంద్రబాబే అని వెల్లడించారు. మహిళలను అన్ని విధాలా అభివృద్ధి చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకున్నారని వివరించారు. మహిళలను కించ పరిచేలా సీరియళ్లు, చిత్రాలు రాకుండా చట్టాన్ని తీసుకురావాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు.శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ తోపాటు మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మహిళలకు ప్రత్యేక వర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతోందని గుర్తు చేశారు. కొంత మంది మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు లోకేష్. అసెంబ్లీ సాక్షిగా తన తల్లిని అవమానించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సొంత చెల్లితో రాఖీ కట్టించుకోని అన్న.. మహిళల గురించి మాట్లాడుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తోలు తీస్తామని హెచ్చరించారు మంత్రి లోకేష్. తల్లి మీద కేసు గెలిస్తే.. సంబరాలు చేసుకున్నారంటూ జగన్‌పై మంత్రి లోకేష్ నిప్పులు చెరిగారు. తల్లి, చెల్లికి న్యాయం చేశాకే తన గురించి మాట్లాడాలని వారిని కోరుతున్నానం టూ వైసీపీ అగ్రనాయకత్వానికి లోకేష్ కియర్ కట్‌గా స్పష్టం చేశారు. భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళలేనన్నారు. మహిళల అభ్యున్నతికి పడుతున్నది టీడీపేనేనని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా అమలు చేసింది కూడా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆరే అని గుర్తు చేశారు.

## పంద్రాగస్ట్ రోజునా అవే అబద్ధాలు



**అమరావతి(నినాదం):** స్వాతంత్య దినోత్సవం నాడు కూడా చంద్రబాబు తనకు అలవాట్కైనా అబద్ధాలనే ప్రజల ముందు మాట్లాడారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో విరీడియాతో మాట్లాడుతూ సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అంటూ ఆయన మాట్లాడిరది చూస్తే... చంద్రబాబుది సూపర్ చీటింగ్ అంటూ ప్రజలు ఈసడిరచుకుంటు-న్నారన్నారు. చివరికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీం ప్రారంభంలోనూ ఆంక్షలు పెట్టి, నిస్సిగ్గుగా మహిళలను మోసం చేసిన ఘనుడు చంద్రబాబేనని ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు విజయవాడలో స్వాతంత్య దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగంలోనూ తనను గురించి తాను గొప్పగా చెప్పుకోవడం, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై అసత్యపు విమర్శలు చేశారు. కనీసం స్వాతంత్య దినోత్సం నాడు అయినా కొన్ని నిజాలు మాట్లాడతారుని అనుకుంటే, తన సహజ న్కైజంను మళ్లీ బయటపెట్టు-కున్నాడు. సూపర్‌సిక్స్ సూపర్ హిట్ అంటూ పత్రికల్లో పెద్ద పెద్ద ప్రకటనలు ఇచ్చుకున్నారు. అసలు సూపర్ సిక్స్... హిట్ ఎలా అయ్యిందో చెప్పాలి. తల్లికి వందనం గత ఏడాది ఎగ్గొట్టారు. 9.7.2024న జారీ చేసిన జీఓలో విద్యార్థుల తల్లులకు రూ.15 వేలు చొప్పున తల్లికి వందనం కింద ఇస్తామని చాలా స్పష్టంగా రాశారు. ఈ జీఓను ఏడాది తరువాత అమలు చేస్తారా? ఇది మోసం కాదా చంద్రబాబూ? దీనిపై వైఎస్సార్‌సీపీ వెంటపడటం వల్ల ఈ ఏడాది ఇచ్చే ప్రయత్నం మొదలు పెట్టారు. కొందరికి రూ.8 వేలు, మరికొం దరికి రూ.6 వేలు ఇలా అరకొరగానే తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం అన్నారు. దీపం పథకం కింద రాష్ట్రంలో 1.59 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వారికి ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇవ్వాలంటే రూ.4 వేల కోట్లు- కావాలి. కానీ తొలివిడతలో రూ.895 కోట్లు- మాత్రమే కేటాయించారు. ఇక రెండో ఏడాది రూ.2600 కోట్లు- కేటాయించారు. అన్నదాత సుఖీభవ పథకంను గత ఏడాది ఎగ్గొట్టారు. కేంద్రం ఇచ్చే దానితో కలిసి రూ.26వేలు ఏడాదికి ఇస్తానని చెప్పి, రెండే ఏడాది రూ.7 వేలతో సరిపెట్టారు. నిరుద్యోగభృతి కింద నెలకు రూ.3 వేలు అన్నారు. ఇప్పటి వరకు ఒక్కరికి కూడా ఒక్క పైసా ఇవ్వలేదు. స్త్రీశక్తి, ఉచిత బస్సు ప్రయాణం అంటూ ఈ రోజు ప్రారం భించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎప్పుడూ అంటూ వైఎస్సార్‌సీపీ వెంటపడితే తప్ప ఈ పథకాన్ని అమలు చేయడానికి ముందుకు రాలేదు. ఉచిత బస్సు పథకంలోనూ మహిళలను మోసం చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లు పద్నాలుగు నెలల తరువాత పల్లెవెలుగు, అల్టా పల్లె వెలుగు, సిటీ- మెట్రో, సిటీ- ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ కేటగిరిలకు మాత్రమే ఉచిత బస్సు ప్రయాణం అంటూ అవకాశం ఇచ్చారు. పదహారు కేటగిరిల్లో కేవలం ఈ పరిమిత కేటగిరిల్లోనే ప్రయాణించాలని ఆంక్షలు పెట్టడం దారుణం కాదా? వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వల్లే పోలవరం, అమరావతి ఆగిపోయింది అంటూ సిగ్గూ, ఎగ్గూ లేకుండా చంద్రబాబు అబద్ధాలు అడుతున్నారు. పోలవరాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి చంద్రబాబు. టీ-డీపీ ప్రభుత్వ అయిదేళ్ల పాలనలో సోమవారాన్ని పోలవరం అనేవాడు. ఇప్పుడు కనీసం అటు- వైపు వెళ్ళే ధైర్యం చేయడం లేదు. పోలవరం కాంట్రాక్ట్‌ల్లో కవిరీషన్ల కోసమే చంద్రబాబు దృష్టి పెట్టాడు. రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశామంటూ మా ప్రభుత్వంపై మాట్లాడారు. ఇదే చంద్రబాబు సీఎంగా అసెంబ్లీలో రూ.6 లక్షల కోట్లు- అంటూ మాట్లాడిన మాటలు మరిచిపోయారా? అని అన్నారు. చంద్రబాబు సీఎంగా సింగపూర్ ప్రభుత్వం అమరావతిలో పెట్టుబడి పెడుతుందని అబద్ధం చెప్పాడు. సింగపూర్‌లోని కొన్ని ప్రైవేటు కంపెనీలతో అవినీతి ఒప్పందాలు చేసుకుని, జేబులు నింపుకున్నాడు. ఈ వ్యవహారంలో సహకరించిన ఆనాటి సింగపూర్ ప్రభుత్వంలోని మంత్రి ఈశ్వరన్ అవినీతి కేసుల్లో అరెస్ట్ అయి, జ్కైలుకు వెళ్ళాడు. రాజధానిని కూడా సర్వనాశనం చేసే పరిస్థితికి తీసుకువచ్చారు. 52 వేల ఎకరాలను పూర్తి చేయడంకుండా మరో 43 వేల ఎకరాలను సేకరించాలని చూస్తున్నాడు. ఇప్పటికే రాజధాని పనుల్లో కాంట్రాక్టులు ఇవ్వడం, దానికి గానూ ముందుగానే మొబిల్కైజేషన్ అడ్వాన్స్‌లు ఇచ్చి, అందులోంచి ఎనిమిది శాతం కమిషన్‌గా తీసుకోవడం చేస్తున్నాడు. వీటన్నింటినీ నారా లోకేష్ పర్యవేక్షిస్తున్నాడు. సూట్ కేసులు సర్దడమే లోకేష్ పని అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీ-సీ ఉప ఎన్నిక అద్భుతంగా జరిగిందని, ప్రజలకు స్వాతంత్య్రం వచ్చిందని పవన్ కళ్యాణ్, లోకేష్‌లు మాట్లాడుతున్నారు. దేశ చరిత్రలోనే ఇంత దుర్మార్గమైన ఎన్నిక మరెక్కడా జరిగి వుండదన్నారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి, రాహూల్ గాంధీ హాట్‌లైన్‌లో ఉన్నారన్న వైయస్ జగన్ మాటల్లో తప్పేముందీ? చంద్రబాబు గతంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి ఎన్నికలకు వెళ్ళలేదా? రేవంత్ రెడ్డి.. చంద్రబాబు శిష్యుడు కాదా? ఓటుకు కోట్లు- కేసులో రేవంత్‌రెడ్డితో అవినీతి సొమ్ము పంపించలేదా? తెలంగాణా ఎన్నికల్లో కాంగ్రెస్‌తో, రాహూల్‌గాంధీతో కలిసి చంద్రబాబు పనిచేయలేదా? ఎవరిన్కైనా సరే మోసం చేయగల వ్యక్తి చంద్రబాబు. బీజేపీని మోసం చేసి కాంగ్రెస్‌తోనూ, కాంగ్రెస్‌ను మోసం చేసి బీజేపీతోనూ కలిశాడు. ఆయనకు ఒక సిద్ధాంతం అంటూ లేదని మండిపడ్డారు.

## తిరుమలలో పెరిగిన రద్దీ

**తిరుమల, ఆగస్టు 15(నినాదం):** వారంతపు సెలవుల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు పూర్తిగా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీవారి సర్వదర్శనానికి టోకెన్లు లేని భక్తులకు 24 గంటల సమయం పడుతుంది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోవడంతో భక్తులను ఆక్టోపస్ భవనం నుంచి తితిదే క్యూ లైన్లలోకి అనుమతిస్తోంది. స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు తితిదే సిబ్బంది అన్నప్రసాదాలు, నీరు, పాలు అందిస్తున్నారు.

## విజయవాడ రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్

**సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హాజరు**

**విజయవాడ, ఆగస్టు 15(నినాదం):** స్వాతంత్య దినోత్సవం సందర్భంగా విజయవాడలోని రాజ్ భవన్‌లో శుక్రవారం సాయంత్రం ఎట్ హోమ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు ఆయన భార్య అన్నా లేజినోవా దంపతులు హాజరయ్యారు. అలాగే ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్‌తో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. పలువురు ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రము ఖులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్.. అతిథుల వద్దకు స్వయంగా వెళ్లి వారిని ఆత్మీయంగా పలకరించారు.

## ఎందరో త్యాగమూర్తుల పోరాటమే స్వాతంత్ర్యం : బాలకృష్ణ

**హిందూపురం, ఆగస్టు 15(నినాదం):** హిందూపురం లో జరిగిన స్వాతంత్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనం ఈరోజు ఊపిరి పీల్చుకుంటున్నామంటే ఎంతో మంది త్యాగమూర్తుల ఫలితమే మనకి స్వాతంత్ర్యం వచ్చింది అన్నారు.. ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం.. అందులో పూజారిగా మాత్రమే నేను వ్యవహరిస్తాను. గతంలో మా నాన్న ఎన్టీఆర్ ఇక్కడి నుంచి ప్రాతినిథ్యం వహించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తాను. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తాను అన్నారు. ఇక, హిందూపురాన్ని అభివృద్ధి చేస్తాము. ఈ నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించమని కేంద్ర మంత్రులతో మాట్లాడడం జరిగింద న్నారు. అటు సినిమా రంగంలోనూ, రాజకీయంగా నూ ప్రజల ఆశీస్సులు తనకు శ్రీరామరక్ష అని బాలకృష్ణ అన్నారు.

## అన్ని రంగాల్లో కర్నూలను అగ్రగామిగా నిలుపుతా

**పరిశ్రమలు పెట్టేందుకు అనేక సంస్థలు రాక**

**పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఎగరవేసిన భరత్**

**కర్నూలు, ఆగస్టు 15(నినాదం):** కర్నూలు జిల్లాను అగ్రగామిగా అన్ని రంగాల్లో నిలిపేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పిలుపునిచ్చారు. జిల్లాలో గతంలో ఆగిపోయిన ఆర్డీఎస్ వేదవతి ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం ఇటీవల అనుమతులు జారీ చేసింది అన్నారు. త్వరలోనే ప్రాజెక్టు పనులను కూడా చేపడతామని పేర్కొన్నారు. ఓర్వకల్ పారిశ్రామికవాడలో రానున్న రోజుల్లో మరిన్ని పరిశ్రమలు ఇక్కడ పెట్టేందుకు అనేక సంంలు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. శుక్రవారం కర్నూల్ నగరంలోని స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి టీజీ భరత్ జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటీ ల్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పాల్గొన్నారు. తొలుత మంత్రి టీజీ భరత్ పరేడ్ మైదానంలో ఏర్పాటు- చేసిన జాతీయ జెండాను ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలని నెరవేరుస్తూ రాష్ట్ర మహిళలకు ఉచిత బస సౌకర్యం కల్పిస్తూ, స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఏడాదికి 15 శాతం వృద్ధి సాధన సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 విజన్ ఎ÷-లాన్ ను రూపొందించిందన్నారు. పెన్షన్ పొందుతూ భర్త మరణించిన 3 వేల 502 మంది వితంతువులకు కొత్త పెన్షన్లు మంజూరు చేశామన్నారు. ఓర్వకల్ పారిశ్రామిక వాడలో రూ.285 కోట్లు- పెట్టు-బడితో సిగాచీ ఇండస్ట్రీస్, రూ.1,286 కోట్లు- పెట్టు-బడితో ప్యూర్ ఎనర్జీ, రూ.1,622 కోట్ల పెట్టు-బడితో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ కంపెనీల ఏర్పాటు-కు వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. అలాగే రూ.7,000 కోట్లు- పెట్టుబడితో డ్రోన్ కార్పొరేషన్, రూ.7,000 కోట్ల పెట్టు-బడితో అగస్త్య సోలార్, రూ.1,000 కోట్లు పెట్టుబడితో ఈమొబిలిటీ బ్యాటరీ కంపెనీ, రూ.1,057.92 కోట్లు పెట్టుబడితో సెన్సోరెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, రూ.1,500 కోట్లు- పెట్టు-బడితో సిగాచి ఇండస్ట్రీ కంపెనీలు త్వరలో ఏర్పాటు- కానున్నాయన్నారు. ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు నీటి సరఫరా చేసేందుకు రూ.428 కోట్లతో పైప్ లైన్ నిర్మాణం జరుగుతోందన్నారు. 60 కి.మీ పొడవుతో దూపాడు బేతంచర్ల రైల్వే లైన్ ఏర్పాటు-కు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువను 3850 క్యూసెక్కుల సామర్థ్యానికి వెడల్పు చేసేందుకు వంద రోజుల్లో విస్తరణ పనులను పూర్తి చేసి నీటిని విడుదల చేశామన్నారు. 12 పంపులతో 3850 క్యూసెక్కుల నీటిని తీసుకోవడానికి వీలు కలిగిందన్నారు. జిల్లాలోని 1411 ప్రభుత్వ పాఠశాలలకు కాంపోనెంట్ గ్రాంట్ కింద రూ. 3.10 కోట్లు-, 137 స్కూల్ కాంప్లెక్స్ లకు రూ.39.32 లక్షల గ్రాంట్ మంజూరు అయ్యిందన్నారు. కొత్తగా 12 కెజిబివి పాఠశాలలను ఏర్పాటు- చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకం కింద మొదటి విడతలో జిల్లాలో 2,73,452 మంది రైతులకు రూ.183 కోట్లు- జమ చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ నిధులతో రూ.9.41 కోట్లతో 4225 ఫారంపాండ్లు, రూ.11.69 కోట్లతో 963 గోకులంలు, 400 పశువుల తొట్లు- నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. చిన్న,సన్న కారు రైతులకు ఆదాయం పెంపొందించేందుకు ఈ ఆర్థిక సంవత్సరంలో 5 వేల ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం చేపట్టమన్నారు. గృహ నిర్మాణం కింద ఎస్సీ, బీసీ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్ధిదారులకు రూ.75 వేలు చొప్పున అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.7.90 కోట్లు- మంజూరు చేసిందన్నారు. బీసీ సంక్షేమంలో భాగంగా రూ.86 లక్షలతో 26 బిసి వసతి గృహాలలో 100 శాతం మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం మండల కేంద్రాల్లో కొత్తగా మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలను ఏర్పాటు- చేయాలని కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో 3.62 లక్షల మంది పిల్లలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో రూ. 23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం రూ.60 కోట్లతో ఐపి బ్లాక్ నిర్మాణం జరుగుతున్నాయన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.క్యాష్ ప్రైజ్ లో భాగంగా -టైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, బి క్యాంప్, కర్నూలు వారికి మొదటి ప్రైజ్ కింద 25 వేల రూపాయలు, కెజిబివి, కృష్ణగిరి కి రెండవ ప్రైజ్ కింద 20 వేల రూపాయలు, సిస్టర్ స్టానిస్లస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకి 3 వ ప్రైజ్ కింద 15 వేల రూపాయలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల, దిన్నెదేవరపాడు కి 4 వ ప్రైజ్ కింద 10 వేల రూపాయల చెక్కును విద్యార్థులకు మంత్రి టీజీ భరత్ అందజేశారు.. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగతిని ప్రదర్శించిన శకటాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.


## అభివృద్ధిలో దూసుకుపోతున్న విజయనగరం

**జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అనేక చర్యలు**

**స్వాతంతంత్ర్య వేడుకల్లో మంత్రి శ్రీనివాస్**


**విజయనగరం,ఆగస్టు1 5(నినాదం):** జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని మంత్రి శ్రీనివాస్ తమ స్వాతంత్య దినోత్సవ సందేశంలో పేర్కొన్నారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని వివరించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను, తద్వారా ఒనగూరే ప్రజలకు కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ఈ రోజు నుంచే స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు 74 శాతం పూర్తి అయ్యాయని చెప్పారు. విజయనగరంలో 79వ స్వాతంత్య దినోత్సవ వేడుకలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎస్‌పి వకుల్ జిందాల్, జెసి ఎస్.సేతు మాధవన్ స్వాగతం పలికారు. మంత్రి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ పెరేడ్‌ను పరిశీలించారు. శాంతి కపోతాలను ఎగురవేశారు. సాయుధ దళాలనుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా ప్రజలకు తమ స్వాతంత్య దినోత్సవ సందేశాన్ని వినిపించారు. పోలీసుల కవాతును, డాగ్‌షో ను తిలకించారు. వేడుకలకు హాజరైన ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్‌సి గాదె శ్రీనివాసుల నాయుడు, విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, డిసిఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ, తూర్పుకాపు ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి తదితర ప్రముఖులను పరిచయం చేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శనలను, అగ్నిమాపక శాఖ విన్యాసాలను తిలకించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలను అందిస్తున్న జిల్లా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రభుత్వ శాఖలు ఏర్పాటు- చేసిన స్టాల్స్‌ను సందర్శించి, ఉపకరణాలను పంపిణీ చేశారు. అన్న క్యాంటీ-న్ల ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నామన్నారు. ప్రతి ఇంటికీ ఒక ఎంటర్‌ప్రెన్యువర్ రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎంఎస్‌ఎంఈ పార్కులను ఏర్పాటు- చేసి, పెద్ద ఎత్తున పారిశ్రామికాభివృద్ధికి, ఉద్యోగ కల్పనకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా మన సాయుధ దళాల సత్తాను నిరూపించామని పేర్కొన్నారు. స్వాతంత్య సమర యోధుల త్యాగాన్ని, మన జిల్లా ప్రముఖుల ఖ్యాతిని ఈ సందర్భంగా కొనియాడారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతమూ అలరించాయి. ముందుగా ప్రదర్శించిన పోలీసు జాగిలాల విన్యాసాలు ఆకట్టు-కున్నాయి. విజయనగరం కెజిబివి, జామి కెజిబివి, ఫోర్ట్ సిటీ- స్కూల్, చీపురుపల్లి బాలసదన్, వియ్యంపేట డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కొత్తవలస జెడ్‌పి పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. జామి కెజిబివికి మొదటి బహుమతి, బాల భవన్‌కు ద్వితీయ బహుమతి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులానికి తృతీయ బహుమతులు లభించాయి. ప్రభుత్వ కార్యక్రమాలను, ప్రగతిని వివరిస్తూ శకటాల ప్రదర్శన జరిగింది. వ్యవసాయ శాఖ, సెర్ప్-గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యాశాఖ-సమగ్ర శిక్ష, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, వైద్యారోగ్యశాఖ, గృహనిర్మాణశాఖ, విజయనగరం మున్సిపాలిటీ-, పరిశ్రమలశాఖ, ముఖ్య ప్రణాళికా శాఖ, స్త్రీ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా మొదలగు ప్రభుత్వ శాఖలు తమ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ శకటాలను ప్రదర్శించి ఆకట్టు-కున్నాయి. వీటిలో ఉత్తమ శకటాలుగా గ్రామీణ నీటి సరఫరా శాఖ, విజయనగరం మున్సిపాలిటీ-, జిల్లా పరిశ్రమల శాఖ శకటాలు ఎంపి-కై-, వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి.

## విలేజ్ సర్వేయర్‌కు ఉత్తమ సేవా అవార్డు



**అనంతపురం, ఆగస్టు 15(నినాదం):** పుట్లూరు మండల పరిధిలోని మడ్డి పల్లి సచివా లయంలో విలేజ్ సర్వే యర్ గా విధులు నిర్వహిస్తున్న ఆనం ద ప్రసాద్ కు ఉత్తమ సేవ అవార్డు లభించింది. స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ చేతుల మీదుగా అనంతపురంలో ఆనంద్ ప్రసాద్ ప్రశంస పత్రాన్ని అందుకు న్నారు. మండలంలోని మిగతా విలేజ్ సర్వేర్లు ఆనంద ప్రసాద్‌ను అభినందించారు.

## తహసీల్దార్‌కు పవన్ అవార్డు బహుకరణ



**కాకినాడ, ఆగస్టు 15(నినాదం):** కొత్తపల్లి మండల తహసిల్దారుగా విధులు నిర్వహి స్తున్న జి చిన్నారావుకు శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవ అవార్డును డిప్యూటీ- సీఎం చేతుల మీదుగా అందుకున్నారు. మండలంలో తహసిల్దారుగా చేస్తున్న సేవలకు గాను ఆయనకు ఉత్తమ సేవ పురస్కార్ అవార్డు వరించింది. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది గ్రామస్తులు చిన్నారావుకు అభినందనలు తెలిపారు.


## సూపర్ సిక్స్.. సూపర్ హిట్

**హామీలన్నీ అమలు చేస్తున్నాం**

**అడబిడ్డల గౌరవం పెంచేలా చర్యలు**

**ఉచిత బస్సుతో మహిళలు ఎక్కడైనా ప్రయాణించే వీలు**

**స్త్రీశక్తి పథకానికి జెండా ఊపిన సిఎం చంద్రబాబు**



**విజయవాడ, ఆగస్టు 15(నినాదం):** 'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చింది. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో 'స్త్రీశక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. విజయవాడలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించే ముందు మాట్లాడారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్రమే తమ లక్ష్యమన్నారు. ఆడబిడ్డల గౌరవం పెంచేందుకు ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. ఆడబిడ్డలకు మంచి చేశామనే తృప్తి కలుగుతోందన్నారు. రాష్ట్రమంతా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ఈ పథకం ద్వారా 2.64 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంత కాలం దూసుకెళ్తామన్నారు. ఈరోజు గర్వంగా చెబుతున్నా సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. వైకాపా పాలనలో ప్రజలు ఐదేళ్ల పాటు- నవ్వడమే మరిచిపోయారు. ఇంటా, బయట ప్రజలకు ఆనందం లేకుండా పోయింది. ఆడ బిడ్డలకు మహర్దశ వచ్చే వరకు అండగా ఉంటాం అన్నారు. స్వాతంత్య దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టాం. మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాం. మహిళా సాధికారిత కోసమే డ్వాక్రా, మెప్మా సంఘాలు ఏర్పాటు- చేశాం. ఆర్టీసీ కండక్టర్లుగా తొలుత మహిళలను తీసుకున్నది మేమే. మహిళలు త్వరలో ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు వల్ల 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి కలుగుతుంది. రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛను ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' ఇస్తున్నాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. మనసుంటే మార్గం ఉంటుందని నిరూపించామని సీఎం చంద్రబాబు అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, ఆలయ దర్శనం.. ఇలా ఏ పనిమీద అయినా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఇకపై ఉచితంగా ప్రయాణించవచ్చు. ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించే స్త్రీశక్తి పథకం ఇవాళ్టి నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. స్త్రీశక్తి పథకం.. పేద, దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి కుటు-ంబాలకు ఆర్థికంగా మేలు చేయనుంది. నిత్యం ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం బస్సుల్లో రాకపోకలు జరిపే మహిళలకు ఇకపై ఛార్జీల భారం ఉండదు. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య వరకు చదువుకునే విద్యార్థినులు బస్ పాస్‌లు కొనాల్సిన అవసరం లేకుండానే బస్సుల్లో రాకపోకలు సాగించవచ్చు. మహిళా రైతులు, వ్యాపారులు, కూలీ చేసుకునేవారు.. తమ గ్రామాల నుంచి దగ్గరలోని పట్టణాలకు ఉచితంగా ప్రయాణించడం ద్వారా ఛార్జీల రూపంలో ఖర్చు మిగులుతుంది. తిరుపతి, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం, ద్వారకాతిరుమల, శ్రీకాళహస్తి. విజయవాడ కనకదుర్గమ్మ వంటి ప్రధాన ఆలయాలకు వెళ్లాలనుకున్నా బస్‌ఛార్జీల భారం కారణంగా వెళ్లలేనివారే అధికం. ఇకపై ఇటు-వంటి కుటు-ంబాల్లో మహిళలకు బస్‌ఛార్జీల భారం లేకపోవడంతో.. తక్కువ ఖర్చుతో ఆలయాలకు వెళ్లివచ్చేందుకు అవకాశం ఏర్పడుతోంది. మొత్తంగా స్త్రీశక్తి పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు సగటున రూ.4 వేల వరకు ఆర్థికంగా మేలు కలుగుతుందని అంచనా. ఐదు రకాల బస్సుల్లో శుక్రవారం సాయంత్రం నుంచి స్త్రీశక్తి పథకం అమల్లోకి వస్తుంది. అప్పటి నుంచి మహిళలకు జీరో ఫేర్ టికెట్లు- జారీచేస్తారు. మహిళలకు ఇచ్చే టికెట్లపై స్త్రీశక్తి పథకం అని ఉంటుంది. ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు.. ప్రయాణ ఛార్జీ ఎంతో ఉంటుంది. ఆ సొమ్మును ప్రభుత్వం రాయితీగా ఇస్తుందని.. ప్రయాణికురాలు చెల్లించాల్సింది సున్నా అని ఉంటుంది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ- ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రకోపానికి బలవ్వాల్సిందేనా!

సంపాదకీయం

క్లౌడ్ బరస్ట్..ఈ మధ్య కొత్తగా వింటున్నదేమీ కాదు. ఖమ్మంలో నింబస్ మేఘాలు ఉరుము ఉరిమి నట్లుగా కురియడంతో ఒకేచోట కుండపోత వానగా వస్తోంది. ఉమ్మడి ఏపిలో ఈ ఖమ్మంలో నింబస్ మేఘాల వల్లనే అప్పటి సిఎం రాజశేఖర్ రెడ్డితో పాటు, ఆయన పరివారం మృత్యువాత పడిరది. ఇదంతా కేవలం ప్రకృతి విధ్వంసం వల్ల జరుగుతున్న విపరిణామంగా చూడాలి. మనం నిత్యం కొండలను గుట్టలను కొల్లగొడుతున్నాం. అడవులను నరికేస్తున్నాం. కాశ్మీర్ ,ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్, ఏపి, తెలంగాణ ఇలా రాష్ట్రం ఏదైనా ప్రకృతిని నాశనం చేయడం వల్లనే ఉత్పాతాలు జరుగుతున్నాయి. వాటినుంచి మనం గుణపాఠం నేర్చుకోవడం లేదు. అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఈక్రమంలో తాజాగా జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి గాయాలు పాలయ్యారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడిరది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. ఇకపోతే ఉత్తరాఖండ్‌లో ఖీర్‌గంగా నది మెరుపు వరదతో ధరాలీ పట్టణంపై విరుచుకుపడిన తీరును కూడా చూశాం. ఎగువ ప్రాంతాల్లో జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా అనూహ్య స్థాయిలో భారీ వరద చోటు చేసుకుంది. వరద ధాటికి ధరాలీ పట్టణంలోని దాదాపు సగభాగం కొట్టుకుపోయింది. కొన్ని అడుగుల మేర పేరుకుపోయిన బురద తప్ప అక్కడ ఉన్నట్టి ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు వంటివి ఏవీ ప్రస్తుతం కనిపించడం లేదు. వరద ధాటికి మూడు నాలుగు అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయని, యాత్రికుల కోసం నిర్మించిన 20–25 హోటళ్లు, పలు హోం స్టేలు ప్రస్తుతం కన పడటం లేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అధికారిక సమాచారం ప్రకారం 40 నుండి 50 ఇళ్లు కొట్టుకుపోయాయి. ఐదుగురు మరణించారు. ఉత్పాతం చోటు–చేసుకున్న సమయంలో పర్యాటకులు ఎవరైనా ధరాలీలో ఉన్నారా ఉంటే వారి పరిస్థితి ఏమిటి? అన్న దానితో పాటు–, స్థానికులందరూ క్షేమంగా ఉన్నారా అన్న అంశంపై కూడా స్పష్టత రావడం లేదు. దుర్ఘటన జరిగిన వెంటనే సమీపంలోని హర్షిల్‌లో ఉన్న సైనిక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ఆ సైనిక క్యాంపుకు చెందిన వారే 10 మంది వరద ధాటికి గల్లంతు కావడం గమనార్హం. మిగిలిన సైన్యం తమ శక్తి మేరకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా రహదారుల ధ్వంసం కావడం, నిరవధికంగా కురుస్తున్న వర్షంతో హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడం వంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. దుర్ఘటన జరిగిన తరువాత కూడా ఆ ప్రాంతంలో అధిక వర్షపాతం కురవడం కాని, క్లౌడ్ బరస్ట్ వంటి ఉత్పాతాలు చోటు చేసుకోవడం చూస్తున్నాం. ఖీర్‌గంగ ఇలా ఉప్పొంగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కాలంలో 2018లో, 2021లో కూడా ఈ నదికి భారీగా వరదలు వచ్చి, తీవ్ర నష్టం వాటిల్లింది. 1835లో అతి పెద్ద వరద ఈ నదికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటి మాదిరే బురద వరద అప్పుడు కూడా ధరాలీని ముంచెత్తిందని, దాంతో అప్పటి పట్టణం పూర్తిగా ధ్వంసం అయిందని చెబుతున్నారు. ఆ శిథిలాలపైనే ప్రస్తుత పట్టణం నిర్మాణ మైంది. ధరాలికి ఎగువన ఖీర్ గంగా ప్రవాహాన్ని ఆనుకుని పెద్ద గడ్డిమైదానాలు, కొండలు, పాతకాలపు హిమానీ నద శిథిలాలు ఉండటంతో వరదలు వచ్చిన ప్రతిసారీ బురద వెల్లువెత్తుతోందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. మరోవైపు అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున సాగుతున్న అడవుల విధ్వంసం కూడా ఉత్తరాఖండ్‌లో కొనసాగుతోంది. ఒక్క గత సంవత్సరంలోనే 998 హెక్టార్లలోని అటవీ ప్రాంతం నష్టపోయినట్టు అధికారిక నివేది వెల్లడించింది. 2021–24 మధ్య అటవీ ప్రాంతంలో 41 శాతం చెట్లను కోల్పోయినట్టు తాజాగా విడుదలైన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ తరహా విధ్వంసం కూడా ప్రకృతి ప్రకోపాలకు కారణమౌతోంది. అది విధంగా ఖీర్‌గంగా పొడవునా రక్షిత గోడ నిర్మించాలని స్థానిక ప్రజలు కొన్ని సంవత్స రాలుగా కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఈ విషయాలపై దృష్టి సారిస్తే స్థానిక ప్రజలకు కొంత మేర ఊరట లభిస్తుంది.ఉమ్మడి ఏపిలోనూ వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షం నీరు వస్తే పోయే దారులను ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటున్నాం. దీంతో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. మొన్నటికి మొన్న వరంగల్‌లో మరోమారు వరదభీభత్సం సృష్టిం చింది. ఖమ్మంలో జోరుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోడ్లు చెరువులను తలపి స్తున్నాయి. చెరువులు మాయం చేసిన పాపానికి ఇలా తయారయ్యింది. ఇకపోతే మూసీ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో మూసీ ఉధృతంగా ప్రవహించింది. పురానాపూల్ శ్మశాన వాటిక మునిగి పోయింది. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఉమ్మడి ఎపిలో పలు ప్రాంతాలు మళ్లీ వరదలకు గురవుతున్నాయి. వివిధ జిల్లాల్లో చిన్నా పెద్ద జలపాతాలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇప్పుడు మనం చూస్తున్న వరదలు, వానలు సకాలంలో కురవక పోవడం, క్లౌడ్ బరస్ట్‌లు అన్నీ కూడా ప్రకృతి విధ్వంసానికి నిదర్శనాలు. పాలకులు వీటిపట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావడం లేదు. అందుకే వీటి విధ్వంసానికి మనం బలవ్వాల్సిందే.

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం

ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని..ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జీఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ... శుక్రవారం ప్రధాని మోడి న్యూఢల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీనికి ముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతల సేవలు మరువలేనివి అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మన సైనికులు ఊహకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోడీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ..ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు– కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు– వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు– ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. ప్రైవేటు– కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు– చెప్పారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయం సమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయం సమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదని ప్రధాని స్పష్టం చేశారు. స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50–60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జిస్టీలో మార్పులు తెస్తామని అన్నారు. ' భారత యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక తెస్తామని మోదీ తెలిపారు. దీనికి ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు– వెల్లడిరచారు. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు చేర్పులు చేస్తున్నామన్నారు. ఇందులో కొత్తతరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయని, వీటిని సామాన్యులకు దీపావళి కానుకగా ఇస్తామని మోదీ అన్నారు.

# అలుపెరుగని పోరాట యోధుడు గౌతు లచ్చన్న

భారత దేశంలో సర్దార్ లుగా పేరొందిన ప్రముఖులలో ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయిలో, మరొకరిది రాష్ట్ర స్థాయిలో రాణించారు. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా ప్రజాహృదయాలలో లచ్చన్న స్థానం చెక్కు చెదరనిది. గౌతు లచ్చన్న (ఆగష్టు16,1909 – ఏప్రిల్ 19, 2006) సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన



లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు ప్రకటించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాటి ఉద్యమ నేత మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపారు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడారు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో కలిసి పనిచేశారు. తెలుగులో మంచి ఉపన్యాసకుడుగా, రాజాజి ఉపన్యాసాల అనువాదకుడిగా, చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగువర్గ పోరాట యోధుడు లచ్చన్న. సర్దార్ గౌతు లచ్చన్న. ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్దానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారు. బారువాలో గల ప్రాథమిక పాఠశాలలో 1916లో చేరి, పాఠశాలలో 8 వ తరగతి వరకు చదివి, ప్రక్కనే ఉన్న మందసా రాజావారి హైస్కూల్లో 9 వ తరగతిలో చేరి, పరీక్ష తప్పాడు. శ్రీకాకుళంలో ఉన్నత పాఠశాలలో చేర్పించగా, అక్కడ జగన్నాధం పంతులుగారి ఇంటిలో ఉండి చదువు సాగించారు. ఆ స్కూల్లో డ్రిల్ మాష్టారు నేమాని నరసింహమూర్తి శిక్షణలో జాతీయ భావాల్ని అలవర్చుకున్నారు. లచ్చన్నకు ఆనాటికి 21 సవంత్సరాలు. 1929–30 విద్యా సంవత్సరం మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకారు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చారు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపారు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. 1932 వ సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొంటున్న లచ్చన్నను రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారు. అంటరానితనం నిర్మూలన. అంటరానితనం మీద కత్తి ఝుళిపించాడు లచ్చన్న. అతను నడిపిన హరిజన సేవా సంఘాలు, చేపట్టిన హరిజన రక్షణ యాత్రలు ప్రజలను బాగా ప్రభావితం చేశాయి. బారువా గ్రామ వీధుల్లో యువజనులను వెంట వేసుకొని భజన గీతాలు పాడుతూ వెళుతుంటే గ్రామమంతా దద్దరిల్లుతున్నట్లు కనిపించేది. సవర్ణులలో ఆశ్చర్యం, హరిజనులలో ఆశలు రేకెత్తించేవి. రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల విద్యాభివృద్ధికి అతనెంతో కృషి చేశాడు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కలిగించారు. లచ్చన్న చేసిన ఆర్థిక సహాయంతో కుశాగ్రబుద్ధులైన ఎందరో హరిజన విద్యార్థులు ఉన్నత స్థానాల నలంకరించారు. ఆచార్య గోగినేని రంగాతో లచ్చన్న స్నేహం రాష్ట్ర రాజకీయాలలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ గురు శిష్య సంబంధం లాంటిదే రంగా–లచ్చన్నల సంబంధం. 1935లో రాష్ట్రంలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ శాఖ ఏర్పడినప్పుడు దానికి అతను సభ్యుడుగా ఎన్నికయ్యాడు. ఆ రోజుల్లో రైతు సంఘాలు కాంగ్రెస్ పార్టీలోని అంగాలే. 1939లో త్రిపురలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ మహాసభ, కిసాన్ సభలను ఆంధ్రలోని పలాసాలో జరపాలని తీర్మానించారు. రాహుల్ సాంకృత్యాయన్ ఈ సభలకు అధ్యక్షత వహించారు. ఈ సభలు జయప్రదం కావడానికి ప్రధానకారకుడు లచ్చన్నే. దీనితో ఆయన పేరూ, ఆయన కార్యదీక్ష దేశమంతటా తెలిసింది. లచ్చన్న అనేక కిసాన్ ఉద్యమాలు నడిపి ఆ రోజుల్లో జమీందార్ల పక్కల్లో బల్లెంగా తయరైనారు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నను ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి, ఆయనను పట్టి యిచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించింది. చివరకు ప్రభుత్వమే అతనిని బంధించి మూడేళ్ళు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది. ఆనాటి నుంచి లచ్చన్న ఆంధ్ర అగ్రనాయకులలో ఒకరైనారు. 1947లో లచ్చన్న ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు రాష్ట్ర శాఖ అధ్యక్షులయ్యారు. 1950లో ఆచార్య గోగినేని రంగా కృషి కార్ లోక్ పార్టీని స్థాపించినప్పుడు అందులో లచ్చన్న ప్రధాన పాత్ర పోషించాడు. 1953 అక్టోబరు 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మద్రాసు ప్రభుత్వం నుంచి ఆంధ్రులకు రావలసిన ఆస్తుల విభజనను పరిశీలించడానికై ఏర్పడిన ఆంధ్రసంఘంలో కాంగ్రెస్ నుంచి నీలం సంజీవరెడ్డి, ప్రజా పార్టీ నుంచి తెన్నేటి విశ్వనాథం, కృషి కార్ లోక్ పార్టీనుంచి లచ్చన్న సభ్యులు. ప్రకాశం పంతులు మంత్రివర్గంలో, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గం లోనూ, లచ్చన్న మంత్రిగా పనిచేశారు. 1961లో రాజాజీ ఏర్పాటు చేసిన స్వతంత్ర పార్టీకి ఆంధ్ర ప్రదేశ్ శాఖకు సర్దార్ గౌతు లచ్చన్న అధ్యక్షుడు. 1978లో లచ్చన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అధికార ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నాడు. పబ్లిక్ అక్కౌంట్స్ ఛైర్మన్ గా ఆ రోజుల్లో పనిచేశారు. కొంతకాలం బహుజన పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19 న కన్ను మూశారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**



# పుంభావ సరస్వతి వానమామలై

## వానమామలై వరదాచార్యులు జయంతి

తెలుగుదేశం ఆధునికపు కవితా పోకడలకు అలవాటు పడిన కాలమది. భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం, వచనకవిత్వం లాంటి ఎన్నో నూతన సాహిత్య ప్రయోగాలతో వర్ధిల్లుతున్న కాలంలో, ప్రాచీన కవితారీతులతో ప్రజలను మెప్పించిన కవి వానమామలై. అమూల్య సాహిత్య సంపదను తెలుగువారి కందించిన అద్వితీయ కవితా విశారదుడు, వాగీశ్వరీ మంత్ర సిద్ధిని పొందిన మహనీయుడు పుంభావ సరస్వతి వానమామలై వరదాచార్య. ఒక మహాకవి పోతన చరిత్రను మరోకవి గ్రంథస్థం చేయడం విశేషమే మరి. వానమామలై (1914–1984), 1914 ఆగస్టు 16న వరంగల్ జిల్లా మడికొండ గ్రామంలో వైఖానస బ్రాహ్మణుల పండిత కుటుంబంలో జన్మించారు. రైతు కుటుంబములో జన్మించిన వరదాచార్యులు ఏడవ తరగతి వరకు మాత్రమే చదివి ఎల్... సంస్కృతాంధ్ర సాహిత్యం, తార్కికం, వేదాంతం, వ్యాకరణాలను అభ్యసించారు. సంస్కృతం, తెలుగు, ఉర్దూ, హిందీ, ద్రవిడం, మరాఠీ, ఇంగ్లీషు భాషలలో పట్టు సాధించారు. హరికథాగానంలో ప్రావీణ్యతను సంతరించు కున్నారు. ఈయన అన్నలైన వానమామలై వేంకటాచార్యులు, వానమామలై లక్ష్మణాచార్యులు, వానమామలై జగన్నాథా చార్యులు కూడా సాహిత్యకారులే. కాళోజీ, పల్లా దుర్గయ్య, ఆచార్య బిరుదురాజు రామరాజువంటి సాహితీ దిగ్గజాలు మడికొండకే చెందిన వారేకాక, ఆయన ఆత్మీయులు కూడా. ఆయన సహజ పాండి త్యాన్ని గుర్తించిన అప్పటి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా నిజామాబాద్ జిల్లా దోమకొండ జనతా కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకుడిగా నియమించారు. తర్వాత ఆంధ్ర సారస్వత పరిషత్తు నుండి విశారద పట్టా పుచ్చుకున్నారు. విశారద పూర్తయ్యాక చెన్నూర్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యి 13 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా పనిచేసి 1972లో పదవీ విరమణ చేశారు. చెన్నూరులో వేదపాఠశాల నెలకొల్పారు. 1972లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పి.వి.నరసింహారావు శాసనమండలికి నామినేట్ చేయగా 1978 వరకు శాసనమండలి సభ్యుడిగా కొనసాగారు. 1968లో పోతన చరిత్రము గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ అవార్డు, 1971లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ విశిష్ట సభ్యత్వము, 1973లో కరీంనగర్ జిల్లా కోరుట్లలో భారతీ సాహిత్య సమితి వారిచే గండపెండేరం, స్వర్ణ కంకణం, రాత్నాభిషేకం,1976లో సంపూర్ణానంద సంస్కృత విశ్వ విద్యాలయం, వారణాసి వారిచే డి.లిట్ వాచస్పతి గౌరవ పట్టా పొందారు. అభినవ కాళిదాసు, మహాకవి శిరోమణి, ఆంధ్ర కవిత ఉత్ప్రేక్ష చక్రవర్తి, అభినవ పోతన, ఆంధ్ర కవివతంస, మధురకవి, కవి కోకిల, కవిశిరో వతంస తదితర బిరుదాంచితులైనారు. తెలంగాణ ప్రజలను జాగృతం చేసేందుకు హైదరాబాద్ రాజ్యంలో (తెలంగాణ) నిజాం నియంతృత్వ పాలనను వర్ణిస్తూ అనేక పాటలు, పద్యాలు రాశారు. పౌరాణికుడిగా ప్రదర్శనలు ఇచ్చారు. హరికథలు, పురాణాలు చెప్పారు. "పోతన చరిత్రము" వ్రాసి "అభినవ పోతన"గా వాసికెక్కిన వానమామలై తెలంగాణా కవులలో అగ్రగణ్యుడు, అపూర్వ సాహితీ దురంధరుడు.... దాశరథి కృష్ణమాచార్యులకు అతి సన్నిహితులు, ఆచార్య సి. నారాయణరెడ్డికి అత్యంత ఆప్తుడు, ఎన్నో గేయకృతులు, వ్యాసాలు, నాటకాలు, బుఱ్ఱకథలు ఎన్ని వ్రాసినా.. తెలుగు సాహిత్యంలో ఆయనకు సుస్థిర స్థానాన్ని సముపార్జించి పెట్టింది "పోతన చరిత్రము". మహాభాగవత కర్త మహాకవి బమ్మెర పోతన్న జీవిత విశేషాలను అద్వితీయ ప్రబంధంగా అందించిన ఘనత మన వరదన్నదే. అలా తెలుగు రచయితల సంఘం ఆయనకు "అభినవ పోతన" బిరుదునిచ్చి సత్కరించింది. ఆయన వరదన్న పుట్టి పెరిగింది మడికొండలోనే అయినా స్థిరపడింది తాత ముత్తాతల ఊరైన చెన్నూరు లోనే.'వరదన్నకు చిన్ననాటనే బాల్యగురువైన కాళోజీ రంగారావు శ్రీరామ తారక మంత్రోపదేశం గావించారు. మంథెనవాసి మేనమామ తిరువరంగం గోపాలాచార్యులు వాగీశ్వరి మంత్రోపదేశం చేయగా, ఖాజీపేట సమీపంలోగల మెట్టుగుట్టపై ఎనభైరోజులు కఠోరదీక్షతో ఉపాసించి వాణీ కటాక్ష వరసిద్ధిని పొందినట్లు చెపుతారు. ఇతని శత జయంతి ఉత్సవాలు 18-8-2011 నుండి 18-8-2012 వరకు జరిగాయి. ఈ సందర్భంగా అనేక సభలు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూర్ లోని జగన్నాథ ఆలయానికి ఎదురుగా ఉన్న స్థలంలో ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పారు. క్షయవ్యాధి పీడితుడై, ఊపిరి తిత్తులకు పది సార్లు శస్త్రచికిత్సతో ఒక ఊపిరితిత్తి తోనే కడదాకా జీవించి,1984, అక్టోబరు 30నఈ లోకాన్ని వీడి వెళ్లారు.


**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**


## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో

# 60కి చేరిన మృతులు

మరో 100 మందికి గాయాలైనట్లు సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడిరచారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు– భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడిరది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్‌వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడిరచారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు అధికారులు వెల్లడిరచారు.









**హైదరాబాద్, (నినాదం):** భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ప్రొఫెసర్ గుర్బక్ష్ సింగ్ మైదానంలో వైస్–ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.జె.రావు, డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, రిజిస్ట్రార్, అధికారులు, విద్యార్థులు, సిబ్బంది సమక్షంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైస్–ఛాన్సలర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం తెచ్చిన నాయకులకు, భారతదేశంలో మరియు విదేశాలలో అగ్రస్థానంలో ఉన్న విశ్వవిద్యాలయం యొక్క శ్రేష్ఠతకు పునాది వేసిన సంస్థాగత నాయకులకు ప్రొఫెసర్ బి.జె.రావు ఘనంగా నివాళులర్పించారు. భారతదేశం యొక్క 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, హైదరాబాద్ విశ్వవిద్యాలయం దాని విద్యా నైపుణ్యం, ఆవిష్కరణ, గత 50 సంవత్సరాలుగా, మా సంస్థ అభివృద్ధి చెందుతున్న మేధో మండలంగా రూపాంతరం చెందింది, సాధికారత, సమ్మిళితం , శ్రేష్ఠత సంస్కృతిని పెంపొందిస్తోంది. విద్యా విజయాలు మా పరిశోధన ప్రయత్నాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని అన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

## హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న హైదరాబాద్ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు, ఆచార్య విజయ్ కుమార్, ఆచార్య భూక్య తిరుపతి, ఆచార్య త్రివేణి, ఆచార్య లత తదితరులు పాల్గొన్నారు.







## టీ, కాఫీలు తాగేటప్పుడు వీటిని తింటున్నారా.. జాగ్రత్త..!



చాలా మంది టీ లేదా కాఫీ తాగేటప్పుడు లేదా తాగడానికి ముందు పలు రకాల స్నాక్స్ తింటుంటారు. వాటిల్లో రస్క్ కూడా ఒకటి. ఈ మధ్య కాలంలో ఇది చాలా పాపులర్ అయింది. ఇంట్లో లేదా బయట ఎక్కడ టీ, కాఫీ తాగినా స్నాక్స్ లాగా రస్క్‌లను తింటున్నారు. అయితే వాస్తవంగా చెప్పాలంటే ఇవి ఆరోగ్యానికి అసలు ఏమాత్రం మంచివి కావని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రస్క్‌లను తినడం వల్ల ఆరోగ్యానికి హాని జరుగుతుందని అంటున్నారు. వీటిని మైదా పిండి, చక్కెర, నూనె, ఈస్ట్, కోడిగుడ్లు, పాల పొడి వంటివి ఉపయోగించి తయారు చేస్తారు. అయితే రస్క్‌లు వాటిని తయారు చేసే విధానం వల్ల వాటిలో వాడే పదార్థాల్లో ఉండే పోషకాలను పూర్తిగా కోల్పోతాయి. ఈ క్రమంలో అలాంటి రస్క్‌లను తింటే తీవ్రమైన నష్టాలు ఉంటాయి.

**బరువు పెరుగుతారు..**
రస్క్‌లలో మైదా అధికంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. మైదాలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్ అసలు ఏమాత్రం ఉండవు. అందువల్ల మైదాతో తయారు చేసే రస్క్‌లను తింటే రక్తంలో షుగర్ లెవల్స్ అమాంతం పెరుగుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది అసలు ఏమాత్రం మంచిది కాదు. డయాబెటిస్ లేని వారికి కూడా రస్క్‌లను తరచూ తింటే డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కనుక వీటిని తినడం మానుకోవాలి. రస్క్‌లలో అధిక మొత్తంలో చక్కెర, హైడ్రోజినేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి హాని చేస్తాయి. అధికంగా బరువు పెరిగేలా చేస్తాయి. దీంతో బీపీ అధికమవుతుంది. గుండె జబ్బులు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. రస్క్‌లలో ఫైబర్ అసలే ఉండదు. ఇది జీర్ణ వ్యవస్థపై ప్రభావం చూపిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్దకం వంటి సమస్యలను కలగజేస్తుంది. రస్క్‌లలో ప్రోటీన్లు కూడా ఉండవు కనుక వీటిని తింటే రోజు మొత్తంలో ఇతర సమయాల్లో ఆకలి ఎక్కువ అవుతుంది. దీంతో ఆహారం అధికంగా తింటారు. ఇది బరువు పెంచేలా చేస్తుంది. కనుక రస్క్‌లకు దూరంగా ఉంటే మంచిది.

**షుగర్ వస్తుంది..**
రస్క్‌లను తరచూ తినే వారికి షుగర్ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని తింటే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అధికంగా పెరుగుతాయి. ఆ లెవల్స్‌ను తగ్గించేందుకు క్లోమగ్రంథి అధికంగా ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తూ ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. దీర్ఘకాలంలో ఇలాగే జరిగితే క్లోమ గ్రంథి ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కోల్పోతుంది. దీంతో షుగర్ లెవల్స్ అధికంగా పెరిగిపోయి డయాబెటిస్ వస్తుంది. అలాగే రక్తంలో ఇన్సులిన్ లెవల్స్ మరీ అధికంగా ఉంటే ఆహారం కొవ్వుగా మారుతుంది. దీన్ని శరీరం నిల్వ చేసుకుంటుంది. దీని వల్ల దీర్ఘకాలంలో ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. ఇన్సులిన్ ఉత్పత్తి సరిగ్గానే ఉన్నా కొవ్వు కారణంగా శరీరం దాన్ని సరిగ్గా వినియోగించుకోలేదు. దీంతో షుగర్ లెవల్స్ అంతకంతకూ పెరిగిపోతాయి. చివరకు డయాబెటిస్‌కు దారి తీస్తుంది. రస్క్‌లను తినడం వల్ల ఈ ప్రమాదం పెరుగుతుంది కనుక వీటిని తినడం మానేస్తే మంచిది.

**జీర్ణ సమస్యలు వస్తాయి..**
రస్క్‌లలో క్యాలరీలు అధికంగా ఉంటాయి. పిండి పదార్థాలు, చక్కెర. కొవ్వులు అధికంగా ఉంటాయి. కనుక తరచూ వీటిని తింటే శరీరంలో చేరే క్యాలరీలు పెరిగిపోతాయి. కొవ్వు అధికంగా పేరుకుపోతుంది. దీని వల్ల బరువు పెరుగుతారు. రస్క్‌లలో ఫైబర్ ఉండని కారణంగా అవి సులభంగా జీర్ణం కావు. దీని వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. కొందరికి పొట్టలో తరచూ విపరీతమైన అసౌకర్యం ఏర్పడుతుంది. రస్క్‌లను తింటే దీర్ఘకాలంలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం సైతం పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. రస్క్‌లను తినడం వల్ల పోషకాహార లోపం సంభవించే అవకాశాలు కూడా ఉంటాయని చెబుతున్నారు. కనుక వీటిని తినడం పూర్తిగా మానేస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు. ఎలాంటి రోగాలు రాకుండా ఉంటాయి.

## జామకాయతో అనేక లాభాలు..

అవని



జామకాయలు అంటే చాలా మంది ఇష్టంగానే తింటారు. కొందరు జామకాయలను తింటే కొందరు జామ పండ్లను తినేందుకు ఆసక్తిని చూపిస్తారు. జామకాయలు కొద్దిగా దోరగా, పులుపు, తీపి రుచుల కలయికలో ఉంటాయి. జామ పండ్లు తియ్యగా ఉంటాయి. జామ కాయలను లేదా పండ్లను వేటిని తిన్నా ఆరోగ్యకరమైన ప్రయోజనాలే కలుగుతాయి. జామకాయలను తినడం వల్ల లాభాలు కలుగుతాయని చాలా మందికి తెలుసు. కానీ రోజుకు ఎంత మోతాదులో వీటిని తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. అయితే ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. 100 గ్రాముల జామ కాయలు లేదా పండ్లను రోజూ తినవచ్చు. అంతకు మించితే జీర్ణ సమస్యలు వస్తాయి. ఇక జామకాయలను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. అనేక పోషకాలు మన శరీరానికి లభిస్తాయి.


**డయాబెటిస్ ఉన్నవారికి..**
జామకాయలు లేదా పండ్లను పోషకాలకు నెలవుగా చెప్పవచ్చు. వీటిల్లో మన శరీరానికి కావల్సిన అనేక విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే పోషకాహార లోపం తగ్గుతుంది. ఈ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను తగ్గేలా చేస్తుంది. రోగాలు రాకుండా చూస్తుంది. జామ పండ్లను తినడం వల్ల ఫైబర్ అధికంగా లభిస్తుంది. దీని వల్ల పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. షుగర్ ఉన్నవారికి జామ కాయలు ఎంతో మేలు చేస్తాయి. వీటిని తింటే షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. ఈ కాయల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగవు. పైగా ఈ కాయల్లో ఉండే ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. అందువల్ల జామకాయలను తరచూ తింటుంటే డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**
జామకాయల్లో పొటాషియం, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రిస్తాయి. రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఈ కాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న కారణంగా వీటిని తింటే చర్మం సంరక్షించబడుతుంది. సూర్యకాంతి నుంచి చర్మం సురక్షితంగా ఉంటుంది. ఆక్సీకిరణ ఒత్తిడి తగ్గిపోతుంది. ఫలితంగా వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మం యవ్వనంగా మారి కాంతివంతంగా కనిపిస్తుంది. జామకాయల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ కాయలను తింటే గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి.

**రోగ నిరోధక వ్యవస్థకు..**
జామకాయలను తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జామకాయలను తింటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. జామ కాయల్లో తెలుపు, పింక్ రంగులో ఉండే కాయలు ఉంటాయి. అయితే పింక్ రంగులో ఉండే కాయలను తింటే విటమిన్ ఎ అధికంగా లభిస్తుంది. ఇది కంటి చూపును మెరుగు పరచడంతోపాటు రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇలా జామ కాయలు లేదా పండ్లను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



## మీకు కిడ్నీ స్టోన్స్ ఉన్నాయా..
### అయితే ఈ ఆహారాలను తినండి..!



కిడ్నీలలో రాళ్ల సమస్య అనేది ఒకప్పుడు వయస్సు మీద పడిన వారికి మాత్రమే వచ్చేది. కానీ ఇప్పుడు యుక్త వయస్సులో ఉన్నవారికి కూడా కిడ్నీ స్టోన్లు వస్తున్నాయి. ఈ సమస్య వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. మద్యం అధికంగా సేవించడం, పొగ తాగడం, మాంసాహారాలను అధికంగా తినడం, నీళ్లను సరిగ్గా తాగకపోవడం, కూల్ డ్రింక్‌లను అధికంగా సేవించడం వంటి పలు కారణాల వల్ల చాలా మందికి కిడ్నీ స్టోన్లు వస్తుంటాయి. అయితే కిడ్నీ స్టోన్లు వచ్చినప్పుడు వాటిని తక్కువ సైజులోనే ఉన్నప్పుడు గుర్తిస్తే వాటికి శస్త్ర చికిత్స అవసరం ఉండదు. డాక్టర్లు ఇచ్చే మందులను క్రమం తప్పకుండా వాడితే స్టోన్లు వాటంతట అవే కరిగిపోతాయి. దీంతోపాటు నొప్పి కూడా తగ్గుతుంది. మూత్రం సాఫీగా జారీ అవుతుంది. అలాగే ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకుంటే ఈ సమస్య నుంచి త్వరగా బయట పడవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఈ పండ్లను తినాలి..**
కిడ్నీ స్టోన్ల సమస్య సహజంగా నీళ్లను సరిగ్గా తాగకపోవడం వల్ల వస్తుంది. నీళ్లను తగినంత మోతాదులో తాగకపోతే కిడ్నీల్లో వ్యర్థాలు పేరుకుపోతాయి. అవి దీర్ఘకాలంలో రాళ్లుగా మారుతాయి. అలా జరగకుండా ఉండాలంటే నీళ్లను తగిన మోతాదులో తాగాల్సి ఉంటుంది. దీంతో కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు ఎప్పటికప్పుడు బయటకు పోతాయి. స్టోన్స్ ఏర్పడకుండా ఉంటాయి. రోజుకు కనీసం 2 నుంచి 3 లీటర్ల నీళ్లను తాగితే అసలు కిడ్నీ స్టోన్లు రావని వైద్యులు చెబుతున్నారు. కనుక నీళ్లను తగినంత మోతాదులో తాగడం అలవాటు చేసుకోవాలి. అలాగే నిమ్మ జాతికి చెందిన పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ పండ్లలో సిట్రేట్ ఉంటుంది. ఇది కిడ్నీ స్టోన్లను కరిగించేందుకు సహాయం చేస్తుంది. కిడ్నీల్లో స్టోన్లకు కారణం అయ్యే కాల్షియం, ఆగ్జలేట్స్ వంటి వాటిని మూత్రం ద్వారా బయటకు పంపిస్తుంది. నిమ్మరసం, నారింజ, ద్రాక్ష, పైనాపిల్ వంటి పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. కిడ్నీ స్టోన్లను త్వరగా వదిలించుకోవచ్చు.

**వీటికి దూరంగా ఉండాలి..**
క్యాల్షియం అధికంగా ఉండే ఆహారాలను తినడం మానుకోవాలి. ఆగ్జలేట్స్ అధికంగా ఉండే ఆహారాలను కూడా తక్కువగా తినాలి. ఈ రెండు రకాల ఆహారాలను కలిపి తినకూడదు. ఇవి స్టోన్లు వచ్చేందుకు కారణం అవుతాయి. ఉదాహరణకు పాలకూర, టమాటాలను కలిపి తింటే వీటిల్లో ఉండే క్యాల్షియం, ఆగ్జలేట్స్ కారణంగా ఇవి కిడ్నీల్లో స్టోన్లు ఏర్పడేందుకు కారణం అవుతాయి. కనుక ఇలాంటి ఫుడ్ కాంబినేషన్లను మానేయాలి. వెన్న తక్కువగా ఉండే పాలు, పెరుగు, చీజ్ వంటివి తింటే వాటిల్లో ఉండే విటమిన్ డి శరీరంలో అధికంగా ఉండే క్యాల్షియంను శోషించుకునేలా చేస్తుంది. దీంతో ఎముకలు నిర్మాణమవుతాయి. ఎముకలు బలంగా ఉంటాయి. కిడ్నీ స్టోన్ల సమస్య ఉండదు. ఇక కొందరు క్యాల్షియం ట్యాబ్లెట్లను వాడుతుంటారు. కానీ ఇది డోసు మించితే స్టోన్స్ ఏర్పడే ప్రమాదం ఉంటుంది. కనుక డాక్టర్ చెబితే తప్ప ఈ ట్యాబ్లెట్లను వాడకూడదు.

**మాంసాహారం వల్ల..**
మాంసాహారం అధికంగా తినడం వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగిపోయి అది కూడా కిడ్నీ స్టోన్స్‌ను కలగజేస్తుంది. కనుక మాంసాహారాన్ని అధికంగా తినడం మానుకోవాలి. అందుకు బదులుగా పప్పు దినుసులు, శనగలు, బీన్స్, పచ్చి బఠానీలను తీసుకోవాలి. ఇవి కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా చూస్తాయి. ప్రోటీన్లను సైతం అందిస్తాయి. అలాగే టీ, కాఫీలను అధికంగా తాగడం వల్ల కూడా స్టోన్స్ వస్తాయి. కనుక రోజుకు 2 లేదా 3 కప్పులకు మించి టీ, కాఫీ తాగకుండా చూసుకోవాలి. ఫాస్ట్ ఫుడ్స్, ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, స్నాక్స్, శీతల పానీయాలను తీసుకోవడం మానుకోవాలి. ఇవన్నీ కిడ్నీలపై నెగెటివ్ ప్రభావాన్ని చూపిస్తాయి. స్టోన్స్ ఏర్పడేలా చేస్తాయి. ఇలా ఆహారాల విషయంలో మార్పులు చేసుకుంటే కిడ్నీ స్టోన్స్ ను సులభంగా కరిగించుకోవచ్చు. భవిష్యత్తులోనూ మళ్లీ ఇవి ఏర్పడకుండా ఉంటాయి.

## కరెంట్ బిల్ షాక్ కొడుతోందా..?

**ఈ సింపుల్ టిప్స్‌తో మస్త్ పైసలు సేవ్..**



రోజువారీ ఎలక్ట్రానిక్ ఉపకరణాలలో చిన్న మార్పులు పెద్ద పొదుపుకు దారితీస్తాయని చాలామందికి తెలియదు. ప్రస్తుతం భారీగా వస్తున్న కరెంట్ బిల్లులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే వారు ఉపయోగించే ఎలక్ట్రానిక్స్ పరికరాల్లో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా పెద్ద మొత్తంలో డబ్బు ఆదా చేసుకోవచ్చు. అది ఎలానో ఈ స్టోరీలో తెలుసుకుందాం.. గత కొంతకాలంగా పెరుగుతున్న విద్యుత్ బిల్లులతో ప్రజలు జేబులకు చిల్లులు పడుతున్నాయి. కరెంట్ బిల్స్ వెయ్యి దాటడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంది. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే కరెంట్ బిల్లు ఎక్కువ రాకుండా చేయవచ్చు. రోజువారీ ఎలక్ట్రానిక్ ఉపకరణాల్లో కొన్ని సాధారణ మార్పులు చేసుకోవడం ద్వారా డబ్బును ఆదా చేసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి నెలా 100 యూనిట్లకు పైగా కరెంట్ వినియోగాన్ని తగ్గించగలిగే కొన్ని చిట్కాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం..

**ఫ్యాన్ రీప్లేస్‌మెంట్‌తో 30శాతం ఆదా**
సాధారణంగా ఇళ్లలో సీలింగ్ ఫ్యాన్‌లు రోజుకు సుమారు 20 గంటల పాటు నడుస్తాయి. సాంప్రదాయ 80 వాట్స్ ఫ్యాన్‌లు నెలకు 48 యూనిట్ల విద్యుత్‌ను వినియోగిస్తాయి. కానీ ఆధునిక ఫ్యాన్‌లు అదే సమయం కోసం కేవలం 19 యూనిట్లను మాత్రమే ఉపయోగిస్తాయి. ఒక ఇంట్లో మూడు సాధారణ ఫ్యాన్‌లను మోడళ్లతో భర్తీ చేస్తే, నెలకు సుమారు 87 యూనిట్ల విద్యుత్ ఆదా అవుతుంది. ఫ్యాన్‌ల ప్రారంభ ఖర్చు ఎక్కువగా ఉన్నప్పటికీ, ఆరు నుంచి ఎనిమిది నెలల్లో విద్యుత్ పొదుపు ద్వారా ఆ పెట్టుబడి తిరిగి వచ్చేస్తుంది.

**లైట్లు:** చాలా ఇళ్లలో ఇప్పటికీ మాగ్నెటిక్ చోక్‌లతో కూడిన పాత 40వాట్స్ ట్యూబ్ లైట్లు ఉన్నాయి. వాటిని 18 వాట్స్ ట్యూబ్‌లైట్లతో భర్తీ చేస్తే.. ఒక్కో లైట్‌కు 22 వాట్స్ వినియోగం తగ్గుతుంది. రోజుకు 10 గంటలు పనిచేసే నాలుగు ట్యూబ్ లైట్లు ఉన్న ఇంట్లో ఈ మార్పు ద్వారా నెలకు దాదాపు 26 యూనిట్లు ఆదా అవుతాయి.

**వాటర్ మోటార్లు:** వాటర్ మోటార్లు, సరిగా నిర్వహించకపోతే అధిక విద్యుత్‌ను వినియోగిస్తాయి. వాటిని క్రమం తప్పకుండా శుభ్రం చేయడం, బేరింగ్‌లకు గ్రీజింగ్ చేయడం వంటి సాధారణ నిర్వహణ పనులు సామర్థ్యాన్ని పెంచుతాయి. తద్వారా నెలకు 10 యూనిట్లు ఆదా చేయవచ్చు. లీకేజీలు లేని ప్లంబింగ్‌ను నిర్ధారించడం వల్ల మోటారు రన్‌టైమ్ తగ్గి, వినియోగం మరింత తగ్గుతుంది.

**ఏసీ నిర్వహణ - స్టెబిలైజర్ల పట్ల జాగ్రత్తలు**
ఎయిర్ కండిషనర్ : డస్ట్ పేరుకుపోయిన ఏసీ కాయిల్స్ వల్ల విద్యుత్ వినియోగం 15శాతం వరకు పెరుగుతుంది. ప్రతి 15 రోజులకు కాయిల్స్‌ను శుభ్రపరచడం వల్ల వాటి సామర్థ్యం మెరుగవుతుంది. అలాగే ఉష్ణోగ్రతను 24 వద్ద సెట్ చేయడం ద్వారా అదనపు పొదుపు లభిస్తుంది.

**వోల్టేజ్ స్టెబిలైజర్లు:** ఆధునిక ఫ్రిజ్‌లు, టీవీలకు ఇన్‌బిలిటీ వోల్టేజ్ నియంత్రణ ఉంటుంది. దీంతో స్టెబిలైజర్లు అనవసరం. అయితే చాలామంది వీటిని ఉపయోగిస్తూనే ఉంటారు. నెలవారీ బిల్లుకు 30-45 యూనిట్లను ఎక్కువగా తీసుకొస్తాయి. ఈ చిన్న మార్పులను పాటించడం ద్వారా ఒక కుటుంబం నెలకు 150 యూనిట్లకు పైగా ఆదా చేయగలదని నిపుణులు అంటున్నారు. దీనివల్ల వార్షికంగా రూ.1,500 లేదా అంతకంటే ఎక్కువ ఆదా అవుతుంది. విద్యుత్ బోర్డు అధికారులు కూడా ప్రజలు తమ ఉపకరణాల వినియోగాన్ని ఒకసారి పరిశీలించుకోవాలని, చిన్నపాటి సర్దుబాట్లతో బిల్లు షాక్‌లను నివారించవచ్చని సూచిస్తున్నారు.

## ప్రధాని మోదీ రైతులకు బంపర్ గిఫ్ట్..




వాతావరణ మార్పు వంటి సవాళ్లను ఎదుర్కొంటూనే రైతులు కుటుంబాలు, వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పండించగలిగేలా సహజ, స్థిరమైన వ్యవసాయాన్ని శాస్త్రీయ పద్ధతిలో ప్రోత్సహించడం ఈ మిషన్ లక్ష్యం. ఈ మిషన్ కింద ప్రభుత్వం 10,000 బయో ఇన్‌పుట్ వనరుల.. దేశంలో సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చే వారం ఒక పెద్ద మిషన్‌ను ప్రారంభించబోతున్నారు. 7.50 లక్షల హెక్టార్ల భూమిలో స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, 1 కోటి మంది రైతుల ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుని రూ.2,481 కోట్ల కార్యక్రమాన్ని ప్రధాని మోదీ కొన్ని రోజుల్లో అధికారికంగా ప్రారంభించనున్నారు. ఒక సీనియర్ ప్రభుత్వ అధికారిని ఉటంకిస్తూ నివేదికలో వెల్లడైంది. ఈ పథకానికి నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ అని పేరు పెట్టారు. దీనిని ప్రభుత్వ థింక్ ట్యాంక్ నీతి ఆయోగ్ రూపొందించింది. ఈ మిషన్ వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కింద నడుస్తుంది. నివేదిక ప్రకారం.. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ.1,584 కోట్లు విరాళంగా ఇస్తుండగా, రాష్ట్రాలు రూ.897 కోట్లు విరాళంగా ఇస్తున్నాయి. ఇది ఆగస్టు 23న అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ కార్యక్రమానికి రైతుల నమోదు ఇప్పటికే ప్రారంభమైంది.

**ఈ రాష్ట్రాల రైతులకు ప్రయోజనం:**
నివేదిక ప్రకారం.. వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఈ పథకాన్ని రాబోయే రెండేళ్ల పాటు నిర్వహిస్తుంది. దీని తరువాత దాని విజయం, బడ్జెట్ కేటాయింపుల ప్రకారం దీనిని ముందుకు తీసుకెళతారు. వ్యవసాయ ఖర్చు, రైతుల రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించడం ఈ మిషన్ లక్ష్యం. ప్రారంభంలో సహజ వ్యవసాయం ఇప్పటికే ఆచరణలో ఉన్న ప్రదేశాలలో ఈ మిషన్ నిర్వహించనున్నారు. దీని కోసం గ్రామ పంచాయతీల మధ్య 15,000 క్లస్టర్‌లను విభజించారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కేరళ, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, జార?ండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు వంటి రాష్ట్రాల రైతులు ప్రారంభంలో దీని నుండి ప్రయోజనం పొందుతారు.

**ఎరువుల నుండి బ్రాండింగ్ వరకు బాధ్యత:**
వాతావరణ మార్పు వంటి సవాళ్లను ఎదుర్కొంటూనే రైతులు కుటుంబాలు, వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పండించగలిగేలా సహజ, స్థిరమైన వ్యవసాయాన్ని శాస్త్రీయ పద్ధతిలో ప్రోత్సహించడం ఈ మిషన్ లక్ష్యం. ఈ మిషన్ కింద ప్రభుత్వం 10,000 బయో ఇన్‌పుట్ వనరుల కేంద్రాలను సృష్టిస్తుంది. ఇక్కడ నుండి ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్న సహజ వ్యవసాయ ఎరువులు, ఇతర వస్తువులను రైతులకు సులభంగా పంపిణీ చేయవచ్చు. ఇది మాత్రమే కాకుండా రైతులకు సులభమైన, సరళమైన ధృవీకరణ వ్యవస్థను కూడా సిద్ధం చేస్తారు. బ్రాండింగ్ కోసం రైతులకు సాధారణ మార్కెట్ కూడా అందుబాటులో ఉంచనుంది. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా రియల్-టైమ్ జియోట్యాగింగ్, ఉత్పత్తుల పర్యవేక్షణ జరుగుతుంది.

## బ్యాంకింగ్ వ్యవస్థలో కీలక మార్పు!



భారత రిజర్వ్ బ్యాంక్ దేశ బ్యాంకింగ్ వ్యవస్థలో ఒక పెద్ద మార్పును ప్రకటించింది. ఇప్పుడు మీరు చెక్కు క్లియర్ కావడానికి రెండు రోజులు వేచి ఉండాల్సిన అవసరం లేదు. బదులుగా చెక్కు ప్రాసెస్ అవుతుంది. కొన్ని గంటల్లోనే మొత్తం ఖాతాకు బదిలీ చేస్తారు బ్యాంకు సిబ్బంది. చెక్ క్లియరింగ్ వేగాన్ని పెంచడం, ఇతర ఇబ్బందులను తగ్గించడం, అలాగే కస్టమర్లకు మెరుగైన అనుభవాన్ని అందించడం ఈ కొత్త వ్యవస్థ ఉద్దేశ్యం. ప్రస్తుతం చెక్ ట్రంకేషన్ సిస్టమ్ కింద చెక్కును ప్రాసెస్ చేయడానికి దాదాపు దాదాపు రెండు పని దినాలు పడుతుంది. కానీ ఆర్బీఐ ఇప్పుడు ఈ వ్యవస్థను బ్యాచ్ ప్రాసెసింగ్ నుండి రియలైజేషన్ తర్వాత సెటిల్‌మెంట్‌కు మారుస్తోంది. చెక్కు క్లియరింగ్ కోసం నిరంతర, రియల్ టైమ్ సెటిల్మెంట్ వ్యవస్థ అక్టోబర్ 4, 2025 నుండి అమలులోకి వస్తుంది. ఈ కొత్త వ్యవస్థ కింద బ్యాంకులు కస్టమర్ల నుండి స్వీకరించిన చెక్కులను స్కాన్ చేసి వెంటనే క్లియరింగ్ హౌస్‌కు పంపుతాయి. ఈ ప్రక్రియ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఒకే క్లియరింగ్ సెషన్‌లో నిర్వహిస్తారు.

**కొత్త వ్యవస్థ రెండు దశల్లో అమలు:**
ఈ కొత్త వ్యవస్థ రెండు దశల్లో అమలు చేయనున్నారు. మొదటి దశ అక్టోబర్ 4, 2025 నుండి జనవరి 2, 2026 వరకు ఉంటుంది. రెండవ దశ జనవరి 3, 2026 నుండి పూర్తిగా అమలులోకి వస్తుంది. మొదటి దశలో చెక్కును సమర్పించిన తర్వాత చెక్కు ఆమోదం అయ్యిందా లేదా తిరస్కరించిందా అని అదే రోజు సాయంత్రం 7 గంటలలోపు డ్రాయర్ బ్యాంక్ నిర్ధారించాలి. బ్యాంక్ సకాలంలో స్పందించకపోతే చెక్కు ఆమోదించబడినట్లుగా పరిగణిస్తారు.

**రెండవ దశలో 3 గంటల పరిమితి:**
జనవరి 2026 నుండి అమల్లోకి వచ్చే రెండవ దశలో డ్రాయర్ బ్యాంకులు ప్రతి చెక్కును కేవలం 3 గంటల్లోపు ధృవీకరించాలి. ఉదాహరణకు ఉదయం 10:30 గంటలకు చెక్కును అందిస్తే సంబంధిత బ్యాంకు మధ్యాహ్నం 1:30 గంటలకు దాని స్థితిని క్లియర్ చేయాలి. గడువులోపు నిర్ధారణ అందకపోతే చెక్కు స్వయంచాలకంగా అంగీకరిస్తారు.

**కస్టమర్లకు వెంటనే చెల్లింపు అందుతుంది:**
ఈ కొత్త వ్యవస్థ కింద క్లియరింగ్ హౌస్ చెక్కు నిర్ధారణ, సెటిల్మెంట్ సమాచారాన్ని పంపిన వెంటనే ప్రజెంటింగ్ బ్యాంక్ ఆ మొత్తాన్ని కస్టమర్ ఖాతాకు బదిలీ చేయాల్సి ఉంటుంది. ఎటువంటి భద్రతా ప్రమాదం లేనట్లయితే క్లియరెన్స్ తర్వాత ఒక గంటలోపు ఈ చెల్లింపు చేయడం తప్పనిసరి అని స్పష్టం చేసింది.

**బ్యాంకులకు కఠినమైన సూచనలు:**
ఈ మార్పు గురించి అన్ని బ్యాంకులు తమ కస్టమర్లకు స్పష్టమైన, సకాలంలో సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. అంతేకాకుండా బ్యాంకులు నిర్ణీత తేదీల కంటే ముందే కొత్త ప్రక్రియకు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయని నిర్ధారించుకోవాలి.

## నినాదం మార్కెట్

### కొత్తగా బైకులు, కార్లు కొనేవారికి ప్రభుత్వం షాక్



కొత్తగా వాహనాలు కొనేవారిపై తెలంగాణ ప్రభుత్వం అదనపు భారం మోపేందుకు సిద్ధమైంది. బైకులు, కార్లతో పాటు ఇతర ఖరీదైన వాహనాలపై లైఫ్ ట్యాక్స్‌ను పెంచింది. అటు ఫ్యాన్సీ నంబర్ల ఫీజును సైతం పెంచింది. లైఫ్ ట్యాక్స్ ఎంత పెంచింది..? ఎప్పటినుంచి అమల్లోకి అనే విషయాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.. తెలంగాణలో కొత్తగా వాహనాలు కొనేవారికి రాష్ట్ర ప్రభుత్వం ఒక పెద్ద షాక్ ఇచ్చింది. బైకులు, కార్లతో పాటు ఇతర ఖరీదైన వాహనాలపై లైఫ్ ట్యాక్స్‌ను భారీగా పెంచుతూ రవాణాశాఖ జీవోలను విడుదల చేసింది. ఈ పెంపుదల ఖరీదైన వాహనాలపై ఒకటి నుంచి ఆరు శాతం వరకు ఉండనుంది. పాత వాహనాలను ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు మార్చుకునే వారికి కూడా ఇదే విధమైన భారం పడనుంది.

**బైకులపై పెంపు**
ఇప్పటివరకు ద్విచక్ర వాహనాలకు రెండు శ్లాబులు ఉండగా, కొత్త నిబంధనల ప్రకారం అవి నాలుగు శ్లాబులుగా మారాయి. అయితే వాహనం ఎక్స్-షోరూమ్ ధర రూ. లక్ష లోపు ఉంటే ఎటువంటి అదనపు భారం ఉండదు. పాత నిబంధనల ప్రకారమే లైఫ్ ట్యాక్స్ చెల్లించాలి.
రూ. లక్ష దాటితే: ఎక్స్-షోరూమ్ ధర రూ. లక్ష దాటితే, అదనంగా 3 శాతం లైఫ్ ట్యాక్స్ చెల్లించాలి.
రూ. రెండు లక్షలు దాటితే: ఎక్స్-షోరూమ్ ధర రూ. 2 లక్షలు దాటితే, అదనంగా 6 శాతం లైఫ్ ట్యాక్స్ పెరుగుతుంది.
ఉదాహరణకు, రూ. 1.10 లక్షల ఎక్స్-షోరూమ్ ధర ఉన్న బైక్‌కు ఇప్పటివరకు రూ. 13,200 లైఫ్ ట్యాక్స్ కట్టాల్సి ఉండగా, ఇప్పుడు అది రూ. 16,500 అవుతుంది. అంటే అదనంగా రూ. 3,300 భారం పడుతుంది.

**కార్లు, జీపులపై అదనపు పన్ను**
కార్లకు కూడా లైఫ్ ట్యాక్స్ శ్లాబులను నాలుగు నుంచి ఐదుకు పెంచారు. రూ. 10 లక్షల లోపు ఎక్స్-షోరూమ్ ధర ఉన్న కార్లకు ఎలాంటి అదనపు భారం ఉండదు.
రూ. 20 లక్షలు దాటితే: ఒక శాతం అదనపు పన్ను.
రూ. 50 లక్షలు దాటితే: రెండు శాతం అదనపు పన్ను.
సంస్థలు, కంపెనీలకు చెందిన 10 సీట్ల లోపు వాహనాలపై కూడా పన్ను పెరిగింది. గతంలో రూ. 20 లక్షలకు పైగా ధర ఉన్న వాహనాలకు 20శాతం పన్ను ఉండగా, ఇప్పుడు రెండు శ్లాబులుగా మార్చారు:

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

## లెనిన్ నగర్ చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్ చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేసిన పలు విన్యాసాలు సాంస్కృతిక వేడుకలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లెనిన్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు తారా సింగ్, ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, బస్తీ పెద్దలు రాంరెడ్డి, పాఠశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ కోలా వెంకటేష్ ప్రభుత్వ పాఠశాలకు చేయూత

### అభినందనలు తెలిపిన పలువురు మేధావులు





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ వెంకటేశ్వర్ నగర్ కాలనీలోని నార్త్ సిటీ హై స్కూల్ కరస్పాండెంట్ కోలా వెంకటేష్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు 200 షీల్డ్ లను బహూకరించారు. వివరాల్లోకి వెళితే నార్త్ సిటీ హై స్కూల్ కరస్పాండెంట్ కోలా వెంకటేష్ బాల్యం నుండి సూరారం గ్రామములో తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకు, సూరారం కాలనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయా పాఠశాలల్లో నిర్వహించిన క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కావలసిన 200 షీల్డ్ లను ఆయన స్వయంగా బహుకరించారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వారి పాఠశాలల అభివృద్ధికి, వారి పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించుటకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ విజేతలకు బహుమతులు, షీల్డ్ లను అందజేయడం ఆనవాయితీ. కోలా వెంకటేష్ మొదటినుండి సామాజిక సేవా దృక్పథం అలవర్చుకోవడంతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించడం పరిపాటిగా మారింది. ఆయా పాఠశాలల్లో అవసరమైన సమయాలలో విద్యా వాలంటరీల నియమించుకొనుటకు కావలసిన ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు ఈ సంవత్సరం సూరారం గ్రామం, సూరారం కాలనీలోని ప్రభుత్వ పాఠశాలల క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కావలసిన మెమెంటోలు షీల్డ్ లను స్వయంగా కొనుగోలు చేసి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. కోల వెంకటేష్ ముదిరాజ్ ఔదార్యమును పలువురు విద్యాభిమానులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి

### రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ఏ దేశాభివృద్ధికైనా యువతే కీలకమని, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి అని, అదే స్ఫూర్తితో స్వార్థాన్ని వీడి దేశాభివృద్ధి కోసం ఆలోచించాలని, సహజ వనరులకు పుట్టినిల్లు అయిన మన దేశం ఎంతో గొప్పదని భారతదేశంలో పుట్టినందుకు మనమందరం గర్వించాలని రవికుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు వృధా కానివ్వమని, వారి త్యాగాల పునాదుల మీదనే మనం ఈ స్వాతంత్ర భారతవనిని నిర్మించుకుందామని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం కొండాపూర్, మాదాపూర్, వివేకానంద నగర్, కూకట్పల్లి, ఆల్విన్ కాలనీ హైదర్ నగర్, మియాపూర్, హఫీస్పేట్, గచ్చిబౌలి డివిజన్లో స్వాతంత్రపు వేడుకలు పాల్గొని నియోజకవర్గ ప్రజలకు , తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన స్వాతంత్ర్య పోరాటం కేవలం ఒక పోరాటం కాదని, అది లక్షలాది మంది జీవితాల త్యాగాల నుంచి పుట్టిన అద్భుతమైన చరిత్ర అని అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్లాల్ నెహ్రూ అనేక మంది త్యాగధనులను స్మరించుకుందామన్నారు. వారు మనకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అనే విలువలను ఇచ్చారని, వీరే కాదు అల్లూరి సీతారామరాజు వంటి మన తెలుగు గడ్డ వీరులు కూడా స్వాతంత్ర్య సమరంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా, ఓబిసి మోర్చా, యువ మోర్చా, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.











## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

### జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు

**కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరించిన వేం నరేందర్ రెడ్డి**

**రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 15 (నినాదం) :** రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి. ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. గ్రామాణాభివృద్ధి, అటవీ శాఖ, హౌసింగ్, సంక్షేమ శాఖలు, సివిల్ సప్లయ్, వైద్యఆరోగ్య శాఖ, విద్యాశాఖ, అగ్నిమాపక, ఐసిడిసి శాఖలు తయారుచేసిన శకలాలను తిలకించారు. పరిశ్రమలు, గ్రామాణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవన, పౌర సరఫరాలు, విద్యుత్ శాఖలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం పరిశీలించారు. ఉత్తమ సేవలు అందించిన జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సి.వెంకటేశం, కార్యాలయ సిబ్బంది అబ్దుల్ అజీజ్ (టైపిస్ట్), లియాకత్ అలీ (ఆఫీసు సబార్డినేట్), ఇతర జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పదవ తరగతి, ఇంటర్ లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, టీయూఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనకు రూపకల్పన చేసింది : ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు**

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు15,(నినాదం):** జిల్లా కలెక్టరేట్ లో 79వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు( పబ్లిక్ అఫైర్స్) డాక్టర్. కె. కేశవరావు పాల్గొని జాతీయ జెండా ను ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ వేడుకలలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి, డిసిపి కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు వారి జీవితాలను పణంగా పెట్టారని, వారి కుటుంబాలకు కృతజ్ఞతలతో జోహార్లు అర్పించారు. ఆ త్యాగఫలంతో స్వాతంత్ర్యం సిద్ధించింది అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును ఆయన వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను సందేశం ద్వారా వివరించారు. ఈ వేడుకలలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు జానాభాయ్ ని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశరరావు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు శాలువ కప్పి పూల బోకేతో సత్కరించారు. అనంతరం వేడుకలలో వివిధ శాఖల స్టాళ్ళ లో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (సెర్ప్), విద్యుత్ శాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఇందిర మహిళా శక్తి వారిచే, గృహనిర్మాణ సంస్థ, పాఠశాల విద్యాశాఖ, సమగ్ర సంస్థ వారిచే ఏర్పాటు చేసిన స్టాళ్ళను డిసిపి కోటిరెడ్డి అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా , విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించారు. అలాగే జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు ఉద్యోగులకు డిసిపి కోటిరెడ్డి అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా విజయేందర్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, డిఇఓ విజయకుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, ఇంచార్జ్ డిఆర్డిఓ పిడి కాంతమ్మ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గౌరిఉమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

**అంబర్‌పేట్ హెడ్ క్వార్టర్స్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన సీపీ సుధీర్‌బాబు**

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఆగస్టు15,(నినాదం):** తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు సిపి సుదీర్ బాబు అన్నారు. అంబర్పేట హెడ్ క్వార్టర్ లో 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివర్ణ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రజలకు రక్షణగా పోలీసులు నిలుస్తున్నారని వారి త్యాగాలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎల్బి నగర్ ప్రవీణ్ కుమార్ , ఎస్వోటి డీసీపీ రమణ రెడ్డి, ట్రాఫిక్ ట్రాఫిక్ డీసీపీ 1 మనోహర్, ట్రాఫిక్ డీసీపీ 2 శ్రీనివాసులు, వుమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా రాణి, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యాంసుందర్, అడిషనల్ డీసీపీలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

**జెండా ఆవిష్కరించిన ప్రొఫెసర్ డీ.ఎస్. రావు**

**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 15 (నినాదం):** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని గాంధీజీ విగ్రహం వద్ద 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా, దేశభక్తి స్ఫూర్తితో నిర్వహించారు. ఉదయం 8.50 గంటలకు ఆరంభమైన ఈ వేడుకలలో పలువురు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శుభ సందర్భంగా, గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు జాతీయ జెండాను ఎగురవేసి, దేశ నిర్మాణంలో విద్యా సంస్థల పాత్రను ప్రతిబింబిస్తూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ క్యాడెట్లు, విశ్వవిద్యాలయ భద్రతా సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావాన్ని ప్రదర్శించేలా కవాతు నిర్వహించారు.

**నాచారంలో..**





**నాచారం, ఆగస్టు 15 (నినాదం) :** కాప్రా ప్రెస్ క్లబ్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. మీర్పేట్ - హెచ్‌బి కాలనీ డివిజన్ వార్డు కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్. నాచారం డివిజన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో పాల్గొని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ జాతీయ జెండాను ఎగరవేశారు. మల్లాపూర్ డివిజన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి.

**సరస్వతినగర్ కాలనీలో..**



**మహేశ్వరం, ఆగస్టు 15( నినాదం):** సరస్వతి నగర్ కాలనీ అధ్యక్షులు ఆర్. మెగా రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన మహనీయులను స్మరించారు. ఈ కార్యక్రమంలో గోవింద్ సాగర్, రామ్ రెడ్డి, జీవన్ గౌడ్, కృష్ణా రెడ్డి, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్, మహేష్, మధుసూదన్ రావు, శంకర్ రావు, శ్రీనివాస్ రావు, రవి, చెన్నా రెడ్డి, నిర్మల్ రావు, వేణు గోపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గోవర్ధన్, రాకేష్, డబ్బి, లలిత్ మరియు కాలనీ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

**మారుతీ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..**



మారుతీ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని లైబ్రరీ భవనం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కందుకూరు సుధాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోట కృష్ణదొర, కోశాధికారి సామ శ్రీధర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సుఖజీవన్ రెడ్డి, సద్ది మల్లా రెడ్డి, తిరుపతి రెడ్డి, నాగపురి నర్సింహ చార్యులు, అలాగే జనార్దన్ రెడ్డి, మణికొండ రమేష్ కుమార్, సామ కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి తదితర కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు.

**జాతీయ జెండా ఆవిష్కరించిన నార్ల సురేష్..**



**అల్వాల్, ఆగస్టు 15 (నినాదం) :** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలో సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుక ఘనంగా జరుపుకున్నారు సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నార్ల సురేష్ మాట్లాడుతూ మన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సమాజ శ్రేయస్సుకై మా వంతుగా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, జితేందర్, శంకర్ రెడ్డి, డప్పు రాజు, జావిద్, మహేష్, పవన్, ప్రశాంత్ రెడ్డి, సతీష్, విజయ్, అంజిరెడ్డి, ధనరాజ్, వెంకటేష్ ,బి ఆర్ ఎస్ నాయకులు సురేష్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

**కిడ్డోస్ కింగ్ డమ్ ప్రీస్కూల్లో..**



**అల్వాల్, ఆగస్టు 15 (నినాదం):** అల్వాల్ పట్టణ పరిధి వెంకటాపురంలోని కిడ్డోస్ కింగ్ డం ప్రీస్కూల్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, టీచర్స్, పిల్లలు పాల్గొన్నారు.

**స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీ ఈటెల**



**అల్వాల్, ఆగస్టు 15 (నినాదం):** మచ్చ బొల్లారం డివిజన్ స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాణిక్య రెడ్డి, మహిపాల్ రెడ్డి, డి.వెంకటేష్, మల్లికార్జున్, శ్రీనివాస్, మోయి సుజాత, కర్ణ శ్రీ, అజయ్ రెడ్డి, కాలిని ప్రెసిడెంట్ కిషన్ గౌడ్ పాల్గొన్నారు

**స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం):** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గాజులరామారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలు మెట్ గానిగూడా, పెద్దమ్మ నగర్,హెచ్ఐఎల్ కాలనీ, మారుతి నగర్, మల్లికార్జున్ నగర్, రుడమేస్త్రి నగర్ బి కాలనీలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఫ్యాక్స్ డైరెక్టర్ పర్వ శ్రీనివాస్ యాదవ్ హాజరై జాతీయ జెండాలు ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

**కార్పొరేషన్ కార్యాలయంలో..**



**జవహర్‌నగర్, ఆగస్టు 15 (నినాదం ):** స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు వారి జీవితాలను పణంగా పెట్టారని వారికి కృతజ్ఞతలతో జోహార్లు అర్పించాలని వారి కృషివల్లే స్వాతంత్రం సిద్ధించుకున్నామని ప్రత్యేక అధికారి మంగతాయారు పేర్కొన్నారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రత్యేక అధికారి అలివేలు మంగతాయారు హాజరై జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు సజావుగా అమలవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ ఎన్. వసంత, మున్సిపల్ డి ఈ మాధవాచారి, మున్సిపల్ మేనేజర్ నాగేష్ బాబు, ఆర్వో వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అకౌంటెంట్లు, వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ ఎస్‌పిఆర్ గ్లోబల్ స్కూల్లో.. అంబరాన్నంటిన స్వాతంత్ర్య వేడుకలు







**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామరం డివిజన్ చిత్తారమ్మ దేవి నగర్ శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు అంబరానంటాయి. ఈ వేడుకలకు కొత్తగూడెం డి ఎం అండ్ డి హెచ్ ఓ డాక్టర్ సుకృత ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల చైర్మన్ పున్నారెడ్డి తో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో భాగంగా పాఠశాల చిన్నారులు, విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్ ఫాస్ట్ ,పిరమిడ్స్, మార్షల్ ఆర్ట్స్, చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్ వేడుకలతో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు త్రివర్ణ పతాకాన్ని తమ భుజాలపై మోస్తూ ఎంతో ఉత్సాహంగా మేరా భారత్ మహాన్ అంటూ భారత మాత గొప్పతనాన్ని వాడ వాడల ప్రచారం సాగిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డి ఎం డి హెచ్ ఓ డాక్టర్.సుకృత మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల త్యాగనిరతిని కొనియాడారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అన్నారు. గాంధీజీ కలలు కన్న స్వాతంత్ర్యాన్ని మనమందరం సరైన రీతిలో ఆస్వాదిస్తూ భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు. మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉంటూ టెక్నాలజీను సరైన రీతిలో ఉపయోగించుకోవాలని చిన్నారులకు హిత బోధ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి పున్నారెడ్డి, శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ చైతన్య పున్నారెడ్డి , ప్రధానోపాధ్యాయులు దాసరి గ్లోరీ విల్సన్, ఉపాధ్యాయులు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిరి ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో..



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ హెూమ్ జెండా వద్ద ఉన్న సిరి ఫీచర్ కిడ్స్ విద్యాసంస్థల్లో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలు సందర్భంగా పాఠశాల చైర్మన్ కృష్ణారెడ్డి దంపతులు జాతీయ జెండాను ఎగురవేసి, వందన సమర్పణ చేసి జాతీయ గీతాలాపన ఆలపించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సిరి ఫీచర్ కిడ్స్ పాఠశాలలో చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో.. ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






### ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం):** సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని టివిఆర్ మోడల్ హై స్కూల్ అనుబంధ సంస్థ అయిన ఎస్ఆర్ నాయక్ నగర్ లోని సత్యవాణి విద్యానికేతన్ పాఠశాలల్లో పివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకలలో భాగంగా టీవీఆర్ మోడల్ హై స్కూల్ కు రిటైర్డ్ ప్రిన్సిపాల్ మురళీధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ జెండాని ఎగరవేశారు. ఎస్ ఆర్ నాయక్‌నగర్‌లోని సత్యవాణి విద్యా నికేతన్ హై స్కూల్ లో దీక్ష జూనియర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ సూరా రవి చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా టివిఆర్ మోడల్ హైస్కూల్లో పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక వేడుకలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రమశిక్షణతో కూడిన విద్య తోపాటు దేశభక్తిని పెంపొందించుకోవాలని తెలిపారు. పోరాట ప్రతిమను, పట్టుదలను, క్రమశిక్షణ తో భవిష్యత్తులో ఉత్తములుగా ఎదగాలని కోరారు. బానిస సంకెళ్ళ నుండి విముక్తి కలిగించిన అమర వీరులకు జోహార్లు అందజేశారు.టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ టి కోటిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి లు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయరాజు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో స్వాతంత్ర్య సంబురాలు



**కరీంనగర్, ఆగస్టు 15(నినాదం):** భారతదేశ చారిత్ర విశిష్టమైనదని ఎన్నో చరిత్రలకు నిలయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని వివిధ అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వేడుకగా నిర్వహించినటువంటి స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి భరతమాత, మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మన దేశ నాయకులు మనకు అందించినటువంటి స్వాతంత్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని నిలవాలని వారు తెలిపారు ముఖ్యంగా మన దేశం నేటి పోటీ ప్రపంచంలో ప్రపంచంలోని అగ్రదేశాలకు దీటుగా అభివృద్ధి సాధిస్తున్నదని ముఖ్యంగా దేశానికి వెన్నెముకగా వ్యవహరిస్తున్నటువంటి సైనిక రంగంలో భారత్ పైచేయి సాధిస్తున్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని విద్యార్థులకు తెలియజేశారు. స్వాతంత్ర సమరయోధుల నుండి మనం నేర్చుకున్నటువంటి విషయాలను తూ.చ. తప్పకుండా అమలు పరిచి అభివృద్ధి వైపు పయనించాలని సూచించారు. విద్యార్థులందరూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా వ్యవహరిస్తూ కష్టపడుతూ లక్ష్యాలను సాధించి సమాజంలో అత్యుత్తమ జీవితాన్ని కొనసాగించాలని కోరారు. భారతదేశంలో ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ సారథ్యంలో అనేక విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని ముఖ్యంగా వ్యవసాయ రంగంలో సాంకేతిక రంగంలో అనేక విప్లవాలు చోటు చేసుకుంటున్నాయని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి చేయూతనిచ్చి అత్యుత్తమ పౌరులుగా ఖ్యాతి గడించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎనలేని అభివృద్ధి సాధిస్తున్నదనీ ముఖ్యంగా వ్యవసాయ రంగంలో, ఉపాధి రంగంలో అభివృద్ధి గణనీయంగా సాధిస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని చెప్పారు. యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని అద్భుతమైన జీవితాన్ని కొనసాగించాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి నైతిక విలువలతో విద్యనందించడం జరుగుతున్నదని తెలుపుతూ చక్కటి ప్రణాళికలను అమలు పరచడం ద్వారా నేడు దేశవ్యాప్తంగా ప్రముఖ విద్యా సంస్థల్లో విద్యార్థులు సీట్లను సాధిస్తున్నారని ప్రశంసించారు. దేశ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మరియు మతసామరస్యాన్ని పెంపొందించి శాంతిస్థాపనకై ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషిచేసి సమాజానికి వెన్నుదన్నుగా ఉండాలని కోరారు. వేడుకలలో భాగంగా చిన్నారులు వివిధ దేశ నాయకుల వేషధారణలో విచ్చేసి ప్రాంగణానికి వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి



**జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ఎడ్యుకేటర్ గా విధులు నిర్వహిస్తున్న అడిదెల మోహన్ రెడ్డి 79 వ స్వాతంత్ర దినోత్సవవేడుకల సందర్భంగా కరీంనగర్ జిల్లా వైద్యఆరోగ్య శాఖాధి కారి డాక్టర్ వెంకటరమణ చే జిల్లా ఉత్తమ హెల్త్ ఎడ్యుకేటర్ గా అవార్డు ప్రశంసా పత్రం ను అందుకున్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సముచితపాలన, మంచి క్రమశిక్షణ తో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై జమ్మికుంట మండల గ్రామీణ మరియు పట్టణ ప్రజలకు పాఠశాలలు, కళాశాలలవిద్యార్థులకు అవగాహన కల్పిస్తూ,వారు చైతన్య వంతులు కావడానికి అందించిన విశిష్ట సేవలను గుర్తించిన జిల్లా అధికారులు ఉత్తమ జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ అవార్డు ప్రశంసా పత్రం ను ప్రధానం చేసినారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామ నివాసి. గత 35 సంవత్సరాలుగా వైద్య ఆరోగ్య శాఖలో మల్టీ జోన్ వన్ లో వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలలో వివిధ హోదాలలో డ్యూటీ పరంగా భాధ్యతయుతంగా పనిచేసి ఉన్నతాధికారుల మన్నన లను పొంది ఉత్తమ అవార్డులను అందుకున్నారు...స్వాతంత్య్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అవార్డు రావడం పట్ల డిప్యూటీ డి యం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సన జావేరియా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వైద్య సిబ్బంది మోహన్ రెడ్డిని అభినందించినారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు కోలకాని రాజు మాట్లాడుతూ, 79 సంవత్సరాలు దేశానికి స్వతంత్రం వచ్చి అయినప్పటికీ ఇంకా దేశం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని భారత ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో దూసుకు వెళ్తుందని రాబోయే రోజుల్లో కూడా బిజెపి ఆధ్వర్యంలో దేశ భవిష్యత్తు మారబోతుందని తెలిపారు. ఈసందర్భంగా కొలకాని రాజు బిజెపి పార్టీ ఆఫీసు ముందు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్ పంపిణీ చేశారు, ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకూర్, కైలాసకొటి గణేష్, రమారెడ్డి, అప్పం మధు, పల్లపు రవి, మోతె స్వామి, బచ్చు శివన్న, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, రాకేష్ ఠాకూర్, మోడం రాజు, బల్సుకూరి రాజేష్, రాము, ఆకుల పోచయ్య, కొలకాని అరవింద్, యాంసాని సమ్మయ్య, విజిగిరి రవిందర్, తాటికంటి మల్లేష్, నాగపురి విజయ్, మాదరి శంకర్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ



**కరీంనగర్, ఆగస్టు 15(నినాదం):** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా, నేడు కరీంనగర్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ వేడుకలో తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ, కరీంనగర్ జిల్లా మెంబెర్ పడాల రాహుల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంలో పడాల రాహుల్ మాట్లాడుతూ, మన దేశం స్వేచ్ఛ కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను ఎల్లప్పుడూ స్మరించుకోవాలి. వారి త్యాగాలు మనకు ప్రేరణగా, వారి విలువలు మనకు మార్గదర్శకంగా ఉండాలి. దేశ అభివృద్ధి, ప్రజల ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. డీటీసీ పురుషోత్తం , డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి , ఏఎంవిఐ స్రవంతి ఆర్టిఓ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వాడ వాడలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం):** 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జమ్మికుంట పట్టణంలోని పలు వార్డుల్లో ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి 16 వ వార్డులో 79వ, స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొ ని వడ్డెర సంఘం నాయకుడు పల్లపు తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ జెండా ఆవిష్కరించి ఘనంగా జెండా పండుగ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొట్లాడు తెచ్చుకున్న స్వతంత్ర దేశంలో మహాత్మా గాంధీ చూపిన దారిలో నడుస్తూ ముందుకు పోవాలని ముఖ్యంగా నేటి యువత గాంధీజీ సిద్ధాంతాలను పాటించాలని హింసతో సాధించేది ఏమీ లేదని అహింసతోని ఏదైనా సాధించవచ్చును అని మహాత్మా చూపిన బాటలో అందరం నడవాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.

**ఎస్టి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల ఎస్టీ కాలనీలో ఎరుకల కులస్తులు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎరుకల కులస్తులు తమ జీవనాధారమైన మందుల పెంపకం పైనే ఆధారపడి జీవిస్తున్నారని గత ప్రభుత్వాలు వారిని పట్టించుకున్న పాపాన పోలేదని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెనుకబడిన కులానికి చెందిన ఎరుకలకు సరైన న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎరుకల కులస్తులను సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇస్తూ వారి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎరుకల కులస్తులు కుల పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు సమ్మిరాజు, పల్లపు రవి,పల్లపు చిన్న వెంకటయ్య, ధ్యరంగుల నర్సయ్య, పల్లపు ప్రసాద్,పల్లపు సాంబశివ, పల్లప్ కుమార్, ఆలకుంట రాజు, పల్లపు రాజశేఖర్, వల్లెపు సాలయ్య, పల్లపు శ్రీధర్, పల్లపు మహేష్, పల్లపు తిరుపతి, ధ్యరంగుల కృష్ణ,పల్లపు సతీష్, పల్లపు రాకేష్, పల్లపు ఈశ్వర్, గండికోట పెద్ద సమ్మయ్య, పల్లపు కుమార్,పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరించిన దేవస్థానం చైర్మన్ రామారావు



**జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం):** అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లంద కుంట సీతారామచంద్ర స్వామి దేవస్థా నంలో శుక్రవారం, 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తితో మన దేశానికి స్వాతం త్రం వచ్చిందని, ఎందరో త్యాగాలు. ఎన్నెన్నో పోరాటాల ఫలితమే ఈ రోజు మనం అనుభవిస్తోన్న స్వాతంత్ర్య ఫలాలు అన్నారు. భారతీయతని భాధ్యతగా ఇచ్చింది నిన్నటి తరం భారతీయతని బలంగా మార్చుకుంది నేటి తరం భారతీయతని సందేశంగా పంపుతాం మనం తరం తరం సమరయోధుల త్యాగఫలమే మన స్వేచ్ఛా స్వాతంత్ర్యం. దేశ ప్రజల ఆత్మ గౌరవమై ఎగిరే మువ్వన్నెల జెండాకి నా సెల్యూట్ అని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావులను స్మరించుకుంటూ ప్రజలందరికీ.. 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్, ధర్మకర్తలు పరమేష్, గోపాల్, కిషన్ రెడ్డి,రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గంగుల కమలాకర్



**కరీంనగర్, ఆగస్టు 15(నినాదం):** స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రోజున కరీంనగర్ పట్టణంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించిన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్. మొదటగా బిఆర్టియు ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పరిషత్ ఎదురుగా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి చింతకుంట లో గల బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావుతో కలిసి జెండాను ఎగురవేసి వందనం చేశారు. తదనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి... మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ,భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయిందని ఇన్ని సంవత్సరాల స్వతంత్ర భారతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం ఒక మైలురాయని.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదని.. భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని.. దానికి ముఖ్య కారకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, వారు చేపట్టిన ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. ప్రభుత్వాలు ఏవైనప్పటికీ రాష్ట్ర ప్రజల క్షేమం కోసం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా ఉండాలని ఆకాంక్షిస్తూ .. భారతదేశ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు , బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి అవార్డుకు ఎంపికైన ఫైర్ మాన్ గోపాల్ రెడ్డి



**జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం) :** జమ్మికుంట అగ్నిమాపక కేంద్రంలో పనిచేస్తున్న లీడింగ్ ఫైర్ మాన్ బి రెడ్డి గోపాల్ రెడ్డి రాష్ట్రపతి మెడల్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భం గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇచ్చే ప్రశంసా పత్రం కు ఎంపిక కావడం జరిగింది. 33 సంవత్సరా లుగా అగ్నిమాపక కేంద్రంలో ఉత్తమ సేవలు అందించడంతో గతంలో తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ సేవా పథకాన్ని సైతం అందజేయడం జరిగింది. వివిధ రకాల ప్రమాదాలు జరిగినప్పుడు రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా కాపాడడంతో రాష్ట్రపతి అవార్డుకు ఎంపిక చేశారు. అక్టోబర్ మాసంలో రిటైర్ కానున్నట్లు తోటి సిబ్బంది పేర్కొన్నారు. రాష్ట్రపతి అవార్డుకు ఎంపిక కావడం పట్ల జిల్లా అధికారి శ్రీనివాస్ రెడ్డి తోపాటు సిబ్బంది అభినందించారు.

## సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి వుంది

మనం సాధించుకున్న స్వాతంత్ర్యానికి అర్థం, పరమార్థం చేకూర్చే ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం.అన్నారు.70 ఏళ్లుగా పిడిఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. అన్నారు రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా. భావోద్వేగం. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాల్కై వెంటాడుతున్నా. రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. పరిమితులు లేకుండా ప్రతి రైతుకు ఈ పథకం కింద సాయం చేశాం. జూన్ 16న ప్రారంభించి కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల, 11 వేల, 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. అవన్నీ శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించింది. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి గ్రూప్- 1 లో 15, గ్రూప్-2 లో 18, గ్రూప్ -3 లో 26 కులాలను చేర్చాం. ఆరోగ్య శ్రీ కాంగ్రెస్ బ్రాండ్ స్కీం. మసకబారిన ఈ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం.ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మీ పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు ఆదా అయ్యింది. యువతను రక్షించుకుంటేనే తెలంగాణకు భవిత. యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం టీజీపీఎస్సీని సంస్కరించాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండిరగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నాం. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది. ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047'. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్ 2047 ఉంటుంది. జిల్లాలో 9 డిసెంబర్ 2023 న ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని ఇప్పటి వరకు 4 కోట్ల 97 లక్షల మంది మహిళలు వినియోగించుకున్నారు. తద్వారా 208 కోట్ల 57 లక్షల రూపాయల లబ్ది పొందారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మన జిల్లాలో ఒక లక్షా 57 వేల 120 లబ్దిదారులకు ఇప్పటి వరకు 6 లక్షల 33 వేల 737 గ్యాస్ సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేయడం జరిగింది. ఇందుకు గాను 19 కోట్ల 59 లక్షల రూపాయల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం భరించింది. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికి జీరో బిల్లులు జారీ చేస్తోంది. తద్వారా జిల్లాలో ఒక లక్షా 58 వేల 875 సర్వీసులకు గాను 6 కోట్ల 94 లక్షల 24 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది.జిల్లాలో 622.06 కోట్ల రూపాయల రుణమాఫీ చేసి 79 వేల 541 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. 'రైతుభరోసా" పథకం ద్వారా వానా కాలం సీజన్ ప్రారంభంలోనే ఒక లక్షా 90 వేల 186 మంది రైతులకు 206 కోట్ల 62 లక్షల 96 వేల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల ఉచిత వైద్య సేవలు వినియోగించుకొనేలా ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నాం.

# నిరుపేదల పక్షపాతి.. మక్కాన్ సింగ్

**కార్యకర్తలకు భరోసా.. ప్రణవ్ బాబు**

**యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు**

**స్పందన శరణాలయంలో ఘనంగా నాయకుల పుట్టినరోజు వేడుకలు**




**జమ్మికుంట, ఆగస్టు 15 (నినాదం):** నిరుపేదల పక్షపాతిగా రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ పనిచేస్తున్నారని, హుజూరాబాద్ నియోజకవర్గంలోని కార్యకర్తలకు అండగా ప్రణవ్ బాబు ఉంటున్నారని కరీంనగర్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు అన్నారు. జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాధ శరణాలయంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మరియు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు అన్నదానము చేయడంతో పాటు స్వీట్, ఫ్రూట్స్ నోట్స్ బుక్కు లు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం నాగ రాజు మాట్లాడుతూ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, ప్రణవ్ బాబు పేదల పక్షాన ఉంటూ యువతకు విద్యార్థులకు రైతులకు సంబంధించిన ప్రతి సమ స్యను తెలుసుకొని పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఈ ఇద్దరు నేతలు రాష్ట్రస్థా యిలో ఉన్నత పదవులను అధిరోహించడంతో పాటు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండా లని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ,మండల అధ్యక్షులు వీరమనేని పరిసరాములు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ,మాజీ ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ దేశిని కోటి, మాజీ సర్పంచ్ పొన్న గంటి మల్లయ్య, మార్కెట్ డైరెక్టర్లు గడ్డం దీక్షిత్, తాళ్లపల్లి శ్రీనివాస్, ఎగ్గటి సదానందం, మునుపటి సూర్య, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్, మండల అధ్యక్షురాలు తోట స్వప్న ,యూత్ కాంగ్రెస్ కార్యదర్శులు మహమ్మద్ సజ్జు, గంగారపు మహేష్, పంజాల అజయ్, నాయకులు కుమార్ ,శ్రీనివాస్ యాదవ్, అంబాల రజనీకాంత్, బుర్ర కుమార్, జంపన్న, పాతకాల అనిల్, సాగర్ల మహేష్, పాతకాల ప్రవీణ్ ,ప్రతాప్, పిడుగు భాగ్య, గురుకుంట్ల అంజి ,పర్లపల్లి అభిలాష్, అనిల్, రాకేష్ ,వెంకటేష్ తో పాటు నాయకులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఆగస్టు 15(నినాదం):** స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కరీంనగర్ క్లబ్ లోనూ జెండా ఎగురవేశారు. కలెక్టరేట్లో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఖాలీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాహసానికి దక్కిన ఉత్తమ గౌరవం



**ప్రాణాలు తెగించి విద్యుత్ పునరుద్ధరణ చేసిన విద్యుత్ సిబ్బందిని అభినందించిన మంత్రి పొన్నం**

**స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్న సిబ్బంది**

**హుస్నాబాద్ ఆగస్టు 15 (నినాదం):** ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణ ముఖ్యంగా భావించి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే తమ ప్రాణాలను పణంగా పెట్టి చెరువులో దిగి భారీ వర్షంతో సైతం విద్యుత్ పునరుద్ధరణ చేసిన విద్యుత్ సిబ్బందిని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. గత వారం క్రితం హుస్నాబాద్ నియోజకవర్గంలోని కొహెడ మండలం నాగసముద్రాల చెరువులో 11 కెవి విద్యుత్ తీగలు తెగిపోవడంతో లైన్మెన్ హైముద్దీన్ అసిస్టెంట్ లైన్మెన్ తో కలిసి చెరువులో దిగి మరమ్మత్తులు చేశారు. ఇలాంటి సాహసోపేతంగా చేసినటువంటి విద్యుత్ పునరుద్ధరణ చేసిన హైమోద్దీన్ ను తన సిబ్బందిని అభినందించి సిద్దిపేటలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రశంసా పత్రాన్ని అందించారు. అనంతరం విద్యుత్ సిబ్బందిని అభినందించారు.

## ప్రజా ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాల అమలు

**ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు .!**

**పాల్గొన్న వేడుకల్లో పాల్గొన్న ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, కోర్టు జడ్జి**



**హుస్నాబాద్, ఆగస్టు 15 (నినాదం):** ప్రజా ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అందేవిధంగా ప్రభుత్వ అధికారులు కృషి చేస్తున్నారని హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి అన్నారు 79 స్వతంత్ర దినోత్సవ వేడుకలు హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మరియు పెన్షన్ పథకం వర్తింపజేసే విధంగా అర్హులైన వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అం దించేందు కు పారదర్శకంగా విధులు నిర్వహి స్తున్నారని అన్నా రు. మున్సిపల్ కార్యాలయంలో మున్సి పల్ కమిషనర్ మల్లికా ర్జున్ స్థానిక హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ లో పోలీసు అధికారులు హుస్నాబాద్ కోర్టు ఆవరణలో జడ్జి రజిని వివిధ కార్యాలయాల్లో ఘనంగా స్వతంత్ర వేడుకలు నిర్వహించారు. వివిధ శాఖలఅధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు సత్కారం



**వెల్గటూర్, ఆగస్టు 15(నినాదం):** జగిత్యాల ప్రభుత్వ క్షయవ్యాధి (టి బి) క్లినిక్‌లో గత కొన్నేళ్లుగా ల్యాబ్ సూపర్ వైసర్ గా విధులు నిర్వహిస్తున్న, వెల్గటూరు మండల నివాసి శ్రీ బొమ్మలకుంట మన్మోహన్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. 2019 ఫిబ్రవరి 23న పదవిలో చేరినప్పటి నుండి ల్యాబ్ పనులను సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ, సహ చరులతో సమన్వయం కల్పించి, నాణ్యమైన పనిని సాధించ డంలో విశేష కృషి చేస్తున్నారు. సహకారపూర్వక వైఖరి, సేవాభావం, కట్టుదిట్టమైన పర్యవేక్షణలో ఆయన ప్రతిభ ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా అధికారులు ఆయన సేవలను అభినందించగా, ప్రజలు కూడా బొమ్మలకుంట మన్మోహన్ కృషిని ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి ఎకరానికి నీళ్లు అందిస్తాం

**రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తుంది**
**ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నాం**
**భావితరాలకు ఉత్తమ విద్య అందాలి**
**స్వాతంత్ర దినోత్సవం రోజున గ్రంథాలయ శంకుస్థాపన చేయడం నా అదృష్టం**
**పోటీ పరీక్షల విద్యార్థులకు వ్యక్తిగతంగా సహాయం అందిస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు15 (నినాదం) :** ప్రతి ఎకరానికి నీళ్లు అందిస్తామని రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు . 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో 2:50 కోట్లతో నిర్మించనున్న నూతన గ్రంధాలయ శంకుస్థాపనను కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి తో కలిసి శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 10 సంవత్సరాల టిఆర్ఎస్ హయాంలో అభివృద్ధి జరగలేదని నేటి ప్రజా పాలన ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవం రోజున నూతన గ్రంధాలయానికి శంకుస్థాపన చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. పెన్ పహాడ్, తుంగతుర్తి , గ్రంథాలయాలకు 20 లక్షల రూపాయలను మంజూరు చేస్తామని అన్నారు. మూసి నది ఆధునికరణ పనులకు 300 కోట్ల రూపాయలు ,ఆర్ ఎం బి రోడ్డు నిర్మాణంలో 776 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిని చేస్తున్నామని భావితరాలకు ఉత్తమ విద్య అందేలా ఎస్సీ ఎస్టీ గురుకుల విద్యాలయాల్లో సి బి సి ఎస్ విధానాన్ని తీసుకువస్తున్నామని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు వ్యక్తిగతంగా సహాయం అందిస్తామని అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ఆడిటోరియం , బస్సులను ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వనున్నామని స్పష్టం చేశారు. జూరాల శ్రీశైలం నాగార్జున సాగర్ కృష్ణ బేసిన్ పులిచింతల ప్రాజెక్టు ద్వారా జిల్లాలో ప్రతి రైతాంగానికి ప్రతి ఎకరానికి నీళ్లు విడుదల చేయనున్నామని అన్నారు. రాత్రి వేళలో గ్రంథాలయాలు పనిచేసేలా అదనంగా అవుట్సోర్సింగ్ సిబ్బందిని నియమించేందుకు నిధులు మంజూరు చేస్తామని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ తాను చదువుకున్న ఆర్కిటెక్చర్ సబ్జెక్టును ఉపయోగించి ఆదర్శమైన గ్రంథాలయం నిర్మించేలా డిజైన్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అగ్రికల్చర్ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ గ్రంథాలయ సెక్రటరీ బాలమ్మ అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కోదాడ,ఆగస్టు 15 (నినాదం):** అనంతగిరి మండల కేంద్రంలో డాక్టర్ అంజి యాదవ్ బిజెపి పార్టీ ఆఫీసు ఆవరణలో 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుక లను శుక్రవారం ఆ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మోర్చా అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, మండల నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు గోళ్ళ సైదులు, చిర్ర వెంకయ్య, వాడ కొప్పుల నవీన్, సాయి, వినోద్, వీరయ్య ,గోపి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు యూనిఫామ్ దుస్తుల పంపిణీ



**చింతపల్లి, ఆగస్టు15 (నినాదం) :** మండలంలోని వి టి. నగర్ లో ఉన్న వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి శుక్రవారం హమాలీ కార్మికులకు యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆమె జాతీయ పతా కాన్ని ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు దంతం సంజీవరెడ్డి, ఎఎంసి. కార్యదర్శి శ్రీపాద వేణు కుమార్,వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు, రైస్ మిల్లర్స్ ట్రేడర్స్, పుర ప్రముఖులు, హమాలీలు, స్థానిక రైతు సోదరులు, కార్యలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలంలో జెండా ఎగరేసిన రైతు



**నూతనకల్ ఆగస్టు 15 (నినాదం):** పచ్చగా కళకళలాడుతున్న పొలం మధ్యలో భారతదేశపుత్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాడు. ప్రకృతి ఒడిలోపంట పొలాలు ముచ్చటపడేలా స్వచ్ఛమైన మనసుతో చేసిన ఆత్మీయ వందనానికి జాతీయ జెండా సగర్వంగా రెపరెపలాడింది. మండల కేంద్రానికి చెందిన రైతు రాజ బహుద్దూర్ రెడ్డి తన పంట పొలాల్లో 79వ జాతీయ జెండాను ఎగిరేసి దేశభక్తి చాటుకున్నాడు. చుట్టుపక్కల భూ యజమానులు సైతం రప్పించుకోని జెండాను ఆవిష్కరించారు.రైతు బహుద్దూర్ రెడ్డి దేశభక్తితో అభిమానం చాటుకున్న తీరు అందరిని ఆకట్టుకోవడమే కాకుండా దేశభక్తిని నింపింది.

## పాకాల సరస్సు పూజలు చేసిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, ఆగష్టు 15(నినాదం):** నర్సంపేట నియోజకవర్గం గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నర్సంపేట నియోజకవర్గంలోని పాకాల సరస్సు అలుగుపోవడంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాకాల కట్ట మైసమ్మకు కుంకుమ పసుపులతో శుక్రవారం పూజలు చేశారు. పాకాల అలుగులో ప్రవహిస్తున్న గంగమ్మకు కుంకుమ పసుపు పుష్పాలను సమర్పించి గంగమ్మ తల్లిని శిరస్సుపై చల్లుకొని అభివందనం చేశాడు.అనంతరం పాకాల మత్తడి పోస్తుండగా చూసేందుకు వచ్చిన పర్యాటకులంతా ఎంతో ఆహ్లాదకరంగా దొంతి మాధవరెడ్డి తో సెల్ఫీలు ఫోటోలు దిగారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ అధికారికంగా 25 వేల ఎకరాలు, అనధికారికంగా 35 వేల ఎకరాల భూమికి సాగు నీరు అందించే ఈ పాకాల సరస్సు నాటి కాకతీయులు ఇచ్చిన వరమన్నారు. ప్రతి ఏటా వర్ణుడు తోడై ఈ ప్రాంత ప్రజలకు మాకు ఆశీర్వాదం అందిస్తున్నారని,అత్యధిక దిగుబడినిస్తూ ప్రతి సంవత్సరం రెండు పంటలతో నర్సంపేట ప్రాంతం విరిసిల్లే విధంగా సాగుతుందన్నారు. అతి త్వరలో పాకాల ఆయకట్టు కాలువలను అభివృద్ధి చేయడంతో పాటు రైతులకు ఇబ్బందులు కలగకుండా నీరందించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఖానాపురం మండల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ లో 50 కుటుంబాలు చేరిక**

బీఆర్ఎస్ పార్టీ నుండి 50 కుటుంబాలు ఆ పార్టీ కి రాజీనామా చేసి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో శుక్రవారం చేరారు. ఎమ్మెల్యే దొంతి పార్టీ కండవాలు కప్పి ఆహ్వానిచారు. మేరుగు శివకోటి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

## అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**కోదాడ,ఆగస్టు 15(నినాదం):** ప్రజలు అంటు వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోదాడ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జయ మనోహరి కోరారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో వర్షాల వలన వరద ఉధృతికి గురై ఇండ్ల నుండి నీరు ప్రవహించిన ఇండ్లను కోదాడ ఆర్డీవో సూర్య నారాయణతో ఆమె కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ కాసి చల్లార్చిన నీటిని తాగాలని,వేడివేడి ఆహార పదార్థాలనే తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు నీటిలో ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. ప్రతిరోజు డ్రై డే నిర్వహించాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవా లని వైద్య సిబ్బందిని ఆదేశించారు. తహసీల్దార్ వాసిమళ్ల సరిత, సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ అమర్ కుమార్, త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద, పబ్లిక్ హెల్త్ నర్స్ కేజీయ, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ చంద్రశేఖర్ రాజు, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ మూర్తి, ఏఎన్ఎంలు సుజాత, రాధ, ఆశాలులక్ష్మి, శ్రీలక్ష్మి, సైదమ్మ పాల్గొన్నారు.

## వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**కోదాడలో పతాక ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పద్మావతి**





**కోదాడ, జనవరి 26(నినాదం ):** యువత దేశానికి స్వాతంత్రం తెచ్చి పెట్టిన స్వాతంత్ర యోధుల ఆశయాలను సాధించాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. 79 వ స్వాతంత్రం దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్యే పలు ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరణలో కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని ప్రగతి మహిళా మండలి లో మహిళా మండలి అధ్యక్షురాలు నూనే సులోచనతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీ పార్కు, గ్రంథాలయం,మహిళా సమాఖ్య కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, జయవరపు పరమే శ్వరి ఫౌండేషన్ , కారు ట్రావెల్స్ యూనియన్ ఆధ్వర్యంలో, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జాతీయజెండాను ఎగరవేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయం లో ఆర్డీవో సూర్యనారాయణ, ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో వాజిద్ అలీ జాతీయ జెండాను ఎగరవేశారు. కోదాడ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

**అనంతగిరిలో.. ఘనంగా వేడుకలు**

అనంతగిరి మండల వ్యాప్తంగా 79వ గణతంత్ర దినోత్సవ వేడుక లను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాల యంలో తాసిల్దార్ హిమబిందు, ఎంపీడీవో కార్యాలయంలో ఇంచా ర్జ్ ఎంపీడీవో హుస్సేన్ ,వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి అందే సతీష్, పోలీస్ స్టేషన్లో ఎస్సై నవీన్ కుమార్ , అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్య క్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ,గ్రామపంచాయతీ పరిధిలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, జాతీయ జెండాను ఎగరవేసా రు. ఈ సందర్భంగా మహనీయులు ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్లో చేరిక



**హోముత్తారం, ఆగస్టు 15, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నల్లగుంట మీనాజీపేటకు చెందిన మూడెత్తుల దినేష్ మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ నాయకుడు మాజీ జెడ్పిటిసి సభ్యుడు మందల రాజిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దినేష్ గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచిగా పోటీ చేసి ఓడిపోయారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, నాయకులు రాధారపు స్వామి, సతీష్ రెడ్డి, వెంకటేష్, గణేష్ తదితరులు ఉన్నారు.

## పీఏసీఎస్లో ఘనంగా జెండా పండుగ

**పదవీకాలం పొడగింపు పై హర్షం**



**మహాముత్తారం, ఆగస్టు 15, (నినాదం):** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్)లో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైర్మన్ సోమ శాంతకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సహకార సంఘ పాలక వర్గాల పదవి కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి, డైరెక్టర్లు లింగమల్ల చిన్న రాజయ్య, అజ్మీర సుజాత, కంపె రాజయ్య, వేల్పుల సమ్మక్క, సోదరి మల్లమ్మ, సీఈవో మార్క శ్రీధర్, రైతులు, హమాలీలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలిచ్చిన శక్తి సామర్థ్యాలే ప్రజా ప్రభుత్వం

**సంక్షోభం నుంచి సంక్షేమం**
**విధ్వంసం వీడి వికాసం ఇది ప్రజా ప్రభుత్వం**
**రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** ప్రజలిచ్చిన శక్తి సామర్థ్యాలే ఈ ప్రజా ప్రభుత్వమని రాష్ట్రాన్ని సంక్షోభం నుండి సంక్షేమం వైపు ... విధ్వంసం నుండి వికాసం వైపు నడిపిస్తున్నామని రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేడ్కర్ క్రీడా మైదానంలో జరిగిన79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం అభివృద్ధి, సంక్షేమంపై ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల సమస్యలు తీరుస్తున్నధని అన్నారు. స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగ ఫలమని, సుధీర్ఘ పోరాటాల ఫలితం ఈ స్వాతంత్ర్యం అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన మహనీయుల స్ఫూర్తితో తెలం గాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలి పేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్–2047 విజన్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్టు సీఎం రేవంత్ రెడ్డి నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారన్నారు. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ ఫ్రా న డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమి స్తారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. తెలంగాణ సమగ్రాభివృద్ధికి వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జి పాలసీ, ఇన్ ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ విజన్ డాక్యుమెంట్ భవి ష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుంది. భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయంలో డ్రోన్లు వినియోగం, ఉద్యాన శాఖ, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, ధాన్యం సేకరణ, ఉచిత విద్యుత్ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజా ప్రభుత్వంగా పేరుగాంచిందన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అటవీ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవో రవి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్పీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నలగొండ ప్రతినిధి ఆగస్టు 15( నినాదం):** 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ శుక్రవారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతకాన్ని ఎగర వేసినారు. అనంతరం జాతీయ గీతాలాపన ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు , సిబ్బందికి స్వాతంత్ర దినో త్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎందరో స్వాతంత్ర పోరాట యోధుల త్యాగ ఫలితమే మనం నేడు భారత దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రశాంత వాతావరణములో గర్వంగా జరుపుకుంటన్నాము అని అన్నారు. అడిషనల్ ఎస్పీ , రమేష్, నల్ల గొండ డివిస్పీ శివరాం రెడ్డి,డి.సి.ఆర్. బి డీఎస్పీ రవి, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివా సులు,సీఐలు రాఘవరావు, రాజశేఖర్ రెడ్డి, రాము,శ్రీను నాయక్, మహా లక్ష్మయ్య ,జితేందర్ రెడ్డి ఆర్.ఐ లు సంతోష్,నరసింహ శ్రీనివాస్ యస్.ఐ లు,పోలీసు అధికారులకు సంఘం అధ్యక్షుడు జయరాజు,మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## గోల్కొండ కోటలో మోగిన డప్పుల దరువు

**సతీష్ మ్యూజిక్ అకాడమీ మహిళా డప్పు బృందం**

**హుజూర్ నగర్, ఆగస్టు15 (నినాదం) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక గోల్కొండ కోటలో డప్పు దరువుల మోగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గోల్కొండ కోటలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ డప్పు కళా బృందం మహిళా డప్పు కళాకారులూ పాల్గొని చక్కని ప్రతిభను కనబర్చారు . తెలంగాణ రాష్ట్ర తరపున తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డా,,హరికృష్ణ మామిడి సహకారంతో. అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ కి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గోల్కొండ కోటలో పాల్గొన్నా సతీష్ మహిళా డప్పు కళాకారులు కల్పనా, స్వరూప, భువన, అపర్ణ, నాగమణి, వీరబాబు, శోభన్, గంగ, వెంకటమ్మ, కుమారి, సంజయ్, నిర్మల తదితర హుజుర్నగర్ నియోజకవర్గం చెందిన కళాకారులూ పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**మంగపేట, ఆగస్టు 15 ( నినాదం) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం మంగపేట మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవంను పురష్కరించుకుని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. యువజన సంఘా లు, మహిళా సంఘాల, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్ ఆఫీస్ వద్ద తహసీల్దార్ తోట రవీందర్ , పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై టీ.వీ.ఆర్.సూరి , ఎంపీడీఓ ఆఫీస్ వద్ద మండల స్పెషల్ ఆఫీసర్ సిద్దార్ధరెడ్డి , మంగపేట రైతు సేవా సహకార సంఘం వద్ద చైర్మన్ తోట రమేష్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ వద్ద ఎఫ్ఆర్ఓ అశోక్ , మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ పొదెం మేనక, చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున, వైఎస్ఆర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య, అంబేద్కర్ కమ్యునిటీ హాల్ వద్ద అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బసారికారి హరికృష్ణ , బీజేపీ మండల కార్యాలయం వద్ద బీజేపీ మండల అధ్యక్షులు రావుల జానకి రావు తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల వ్యాప్తంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎంపీడీఓ భద్రు నాయక్, ఎం.పీ.ఓ పీ. శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ జే.మల్లేశ్వర రావు, మంగపేట రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, సిఈఓ ఎస్.జగన్నాధరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఏసుపాదం, టైపిస్ట్ భిక్షపతి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మహదేవపూర్ ఆగస్టు15(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రామారావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీంద్రనాథ్, సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ రాధికా రెడ్డి, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, పోలీస్ స్టేషన్లో సీఐ వెంకటేశ్వర్లు , కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అధ్యక్షులు అక్బర్ ఖాన్, కూరతోట రాకేష్, మనోజ్ లు, ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు మీర్జా ముబీన్, వైశ్య యువజన సంఘం లో అధ్యక్షుడు చిటికేసి శ్రీనివాస్, గ్రామపంచాయతీలలో కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పలు సంఘాల ఆధ్వర్యంలో ఆయా సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



## సంక్షేమ పథకాలు ప్రజలకి అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని ఆగస్టు 15 (నినాదం):** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన వేడుకలలో పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా అర్హులైన వారికి ఆర్థికంగా ఆదుకునేందుకే ప్రత్యేక పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారని అన్నారు. ప్రత్యేక నిధులతో ఈ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఇదే క్రమంలో అర్హులైన యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అభివృద్ధికి పాటుపడడమే ధ్యేయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని ప్రజలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం కార్పొరేషన్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గోదావరిఖని రీగల్ షూ మార్ట్ వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అలాగే హమాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొని ల జెండాను ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు దేశభక్తితో మెలగాలని ఆయన సూచించారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పంపిణీ



**మంథని ఆగస్టు 15 (నినాదం):** మంథని జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ హైస్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు స్కాలర్ షిప్ లను శుక్రవారం పంపిణీ చేశారు. చౌడారపు శ్రీనివాస్ పూర్వ విద్యార్థి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న కూర సంతోష్ సౌజన్యంతో 6 వ తరగతిలో టాపర్లుగా ఉన్న పల్లవి, రాధే ప్రోక్త ప్రవస్తిలకు రూ. 1500 చొప్పున, 7వ తరగతిలో టాపర్లు గా ఉన్న జావర్ తనుశ్రీ, రిక్వితలకు రూ. 2 వేల చొప్పున, 8వ తరగతిలో టాపర్లుగా ఉన్న కీర్తనప్రియ, సాయివైష్ణవిలకు రూ. 3 వేల చొప్పున, 9వ తరగతిలో టాపర్లు గా ఉన్న విక్రాంత్, పరమేష్ లకు రూ. 3500 చొప్పున పంపిణీ చేశారు. పాఠశాలలో టీచర్లుగా గా పని చేస్తున్న పరంజ్యోతి రూ. 10 వేలు, చౌడారపు శ్రీనివాస్ తన తండ్రి చౌడరపు మురళీ స్మారకంగా రూ. 5 వేలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీచర్ గా పనిచేస్తున్న శ్రీలక్ష్మి రూ. 3500 విరాళంగా ప్రకటించి పదవ తరగతిలో టాపర్లు గా నిల్చిన ఏ. సంజన, మణిదీప్ లకు స్కాలర్ షిప్స్ గా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సుదాడి సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవం



**పెద్దపల్లి రూరల్ ఆగస్టు 15 నినాదం:** జిల్లా కేంద్రంలోని ఉదయ నగర్ లో గల పెద్దపల్లి జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాల యంలో పెద్దపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు అక్క పాక తిరుపతి 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ను ఎగురవేశారు. స్వతంత్ర దినోత్సవ సందర్భంగా డా, బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేశారు. సందర్భంగా అక్క పాక మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహాను భావుల త్యాగా లను స్మరించు కుంటూ, మన దేశ అభివృద్ధి,ఏకత,సమగ్రత కోసం కట్టుబడి,మన సంస్కృతి పట్ల గర్వంతో,దేశ చరిత్ర స్ఫూర్తితో ఎప్పుడూ కర్తవ్య భావాన్ని మన సులో నింపుకుంటూ ఉందాంమని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట వెంకటేష్ పటేల్ సుల్తానాబాద్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్,మాచర్ల వైకుంఠం బొంకూరి శ్రీధర్,బొంకూరి సురేష్,పెర్క సుధాకర్, పెర్క ప్రభాకర్,కుక్క మల్లేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబేదుల్లా కొత్వాల్ సాహెబ్

### రైతుల ఖాతాలో రూ.161 కోట్ల 02 లక్షల రైతు భరోసా





**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 15(నినాదం) :** ప్రజల సంక్షేమం,అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబె దుల్లా కోత్వాల్ సాహెబ్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పోలీసు గౌరవ వందనం స్వీకరించి,శుక్రవారం జాతీయ పతాకావిష్కరణ చేసారు.ఈ సంధర్భంగా మాట్లాడుతూ,మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,మహిళల పై భారం పడకుం డా సబ్సిడీ పై 500 లకే గ్యాస్ సిలిండర్ ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుందని, జిల్లాలో సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 14 కోట్ల 3 లక్షల రూపాయ లు సబ్సీడీ సొమ్ము జమ చేశామని మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పేర్కొన్నారు.గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందన్నారు. జిల్లాలో పేద ప్రజల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని, మన జిల్లాలో మొదటి విడత కింద ఇప్పటి వరకు 6244 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. 70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుం దని, అదే స్పూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు.మన జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబా లకు రేషన్ కార్డ్ జారి చేశామని అన్నారు.రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి వానాకాలం పంటకు పెద్దపల్లి జిల్లాలో 1,51,507 మంది రైతుల ఖాతాలో 161 కోట్ల 2 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామన్నారు. యాసంగి సీజన్ లో 62 వేల 621 మంది రైతుల వద్ద నుండి రూ.926 కోట్ల విలువ గల 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటల లోగా చెల్లింపులు చేసామని తెలిపారు.జిల్లాలో ఆయిల్ పామ్ పంటను 3158 ఎకరాలలో సాగు చేస్తున్న రైతులకు 4 కోట్ల 70 లక్షల సబ్సిడీ అందించామని అన్నారు. కాకతీయ కాలువ క్రింద ఉన్న 2,లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం రూ.కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామని అన్నారు.రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారం భించామని తెలిపారు.కూనారం ఆర్.ఓ.బిను 119 కోట్లతో నిర్మిస్తున్నామని, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం,ఉపాధి హామీ పనుల కు క్రింద ప్రస్తుత సంవత్సరం 44 వేల 986 కుటుంబాలకు 11 లక్షల పని దినాల ఉపాధి కల్పించి 59 కోట్ల 55 లక్షలు ఖర్చు చేశామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా సంఘాల చే 27 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని,మంథని మండలం చిల్లపల్లి గ్రామ పంచాయతీకి ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ కేటగిరిలో దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార అవార్డు లభించిందని తెలిపారు.జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ సిసి రోడ్లు,సిసి డ్రైయిన్లు,బీ.టి రోడ్లు, స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పురపాలక భవనం,డంప్ యార్డ్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామని,అమృత పథకం 2.0 క్రింద 293 కోట్ల 84 లక్షలతో ఫీవర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు నిర్మిస్తున్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి జిల్లాలో 28 వేల 550 మంది రోగులకు 68 కోట్ల 67 లక్షల రూపాయల విలువ గల క్షత్రియ చికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా నిర్వహించామన్నారు.అలాగే 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి,22 కోట్లతో మంథని లో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 15 కోట్ల 81 లక్షలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ,బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు.561 మందికి ఉపాధి కల్పిస్తూ జిల్లాలో 39 కోట్ల పెట్టుబడితో 44 వ్యాపార యూనిట్ లకు అనుమతులు మంజూరు చేసామని, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద 12 యూనిట్ లను మంజూరు చేశామని,టీ-ప్రైడ్,టీ, ఐడియా క్రింద 27 సేవా రంగ,తయారీ రంగ పరిశ్రమలకు 2 కోట్ల 41లక్షల సబ్సిడీ రిలీజ్ చేసిందని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 203 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు.10వ తరగతి,ఇంటర్ లో టాపర్లు గా నిలిచిన 4 విద్యార్థులకు 10 వేల చొప్పున బహుమానం అందించారు.మెప్మా క్రింద 148 స్వయం సహాయక మహిళా సంఘాలకు 17 కోట్ల 36 లక్షల 98 వేల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్,అదనపు కలెక్టర్లు జె. అరుణశ్రీ, డి. వేణు, డి.సి.వి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య,కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గాయత్రిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 15(నినాదం):** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల సిబ్బంది, విద్యార్థులు జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్వాతంత్ర్యం పోరాటంలో ఎందరో వీరులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ, దేశభక్తిని పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో ప్రతి విద్యార్థి ముందుకు సాగాలని అన్నారు. పలువురు విద్యార్థుల ఉపన్యాసాలు ఆలోచింపజేశాయి. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.ప్రీ ప్రైమరీ విద్యార్థులు వివిధ సంస్కృతుల, జాతీయ నాయకుల వేషధారణలో ప్రదర్శించిన ఫ్యాన్సీ డ్రెస్ షో అందరినీ ఆశ్చర్యచకితులని చేసిందని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్,వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

## వీర ముష్టి నూతన కమిటీని అభినందించిన కార్యదర్శి



**సుల్తానాబాద్, ఆగస్టు 15 (నినాదం):** వీరముష్టిసంఘంనూతన కార్యవర్గ సభ్యులను సుల్తానాబాద్ బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కం దునూరి కుమార్ హృదయపూర్వక అభినందన లు తెలియజేశారు. సుల్తానాబాద్ మండల కేంద్రం లో 79వ సంవత్సర స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని, నూ తన కార్యవర్గానికి ప్రత్యేక అభినందనలుతెలియ జేసి, పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ, తమ సంఘ బలోపేతానికి కృషి చేయా లని సూచించారు. తన వంతు సహాయ సహకా రం అందిస్తానని పేర్కొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అండగా ఉంటా

### బిజెపి నేత కొండపర్తి సంజీవ్‌కుమార్

### ఎల్బీనగర్ యూనియన్ గౌరవ అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నిక





**గోదావరిఖని ఆగస్టు 14 (నినాదం):** ఎల్బీనగర్ యూనియన్ కు చెందిన ఆటో డ్రైవర్లందరికీ అన్నివేళలా అండగా ఉంటానని బిజెపి రామగుండం అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్ అన్నారు. కొండపర్తి పోశం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కార్పొరేషన్ 41వ డివిజన్ లో ఇటీవల నూతనంగా నిర్మించిన ఎల్బీనగర్ ఆటో డ్రైవర్స్ యూనియన్ షెడ్డును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడారు. ఆటో డ్రైవర్లు, యూనియన్ నాయకుల కష్టసుఖాల్లో ముందుంటూ వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని హామీఇచ్చారు. అనంతరం సంజీవ్ ని తమ యూనియన్ గౌరవ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూనియన్ నాయకులు ప్రకటిం చారు. నాయకులు మామిడి కుమార్, భామండ్లపల్లి రవి, మామిడి రవి, అడ్డూరి సంపత్, పరదేశి సంతోష్, బండి రాజ మౌళి, మామిడి మహేందర్, ఓం ప్రకాష్, గాజవేణి శంకర్, వేల్పుల ప్రకాష్, మామిడి శీను, మామిడి సదానందం, వాయుపుత్ర సదానందం, మామిడి ధర్మరాజు,ఎజ్జు రాములు, ఎజ్జు లక్ష్మణ్, నిశాంత్, శ్రీను, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

### జాతీయ జెండాని ఆవిష్కరించిన

## అంతర్గాం ఎమ్మార్వో

### -ఉత్తమ ఉద్యోగులను గుర్తించి ప్రశంశ పత్రాలను అందజేత



**గోదావరిఖని ఆగస్టు 15 (నినాదం):** 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అంతర్గం తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో తూము రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఎమ్మార్వో మాట్లాడుతూ స్వాతంత్రం సాధించడానికి పోరాటం చేసిన మహానీయుల త్యాగాలను మనం మరువకూడదు అన్నారు. వారి త్యాగాల పట్ల కృతజ్ఞతగా ప్రతి ఒక్క భారతీయుడు దేశ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా యువతలో దేశభక్తి, నైతిక విలువలు పెంపొందించే కార్యక్రమాలు ఎంతగానో అవసరం అని అన్నారు.అలాగే అంతర్గాం తాసిల్దార్ కార్యాలయంలో తొలిసారిగా ఉత్తమ ఉద్యోగుల సత్కార కార్యక్రమం నిర్వహించబడింది. సమాజానికి సేవచేసే ప్రతి ఉద్యోగి కృషి వెలుగులోకి రావాలని, మంచి పనికి ప్రశంస రూపంలో గుర్తింపు ఇవ్వాలని తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ ముందడుగు వేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో అందిస్తున్న సేవలను గుర్తించి నయాబ్ తాసిల్దార్ కి ప్రశంసా పత్రం అందించారు. ఉత్తమ గిరిధవార్లుగా శ్రీమన్, రమేష్, అలాగే ఉత్తమ రెవెన్యూ సిబ్బందిగా జాడి అంజయ్య ఎంపికై, ప్రశంస పత్రాలు మరియు షీల్డులు అందుకున్నారు. ఈ సత్కారం, వారి కృషి పట్ల ఉన్న గౌరవానికి ప్రతీక.ప్రశంస పత్రం ఒక సాధారణ పేపర్ కాదు, అది ఉద్యోగి జీవితంలో ఆత్మవిశ్వాసాన్ని పెంచే ఓ గుర్తింపు. ఈ గుర్తింపు, పనిని మరింత సమర్థవంతంగా చేయడానికి ప్రేరణగా మారుతుంది. పరిపాలనలో నిబద్ధత, నిజాయితీ, ప్రజాసేవ ఇవే ఒక ఉద్యోగి విజయానికి పునాది అని తాసిల్దార్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లెలపల్లి తిరుపతి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సత్కారం పొందిన ఉద్యోగులు, తాము ప్రజాసేవలో మరింత శ్రద్ధ చూపుతామని హామీ ఇచ్చారు.

# సమరయోధులతోనే స్వదేశం... కెసిఆర్ త్యాగాలతోనే స్వరాష్ట్రం





### రాష్ట్ర బీఆర్ఎస్ నేత వ్యాళ్ల హరీష్ రెడ్డి

### ఖనిలో ఘనంగా పతాక ఆవిష్కరణ

**గోదావరిఖని ఆగస్టు 15 (నినాదం):** ఎందరో మహాను భావుల పోరాటాల మూలంగా దేశ స్వాతంత్ర్యం,కేసీఆర్ ఆలోచనా,త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని బీఆర్ఎస్ రాష్ట్ర నేత వ్యాళ్ల హరీష్ రెడ్డి అన్నారు. రామగుండం నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో 79వ స్వాతం త్ర్య దినోత్సవం సందర్భంగా 'ఖని' ప్రధాన చౌరస్తాలో శుక్రవారం ఏర్పాటు చేసిన వేడుకలలో హరీష్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితోనే తెలంగాణ యువకుల ఆరాధ్య దైవం కేసీఆర్ ఆలోచన రూపకల్పనతో శాంతియుత ఉద్యమం ద్వారా తెలంగాణ సాధించుకోగలిగామన్నారు. అభివృద్ధి చేస్తున్న సమయంలో అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రజలను, రైతులను మోసగించిందన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయక నట్టేట ముంచిందని ఆరోపించారు. రామగుండం నియోజకవర్గంలో సైతం పేద ప్రజల వైద్యానికి రూ 500 కోట్లతో వైద్య కళాశాల అనుబంధంగా ఆసుపత్రి నిర్మించారని, తద్వారా స్థానిక ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కృషి చేశారని గుర్తుచేసారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకే దిక్కులేకపోగా, ఇంకా మాయమాటలు చెప్పేందుకు ప్రయత్నిస్తుందని ఎద్దేవా చేసారు. తిరిగి బంగారు తెలంగాణ సాధనకు కెసిఆర్ సీఎం కావడమే తెలంగాణ ప్రజల ముందున్న కర్తవ్య మని హరీష్ రెడ్డి తెలిపారు. ఆ దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రామగుండం మాజి కో ఆప్షన్ మెంబర్ తస్నీమ్ భాను,నాయకులు జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, నడిపెల్లి సాయికుమార్, అనుముల కళావతి, పర్స స్వాతి, కొండ సురేష్, బూరుగు వంశీకృష్ణ, ఉస్మాన్, మోబిన్, పోయిల రవి, ఉదయ్, కడార్ల శ్రీధర్, రొడ్డ సంపత్, గుంపుల లక్ష్మి, అల్లి గణేష్, షరీఫ్, వాసాల రమేష్, శ్యామ్, యుగంధర్, మోయిన్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## ఉత్తమ ప్రతిభ.. ప్రశంస



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 15(నినాదం):** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు సీపీ అంబర్ కిషోర్ ఝూ ప్రశంసా పత్రాలు అందజేశారు. శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్ విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరి చారు. దీంతో రామగుం డం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వేణు చందర్ కు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కష్టపడి పని చేసే పోలీసులను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. సీఐ ప్రశంసాపత్రం అందుకోవడంతో శ్రీరాంపూర్ ఎస్సైలు సంతోష్, లక్ష్మీ ప్రసన్న, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జన్మదిన వేడుకలు





### సింగరేణి బీసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ

**గోదావరిఖని,ఆగస్టు 15(నినాదం):** సింగరేణి బీసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.గాంధీనగర్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నేతలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసారు.అనంతరం ఆయన్ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దీటి చంద్రమౌళి,సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పెంచాల తిరుపతి జనరల్ సెక్రటరీ దేవాచారి,లైజన్ ఆఫీసర్ పి శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్ వసంత్ కుమార్ పెద్ద ఎత్తున ఇతర బీసీ నాయకులు,సింగరేణి ఉద్యోగులు,కార్మికులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నిఖార్సైన నేత గెలిచి ఓటు హక్కు సార్ధకమయ్యింది





### కాంగ్రెస్ నేత ఈదునూరి హరిప్రసాద్

### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జన్మదినం సందర్భంగా వ్యాఖ్య

### తబిత ఆశ్రమంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**గోదావరిఖని ఆగస్టు 15 (నినాదం):** ఓటు హక్కు లభించిన 20 ఏళ్లలో రాజ్ ఠాకూర్ అనే అసలైన నాయకుడికి ఓటు వేసి గెలిపించుకోవటం ద్వారా తన ఓటు హక్కు సార్ధకం అయ్యిందని రామగుండం పట్టణ అధ్యక్ష్యులు ఈదునూరి హరిప్రసాద్ తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ జన్మదినం స్థానిక తబిత ఆశ్రమంలో వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. హరిప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసారు.అనంతరం వారితోపాటు వృద్ధులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేసారు. ఈ సంద ర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ రామగుండం ప్రజలందరం చైతన్యవంతులమని తెలిపారు. భవిష్యత్తుపై ముందు చూపు,ముందు తరాల కోసం ఉపయోగపడే పనులు చేసే రాజ్ ఠాకూర్ లాంటి వ్యక్తే నిజమైన ప్రజానాయకుడని కొనియాడారు.ఎమ్మెల్యే ప్రస్తుతం చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఎల్లంపల్లి ఎత్తిపోతల పథకం, స్కిల్ డెవలప్మెంట్ హబ్, రామగుండంలో 800 మెగా వాట్ల నూతన జెన్కో విద్యుత్ కేంద్రం, మేడిపల్లి-లింగాపూర్ ఓసిపి ఫోర్ వద్ద జల విద్యుత్ కేంద్రం నిర్మాణం వంటి ప్రాజెక్టు మొదలగు పనులు జరుగుతున్నట్లు తెలిపారు.ప్రజల కలలను సాకారం చేసేందుకు ప్రభుత్వ పెద్దలను మెప్పించి, శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న నాయకుడు రాజ్ ఠాకూర్ పనులు త్వరలోనే ఫలి తాలు ఇవ్వనున్నాయన్నారు. అలాంటి నాయకు డిని గెలిపించుకోవడం రామగుండం ప్రజల అదృష్టం అని హరి ప్రసాద్ అభిప్రాయపడ్డారు. కార్యక్ర మంలో పట్టణ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనారిటీ సెల్, మహిళా సెల్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 15(నినాదం):** స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలు, ఎక్స్ ప్లోరికా లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పారమిత విద్యాసంస్థల డైరెక్టర్స్ వివిధ పాఠశాలల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యార్థులచే నిర్వహించబడిన మార్చ్ ఫాస్ట్ చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాఇ.ప్రసాదరావు సందర్భంగా విద్యార్థులకు, తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పాంశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, రాకేశ్, వి.యు. యం.ప్రసాద్, రమణ, హనుమంత రావు, ప్రధానో పాధ్యాయులు గోపీకృష్ణ, బాలాజీ, ప్రశాంత్, కవిత,శర్మిష్ఠ, శ్రీకర్, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణాలు అర్పించిన
# మహనీయుల త్యాగాలు మరువలేనివి

### -ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి, ఆగస్టు 15 (నినాదం):** దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలు మరువలేనివని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహ నీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. "బ్రిటీష్ పాలన నుండి మనకు స్వాతంత్ర్యం లభించి నేటితో 78 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో దేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించింది. ఈ శుభ సంద ర్భంలో మన స్వాతంత్ర్య సమరయో ధుల గొప్ప త్యాగాలను మనం తప్పకుం డా గుర్తు చేసుకోవాలని ఎస్పీ గారు అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో శాంతి భద్రతల ప్రాముఖ్యత ముఖ్యమని "పోలీ సు అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్య త, నిబద్ధతతో పనిచేయాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరినీ సమా నంగా చూడాలని, ప్రతి బాధితుడికి న్యాయం చేయ గలిగినప్పుడే మన స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత లభిస్తుందనీ, అలాగే భారతీయులుగా జన్మించినం దుకు మనమందరం గర్వప డాలనీ ప్రతి ఒక్కరూ తమ విధులను అంకితభావంతో నిర్వహించి, ప్రజల మన్ననలు పొందాలి అని ఎస్పీ కిరణ్ ఖరే పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ ఏ నరేష్ కుమార్, భూపాల పల్లి డిఎస్పీ సంపత్ రావు, డీఎస్పీ నారాయణ నాయక్, డిపిఓ ఏవో వసిమ్ ఫర్హాన, జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**జిల్లా కోర్టులో ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకోర్టులో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జండాను ఎగరవేశారు. ఈ సందర్భం గా జడ్జి న్యాయవాదులు, కోర్టు సిబ్బం దికి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపు రం శ్రీనివాస్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితవాని, పోక్సో కోర్టు పి. పి. నిమ్మల విష్ణువర్ధన్ రావు, స్పెషల్ పి.పి. ఎం.డి. రఫీక్, ఏ.జి.పి. ఇం దారపు శివకుమార్, డిఫెన్స్ కౌన్సెల్స్ కే. అక్షయ, జి.ప్రియాంక, న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.












## పచ్చగడ్డితో రాసిన
# ఇండిపెండెన్స్ డే

**కొడంగల్,ఆగస్టు 15 (నినాదం):** ఇండిపెండెన్స్ డే సందర్భంగా పచ్చగడ్డి తో ఇంగ్లీషు అక్షరాలు రాసి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి స్వంతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. కొడంగల్ పట్టణంలోని లాహోటి స్కూల్ లో మల్లేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు ఈవిధంగా పచ్చగడ్డి తీసుకుని వచ్చి ఇంగ్లీషు అక్షరాలతో ఇండిపెండెన్స్ డే అని రాయడంతో పలువురు అబ్బురపడ్డారు. ఈకార్యక్రమంలో మల్లేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ ఎం. మల్లేష్ యాదవ్,ఉపాధ్యాయులు మహేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో మహానుభావుల
# త్యాగ ఫలమే స్వేచ్ఛ స్వాతంత్ర్యం

**చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య**

**ఘనంగా 79వ స్వతంత్ర వేడుకలు**

**పార్టీలకు అతీతంగా పాల్గొన్న నాయకులు**



**చేవెళ్ల ఆగస్టు 15(నినాదం):-** ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగమే నేడు మనము అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రం అని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేటు కార్యాలయాలలో మువ్వన్నెల త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులు ప్రజాప్రతినిదులతో కలిసి, మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ వారి విగ్రహాలకు పూలమాలలు వేసి, త్రివర్ణ పథకాన్ని ఎగరవేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం, కోర్టు ఆవరణం పురపాలక సంఘం, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మిషన్ భగీరథ మహిళా సమాఖ్య, ఎంపీడీవో ఎంఈఓ కార్యాలయాల్లో మూడు రంగుల జెండాను ఎగరవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ శుభ సందర్భంలో వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగ, ఫలితమే నేటి స్వేచ్ఛ స్వాతంత్రం అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానుభావుల జీవిత చరిత్రలు ప్రతి ఒక్కరూ తెలుసుకొని వాళ్ల అడుగుజాడల్లో నడుస్తూ, వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, సీనియర్ నాయకులు మార్పల్లి కృష్ణారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ వైస్ చైర్మన్ బేగరి రాములు, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ మాజీ, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ గంగి యాదయ్య,యువజన మాజీ మండల అధ్యక్షులు మద్యల శ్రీనివాస్ మోహన్ రెడ్డి మాజీ రాములు మండల కమిటీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి మాణిక్యం జనార్దన్ మ్యాడిమల పిహెచ్ఎస్ వైస్ చైర్మన్. ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో
# గోపికా కృష్ణుల వేషధారణలో చిన్నారులు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (నినాదం):** 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక వేడుకల్లో భాగంగా గోపిక కృష్ణుల




వేషధారణలో గోపికగా చిన్నారి సాధ్యతారెడ్డి, కృష్ణుడిగా విశ్రుద్ రెడ్డి ఎంతగానో ఆకట్టుకున్నారు.

NINADAM CINEMA


# హరిహర వీరమల్లుకు నష్టాల దెబ్బ

### జిఎస్టీ కోసం బయ్యర్ల ఆందోళన



పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన హరిహర వీరమల్లు చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌ను అందుకున్న విషయం తెలిసిందే. రూ.250 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి దాదాపు రూ.100 కోట్ల నష్టం వచ్చినట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పక్కనబెడితే ఈ మూవీ ఇంకా బ్రేక్ ఈవెన్ కాలేకపోయింది అనే విషయం ప్రస్తుతం బయ్యర్లలో ఆందోళన కలిగిస్తుంది. దీంతో ఈ సినిమా బ్రేక్‌-ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని ఎవరు భరిస్తారు అనే చర్చ ఇప్పుడు టాలీవుడ్ లో మొదలైంది. విడుదలకు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి హరిహర వీరమల్లు దాదాపు రూ. 100 కోట్ల బిజినెస్‌ని జరిపినట్లు- సమాచారం. అయితే ఈ రూ.100 కోట్లకి జీఎస్టీ కింద సుమారు రూ. 18 కోట్లు- చెల్లించాల్సి ఉంటుంది. సినిమా విడుదలై హిట్ అయితే పెద్దగా ఈ విషయాన్ని ఎవరు పట్టించుకోరు. కానీ ఫ్లాప్ అయితే బయ్యర్లతో పాటు- నిర్మాతలలో కూడా ఈ విషయంపై ఆందోళన ఉంటుంది. ఇక ట్రేడ్ వర్గాల ప్రకారం.. సినిమా బ్రేక్‌-ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని నిర్మాతే భరించాల్సి ఉంటుంది. దీంతో ఈ విషయంపై బయ్యర్లు నిర్మాతలు కలవడానికి ప్రయత్నిస్తున్నట్లు- తెలుస్తుంది. ఈ సినిమా విడుదలకు ముందు కూడా ఎటు-వంటి బజ్ లేకపోవడంతో పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ప్రమోషన్స్‌లో పాల్గొనమే కాకుండా ఇచ్చిన రెమ్యూనరేషన్‌లో కొంచెం వెనక్కి ఇచ్చినట్లు- వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయినా కూడా ఈ సినిమా అనుకు న్న స్థాయిలో వసూళ్లను రాబట్టలేదు. ఇలాంటి పరిస్థితుల్లో జీఎస్టీ భారం కూడా నిర్మాతపై పడితే అది ఇంకా కష్టంగా మారే అవకాశం ఉన్నట్లు- తెలుస్తుంది. ఇప్పటికే హరిహర వీరమల్లు డిజాస్టర్‌తో సగం కుంగిపోయిన నిర్మాత రత్నం జీఎస్టీ విషయంలో ఎలా స్పందిస్తాడు అనేది ఆసక్తికరంగా మారింది.

# కూలీకి మిశ్రమ స్పందన



రజినీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన పాన్ ఇండియా మూవీ కూలీ, భారీ అంచనాల మధ్య ఆగస్టు 14న రిలీజ్ కాగా, ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. క్రిటిక్స్, ఆడియన్స్ అభిప్రాయం ప్రకారం, 'లియో' కంటే కూడా వీక్ మూవీగా 'కూలీ' నిలిచింది. సినిమాకు సంబంధించిన కథ, స్క్రీన్‌ప్లే, ఎమోషనల్ కంటెంట్ లోపించడం వల్ల సినిమాలో లోకేశ్ మార్క్ కనిపించలేదని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 'కూలీ' చూసిన అనేక మంది అభిమానులు, నెటిజన్లు ఇది నిజంగానే లోకేశ్ కనగరాజే దర్శకత్వం వహించిన సినిమానా? అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వరుస హిట్లతో దూసుకెళ్లిన లోకేశ్‌కు, ఈ సినిమా మొదటి పెద్ద ఫ్లాప్ అయ్యిందని అనలిస్టులు పేర్కొంటున్నారు. కూలీ' విడుదలకు ముందు ప్రభాస్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు లోకేశ్ కనగరాజ్‌తో సినిమా చేయాలనే ఆసక్తి చూపించారు. ప్రభాస్‌తో 'ఖైదీ 2' తర్వాత సినిమా ఉంటుందని జోరుగా ప్రచారం జరిగింది.



# కూలీని డామినేట్ చేస్తున్న వార్ 2



రెండు బిగెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమాలైన వార 2, కూలీ సినిమాలు భారీ అంచనాలు మధ్య థియేటర్స్ లో అడుగుపెట్టాయి. కానీ రెండు ఒక రకమైన టాక్ తెచుకున్నాయి. రెండు సినిమాలలో కథ, కథనాలు ఆశించిన మేర లేవు. కూలీ ప్యూర్ మాస్ యాక్షన్ సినిమాగా తెరకెక్కగా వార్ 2 స్పై యాక్షన్ సినిమాగా తెరకెక్కింది. అయితే ఈ రెండు సినిమాలకు నెగిటివ్ టాక్ అంతగా పనిచేయలేదని చెప్పాలి. ఉదయం ఆటలు నెగిటివ్ టాక్ తెచ్చుకున్నా కూడా ఫస్ట్, సెకండ్ షోలు హౌస్ ఫుల్ బోర్డ్స్ పెట్టాయి రెండు సినిమాలు. తోలి రోజు సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన కూలీ డామినేషన్ చూపించింది. బుక్ మై షో లో గంటకు 34 వేల టికెట్స్ తో దూసుకెళ్ళింది. అలాగే వార్ 2 కు 32 వేలకు పైగా బుకింగ్స్ తో జోరు చూపించింది. అయితే సెకండ్ షోస్ నుండి వార్ 2 లీడ్ తీసుకుంది. నేడు రెండవ రోజు వార్ 2 గంటకు 62.44 వేల టికెట్స్ తో సెన్సేషన్ క్రియేట్ చేసింది. కూలీ 39.47 వేల బుకింగ్స్ తో డే 2 ని సాలిడ్ గా స్టార్ట్ చేసింది. మొదటి రోజు ఎన్టీఆర్ సినిమాను రజిని సినిమా డామినేట్ చేయగా రెండవ రోజు రజనీ సినిమాను ఎన్టీఆర్ సినిమా పూర్తిగా డామినేట్ చేసింది. అయితే మేజర్ కాంట్రిబ్యూషన్ హిందీ లాంగ్వేజ్ నుండి ఉండడం గమనార్హం. నేడు ఇండిపెండ్స్ డే పబ్లిక్ హాలిడే కావడంతో రెండు సినిమాలను చూసేందుకు ఆడియెన్స్ థియేటర్స్ కు క్యూ కడుతున్నారు. రాబోయే రెండు రోజులు కూడా వీకెండ్ కావడం రెండు సినిమాలకు కాస్త అడ్వాంటేజ్.

# బిపాసాపై గతంలో చేసిన వ్యాఖ్యలు వైరల్

## క్షమాపణలు చెప్పిన మృణాల్ ఠాకూర్

మృణాల్ ఠాకూర్ ఈ మధ్య వరుస కాంట్రవర్సీల్లో ఇరుక్కుంటోంది. మొన్ననే ధనుష్ తో డేటింగ్ అంటూ వార్తల్లోకి ఎక్కింది. అది నిజం కాదంటూ ఎట్టకేలకు క్లారిటీ- ఇచ్చింది. ఇప్పుడు ఆమె పాత వీడియోపై తెగ కాంట్రవర్సీ నడుస్తోంది. దానిపై తాజాగా క్షమాపణలు చెప్పింది. గతంలో బిపాసా బసు మీద చేసిన పాత వీడియో వైరల్ కావడంతో మృణాల్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దాంతో ఇన్ స్టాలో పోస్టు పెట్టింది మృణాల్. తాను 19 ఏళ్ల వయసులో అలా మాట్లాడానని.. అప్పుడు తెలివి తక్కువగా మాట్లాడినట్టు- ఒప్పుకుంది. అప్పుడు నాకు పెద్దగా తెలియదు. అసలైన అందం అంటే ఏంటో ఇప్పుడే నాకు తెలుస్తోంది. అది చాలా విలువైంది. మనసుతో చూసే దాంట్లోనే అందం ఉంటుంది. కంటితో కాదు. అప్పుడు తప్పుగా మాట్లాడాను అని నాకు ఇప్పుడు అర్థం అవుతోంది. అది ఇంత పెద్ద ఇష్యూ అవుతుందని అనుకోలేదు అంటూ క్షమాపణలు చెప్పింది మృణాల్. అసలు విషయం ఏంటంటే.. మృణాల్ 19 ఏళ్ల వయసులో ఓ ఇంటర్వ్యూలో బిపాసా బసుపై సె-టైర్లు వేసింది. బిపాసా బసు కంటే తానే అందంగా ఉంటానని చెప్పింది. బిపాసా కండలు తిరిగిన మగవారిలాగా ఉంటు-ందని.. ఆమె కంటే తాను బెటర్ అంటూ చెప్పింది. ఈ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. బాలీవుడ్ సెలబ్రిటీ-లు మృణాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిపాసా కూడా ఫైర్ అయింది. దెబ్బకు మృణాల్ దిగొచ్చి సారీ చెప్పింది.


Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel - Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741